
అత్యద్భుత మాయాజాల మర్మశాస్త్రము

కర్త: మంత్ర విద్యాప్రవీణ శ్రీ కృష్ణ

(సుమారు 40 చిత్రములతో కూడినది)



ఇది అత్యద్భుత గ్రంథరాజము. ఇట్టిది యిదివరకు వెలువడలేదు. మంత్రశాస్త్రము, పాశ్చాత్య దేశములలో ఎక్కువ ప్రచారము గల మెస్మరిజమునకు సంబంధించిన అనేక ఉద్గ్రంథముల ఆధారంతో ఇది వ్రాయబడినది.

ఈ పుస్తకములోని విషయములు సంభ్రమాశ్చర్యములను గలిగించును. దీని సహాయముతో ఇంద్రజాలికులు తమ విద్యను అభివృద్ధి చేసికొనవచ్చును. ఇతరులు ఈ శాస్త్రము నభ్యసించి ప్రదర్శన లిచ్చి తమ మిత్రులను సంతోషపరచవచ్చును లేక ఈ విద్యను వృత్తిగ చేసికొని ధనార్జన చేయవచ్చును. ఇంద్రజాల, మహేంద్రజాలములకు సంబంధించిన అనేక విషయములు తేట తెనుగున వివరింపబడినది. హస్తలాఘవము, దృష్టిప్రసరణములతో చేయదగిన జాలములు, తంత్ర, మంత్ర, యంత్ర, తైల, అంజనముల సహాయముతో ప్రదర్శించునట్టి జాలములు, సుమారు రెండు వేలకు పైగ వ్రాయబడినది. 420 పేజీలు గ్రంథము

విషయములు కొన్ని: ఏనుగతలను అంతరిక్షమున నిలుపుట, పాములు, తేళ్లు మున్నగు విషజంతువులను అప్పటికప్పుడు సృష్టించుట, గచ్చకాయల యుద్ధము, వశ్యవిధానము, కర్పూరపు సింహము చేయుట, మండుచున్న దీప మొగురునటుల చేయుట, బీడునేలలో నందనోద్యానవనమును సృష్టించుట, నీరునిండిన తటాకమును ఎండజేయుట, నిప్పు లేకనే అన్నము వండుట, సింహ, శార్దూలములను ఎప్పటికప్పుడు సృష్టించుట, కనుకట్టు విద్యలు ఇటువంటి మహాద్భుత జాలములు విదేశములలో ప్రచారములోగల ఎన్నియో వింతజాలములు గలవు 9-00

కె. వి. కృష్ణా బుక్ డిపో, తపాలుపెట్టె నెం 1806 మదరాసు-1

శ్రీ ర స్తు

శ్రీరామచంద్రాయ నమః


రేఖామత శాస్త్రము

అయ్యలాఖ్య, [illegible] సూరాఖ్య

కవిద్వయ ప్రణీతము

ప్రకాశకులు :

సి.వి.కృష్ణా బుక్‌డిపో.,
19/99. అమ్మన్ కోవిల్ వీధి,
వాల్‌టాక్సు రోడ్డు పోస్టు, మదరాసు.1.



దీని వెల]



శ్రీరస్తు

శ్రీకృష్ణ పరబ్రహ్మణే నమః

రెట్టమత శాస్త్రము

ప్రథమాశ్వాసము

శ్రీరత్నాకరసంభవోక్తికలనం జెన్నొంది గర్గాదిమ
ర్త్యారూఢింగని మేఘమాలికసము ద్యత్కాంతి రాణించి యు
త్తోర్వీరు శ్రీమహిరాన్వయస్థితి దగన్ జ్యోతిర్మయుండై నసీ
తారామప్రభుఁ డేలు వేంకటనరేంద్రశ్రేష్ఠు నెల్లప్పుడున్. 1

శా. లీలాస్యోపజితామృతాంశుకళ హాళిం గేలుదో యెత్తియు
ద్వేలప్రీతి హరించుగౌరికుచముల్ వీక్షించునాసక్తిఁ ద
త్కాలక్షేపముఁ గోరుస్వామిటి పురాధీశుండు భోగీశ్వరుం
డేలుం దిమ్మనృపాలు వేంకటధరిత్రీశాగ్రణిన్నిత్యమున్. 2

చ. ఎలమిసమస్తభాగ్య సుమహేశుఁడు స్రష్టయువేల్పు పెద్దసా
జెలగుఁచునుండు బ్రహ్మను విచిత్రముగాఁ దనమాటలోపలన్
మెలఁగఁగ జేయుభాంతి సమిద్ధకళావతి పెద్దతిమ్మభూ
తలపతి వేంకటేంద్రునకు ధన్యతగోర్కు లొసంగు వేడుకన్. 3

మ. కలుషధ్వాంతవికర్తనుం డగుచు విఘ్నస్వామియై శర్వమం
గళ సర్వజ్ఞుడు గారవింపఁగ దివౌకశ్రేణికాపూజ్యుఁడై
యలరున్ సిద్ధిగణేశ్వరుం డెపుడును ద్యత్కార్యసంసిద్ధిబు
ద్ధిలసత్ప్రౌఢిమమిచ్చి వేంకటధరిత్రీనాథు రక్షించుచున్. 4

శా. శ్రీరంగేశ్వరుఁ తే యితండని బుధుల్ సేవింపఁగా బోధవి
ద్యారూఢోన్నతి మించుదన్యుఁ డహితాహంకారవిధ్వంసకుం

గోపాలేంద్రాన్వయ వార్ధి చంద్రగురుముఖ్యున్ మేరుధీరున్ మహో
దారున్ వేంకటభట్టరార్యుఁ దలఁతున్ తాత్పర్య మింపొందఁగన్.

గీ. ఘనుల ప్రాచేతస వ్యాస కాళిదాస
భారవి మయూరు నన్నయ భట్టు తిక్క
యజ్వ నాశంభుదాసుని నభినుతింతు
సంస్కృతాంధ్ర కవిత్వవి శారదులను. 6

వ. అని యిష్టదేవతా ప్రార్థనంబును బురాతన సుకవిస్తోత్రం
బును గావించి యేనొక్కకృతి సకలజన శ్రోతిహితంబుగ నొనర్పం
బూనియున్న సమయంబున. 7

సీ. శ్రీమ దహోబిల స్వామి మహారాజ్య
రక్షకుండగుచునే రాజు వెలయు
నభిరామ కామంద కాఖ్యానకావ్య ర
త్నమునకు నేరాజు నాథుఁడయ్యె
జానకీనాయక చరణసంసేవనా
ప్రౌఢిచే నేరాజు ప్రబలు సిరుల
నెరయూరి పురవరా ధీశాబహుబిరు
ధాంకుఁడై యేరాజు యశముఁగాంచె

గీ. నతఁడు కొండ్రాజు తిమ్మభూ పతివరేణ్యు
తనయు పెదతిమ్మ రాజవతంస గర్భ
వారిచంద్రుఁడు సత్కుల వర్ధనుండు
సతతవిభవుండు వేంకట స్వామివిభుండు. 8

క. ఒకనాఁడు నిఖిలకోవిద
సుకవి హితామాత్య బంధు సుతవీరభట
ప్రకరము గొలువఁగ గొలువుం
డికథాప్రస్తావ నమ్మ నివ్వటిలంగన్. 9

గీ. రాయకవియయ్యు నయ్యల రాజవంశు
నసఘు పిన్నక్కవిభుపుత్రు నయ్యలాఖ్యు
నాగఘనుసూను భాస్కర నామధేయ
కరుణ దళుకొత్తరావించి గారవించి. 10

వ. తత్కాలోచిత ప్రసంగంబున నిట్లనియె. 11

గీ. ఘనత సుజ్ఞాననిధి రెట్టగనుఁడు మున్ను
తెలుఁగుకన్నడభాషను జెప్పినట్టి
శాస్త్రమంతయు నేను నీ జనులు వొగడ
తెనుఁగుభాష యొనర్పంగ దివురునపుడు. 12

సీ. పరిపూర్ణధవళాంగ నవఘనదివ్యతే
జమున మించినశంఖ చక్రములను
కరయుగ్మమున దాల్చి కనకపీతముఁ బాణి
యుగమున సూది యత్యుజ్జ్వలముగ
నిజహస్తమున రెండు భుజమురపై శోణ
కాంతులెంతయు స్ఫుత్ప్రకాశముగను
గొంచెంబులోఁ జెలి కోణనెకలజ్జని
చాయలు మెఱయు గేసరచయసుంబు

గీ, మరిగరపు వెంట్రుకలరీలి నుల్లసిల్లు
రామచంద్రుఁ డహోబిల స్వామి యగుచు
కరణ నాముందటను బొడ కట్టి నవ్య
హృద్యసూక్తుల నానతి నిచ్చెనిట్లు. 13

క. నీవు దలంచినతలఁపు శు
భావహము యశోనిధాన మటుకావునఁ ద
ద్భావినుతమతము గావ్యముఁ
గా వేంకటనృప పరిగ్రహము గొనుమతాఁ. 14

గీ. అని ప్రసాదించినాఁడు మీ రవ్వివేమ
మతము ప్రతిపద్యమును మదంకితముగాఁగ
నాంధ్రభాషానిరూఢిఁ గావ్యంబుఁ జేయుఁ
డఖిల జనులకు నుపకార మై చెలంగఁ

వ. విశేషించి మీరలు శ్రీరఘునాయక దయాబ్ధ సారస్వ
తులు రఘువీర శతకనిర్మాణకర్మరాయకవి తిప్పనార్యపాలకులు
మదీయాశ్రితులు నగుటం జేసి భవత్కవిత్వము మా కభిమతంబై
యుండునని సబహుమానంబుగ. గర్పూర తాంబూలాంబరాభర
ణాది వస్తువులొసంగిన నంగీకరించి యా రెట్టర భీమమూరురాయరబ
సవశంకరగుతిహన్నబ్బరగండ మానసీయాక్షర మహాబిరుదాంకుం
డును విక్రమసాహసాంకుండును గాశ్యపగోత్ర పవిత్రుండును నళిన
వేంకటధరణీ కళత్రునకు నంకితంబుగ వేము రచింపబూని యిక్ష్వా
క్వంబునకుఁ దిలకాయమానంబగు తదీయ వంశావతారం బెట్టిదనిన.

క. భానుఁడు శాశ్వతబహుసం
తానుఁడు రిపునికరతిమిర దళనపటూద్య
ద్భానుఁడు సంతతకరుణా
సూనుఁడు విలసిల్లు నిర్ధరోత్తముఁ డగుచున్ 17

క. అతనికి వైవస్వతమను
వతనికి నిక్ష్వాకుఁ డతని వంశమున రఘు
క్షితిపతి యతని కులంబున
గతకలుషుఁడు రాఘవుండుఁ గ్రమమునఁ బొడమెన్. 18

క. ఆ రామభద్రునకుఁ గుశ
వీరుఁడు జనియించె నఖిల విబుధప్రకరా

ధారుణి డాతని కులమున
భూరిగుణోజ్జ్వలుఁడు కొండ భూతతి పుట్టెన్. 19

శా. ఆకొండక్షితిపాలచంద్రుఁడు మహోద్యత్కీర్తిసంపన్నుఁడై
లోకాలోకవిపరీతభూతలసుధీలోక స్తుత ప్రాభవుం
డై కంజాక్షుపదాబ్జభక్తి చతురుండై నిత్యసంధానని
ష్ఠాకారుణ్యనయాదిద్గుణసమాజస్ఫూర్తిమించెన్ ధరన్. 20

ఉ. ఆ నరనాథపుంగవున కాశ్రితరక్షణతత్పరుండు స
న్మానసుబోధనుండు నృప మాన్యుఁడు రాజకిరీటి విస్ఫుర
ద్దానక శాపరాజితను ధాకర మేఘుదధిచి ఖేచరాం
భోనిధితిమ్మభూతల విభుం డుదయించె జగత్ప్రసిద్ధుఁడై. 21

గీ. విమలగుణనిధి తిమ్మ భూ విభునిమార్గ
రాజవర్యుని పుత్రికా రత్నమైన
యక్కమాదేవి వైవాహియై చెలంగి
జలధిసుతఁ బెండ్లియాడిన శౌరిరీతి. 22

క. ఆ దంపతులకుఁ బొడమె ద
యాదాక్షిణ్యాంబురాశి హరిభక్తిని ప్ర
హ్లాదుఁడు సతతత్యాగ
శ్రీదుఁడు పెదతిమ్మరాజు క్షితిజనులలరన్. 23

మ. విదళించెన్ సరిరా ధరిత్రి తనభూ విఖ్యాత మేమంచు న
భ్యుదయంబంది యశంబుఁగాంచె మహిలో నుద్దండవిద్వేషులన్
గదనోద్యత్తులఁ దోల్లి గెల్చి శిరులం గన్పట్టెఁ గొండ్రాజు శ్రీ
పెదతిమ్మ క్షితిపాలమౌళి కెనయే పృథ్వీపతుల్ దిక్కులన్ 24

గీ. అట్టి పెదతిమ్మరాజు దైర్యాద్రిరాజు
మంగవిభుగర్వశౌరి యోయన గూడుతు

నగంవ శిరోమణిని పాప సంగమాఖ్యుఁ
క్షేమ వరియించె విభవాభి రాముఁ డగుచు. 25

క. గుణనిధి యగు తత్కన్యా
మఃశిజనకున్ బోధజనకు మంజులభాషా
ఫణిపరు రణవిజయార్జును
బ్రణుతింపఁ దరంబె గురువ పార్థివవర్యున్. 26

సీ. పృథులవిక్రమశాలి పెదసంగ నృపతియు
సత్యసంగుఁడు చిన సంగిరాజు
ధర్మగుణాఢ్యుండు తిమ్మభూపాలుండు
రుచిరకీర్తిధనుండు రుద్రఘనుఁడు
ప్రథనాంగణకిరీటి బసవనరేంద్రుండు
స్థిరభాగ్యనిధి పెద్ద చిట్లిఘనుఁడు
సింధుగాంభీర్యుండు చినచిట్టిధన్యుండు
సతతధర్ముఁడు పొట్టి సంగశౌరి
తే. కలిత తేజుండు. పాపసంగప్రభుండు
ననఁగ బరఁగిన దొమ్మంద్రుఁ దనయవతుల
గాంచి విజయసంశీలుఁడై మించె దార
సంగరాజత్యగురువ నప్రమాద్వతుండు. 27

క. ఆగురువ రాజవరునకు
త్యాగసముద్రునకు నల్లుఁ డయి వెలసె ధరా
భాగధురంధరతను నా
భాగుడుఁ పెదతిమ్మరాజు ప్రజలు నుతింపన్. 28

గీ. ధీరశంకరుఁ డాపెద్ద తిమ్మరాజు
లలితగుణముల నుభయుకు లప్రసిద్ధ

ధైన యలపాపసంగమా హ్వాయఁ బతిప్ర
తాశిరోమణియందు ముదంబుతోడ.

చ. పరపురభంజనోగ్రుఁడయి భాసిలు దాసరి రాజశేఖరుం
దిరుపతిధారుణీశుఁ గుల దీపకు వేంకటపార్థివోత్తమున్
గురుయశుః గృష్ణయప్రభుని కొండలదీరుని బాహుశౌర్యసు
స్థిరు రఘునాథశౌరి జిన తిమ్మనృపాలునిఁగాంచె ధన్యుఁడై. 30

వ. వారలలోన, 31

ఉ. కేసరినైన శౌర్యమునఁ గేరును గీర్తివిహారలీల గం
గాసరిచంద్రశేఖరులఁ గాంతుల గల్వలరాచవారికిం
తే సరివచ్చు తిమ్మధరణీవరనందనవరత్న మైనమా
దాసరి రాజవర్యుని బుధస్తుతచర్యుని నెన్నశక్యమే. 32

చ. గురుమకిచాతురిన్ భుజగ కుంజరుఁ గేరుచు వార్ధికన్యకా
వరు నతిభక్తిఁ గొల్చునని వారితసూనవిశేసంపదన్
గురుపతిఁ బోలుచు న్నలఘు కోవిదుఁడౌ పెదతిమ్మశౌరి మా
తిరుపతి పార్థివోత్తముఁడు ధీరుతరేణ్యుఁడు రాజమాత్రుఁడే. 33

ఉ. రాజధరున్ భజించు ఖగరాజతురంగున సంస్మరించు నం
దా జమదగ్ని రాముఁ డన ధాత్రి వహించు హలాయుధామహా
తేజ్యోజసుధాంశుజిత్వర రసద్ఘనకీర్తి వహించునట్టి కొం
డ్రాజవతంసు తిమ్మనృప రత్నము వేంకటరాజు వేడుకన్. 34

ఉ. జిష్ణుని ధిక్కరించుచుఁ బ్రసిద్ధికివ్కెన వైభవంబునన్
జిష్ణుని ధిక్కరించు రిజు జిత్వరబాహుపరాక్రమంబునన్
జిష్ణుని సతతంబును భజించును తిమ్మనరేంద్రుఁడై మా
కృష్ణనృపాలశేఖరుఁడు కీర్తిధురంధరుఁ డెంతపుణ్యుఁడో. 34

ఉ. చండ ళసత్ప్రతాప నయచారు వికాసవిలాసశేఖమా
ర్తాండల తాంతసాయకులఁ దార్కొని మార్కొనుదాల్మికల్మినా

కొండలరేనిఁ దిమ్మనృప కుంజరసూనుఁడు కొండలయ్య యా
తండల శ్రీదరాంశజుఁడె తప్పఁడు పోషణబుద్ధి సంపదన్. 36

ఉ. ధీరనృపానతంసము సు ధరమణీయుఁ డనూనదానవి
స్ఫారసికత్వభూషణుఁడు ధన్యగుణాఢ్యుఁడు తిమ్మశౌరి నా
శ్రీరఘునాథనాజ భళిరే శరణాగతరక్షణంబునం
దారఘురామునంతటి కృతార్థుఁ డతం డొక రాజమాత్రుఁడే. 37

చ. స్థిరమతి పెద్దతిమ్మజగ తీవరమౌళితపః ఫలంబు స
ద్గురుగుణబంధుకల్పకము కోమలకీర్తివధూప్రియుండు భా
స్వరవిజయాంగనాయుతుఁడు శాశ్వత రాఘవభక్తి శాలి శ్రీ
తిరుమలరాజు రాజిలు వితీర్ణగుణాశ్రయ విక్రమంబులన్. 38

క. కృతినై రమణీయశుభా
కృతినై యభయప్రధాన కృతిసమ్మతినై
నుతికెక్కెను పెద్దతిమ్మ
క్షితిపతి తిరుమలనృపాల సింహుఁడు జగతిన్. 39

చ. వితతపరాక్రమక్రమవి వేకవిశిష్టజనాననక్షమా
ధృతినిధి పెద్దతిమ్మమను జేంద్రుని శ్రీ నతిమ్మమేదినీ
పతితిలకంబు బొమ్మనర పాలుని పర్వతరాజపుత్రి నా
యతకులశీల మానవతి నొబళదేవి వరించె వేడుకన్. 40

గీ. అవధూమణి యోబన్న యనెడి ఘనుఁడు
ప్రతిభ చెన్నొందు వేంకట పతివిభుండు
తిరుమలేంద్రుఁడు రఘునాథ నరవరుండు
నాదియగు పుత్రులనుగాంచి ఖ్యాతిమించె. 41

ఉ. ఆచినతిమ్మభూవిభువ కగ్రజుఁ డాశ్రితతల్పశాఖ మే
ఘాచతురావనుండు జగతాటి మహాబిరుదాంకుఁ డాదితే

యాచలధీరుఁ డూర్జిత ద యానిధి వేంకటరాజు నిత్యధ
ర్మాచరుఁడుం బ్రవీణుడు న యాధికుఁడై విలసిల్లు నెంతయున్. 42

గీ. సరసుఁడౌ వేంక టేంద్రుఁడు సాళ్వవంశ
తిలక మగుఁ గానఁబుత్రిక లలఘుమతుల
లోన గుణవతి యనఁగ జైన్యైన పెద్ద
కృష్ణమాదేవిమణినిఁ బరిగ్రహించె. 43

వ. ఆ సాధ్వీరత్నం బైన పెద్దకృష్ణమాదేవియందు. 44

గీ. అది ఘనుఁ డైన పెద్ద తిమ్మన్న కృష్ణ
పార్థివుం డలధీరుండు బసవరాజు
నిత్యవిభవుండు వీరన్న నీలకంఠ
ధన్యుఁ లన మించునంద నో త్తములఁ గాంచె. 45

క. శ్రీవెలయఁగఁ జినకృష్ణమ
దేవీరత్నంబునందు స్థిరభాగ్యవిధిన్
భావజనిభు నిరుపాధిధ
రా వరునిం గాంచి జగతి బ్రస్తుతి కెక్కెన్. 49

వ. మరియు నక్కుమారుక్రమం బభివర్ణించెద. 47

మ. పటుసుజ్ఞానకళానిరూఢి మెఱయన్ బ్రహ్మేందు లైన్యైన మా
రుట గా దీభువియం దగున్ విమతగ ర్వోద్వృతి సత్ఫ్రౌఢి వి
స్ఫుటసత్యోక్తి నజాతశత్రుకరణిం బొల్పొందుకొండ్రాజు వేం
కటగాంభీర్యకళావిశేషము దగున్ గన్పట్టు భూపాగ్రణిన్
జటలస్ఫూర్తి వెలంగుకృష్ణనృపరాట్స్వామిన్ ధరంగంటిరే. 48

క. రాజకళావైఖరి దగ
రాజితభోగమునఁ గుధర రాజు ధరిత్రిన్
రాజు వదాన్యత వేంకట
రాజన్యసుతుండు మల్ల రాజేంద్రుఁ డిలన్. 40

క. అసదృశవితరణవిద్యా
రసికునకు శౌర్యధైర్య రాజేశునకున్
వసుమతి వేంకటభూవరు
బసవనృపాలునకు నవ్య పార్థివులైన యే. 50

క. ధీరుఁడు బాంధవసుజనా
ధారుడు శూరుఁడు నితాంత దానవిజితమం
దారుఁడు వేంకటశౌరి కు
మారుఁడు వీరన్న రాజ మాత్రుఁడె ధరణిన్. 51

ఉత్సాహ. నీలకంధరుం జయించి నీరజారిఁ గేరి యా
పాలకడలి మించి హంస పంక్తిఁ దెగడి పూర్వది
కాల్పకరిని ధిక్కరించి ప్రబలె వేంకటేంద్రు మా
నీలకంఠ రాజకీర్తినిఖిలదిక్తటంబులన్. 52

క. శిక్షించు ఖలుని కరుణన్
వీక్షించుచు సాధుజనుల వేంకటవసుధా
దక్షుని నిరుపాకౌథిపు
నక్షుద్రయశోభిరాము నలవియె పొగడన్ 53

క. ఈరీతి పుత్రసంపద
ద్భూరియశోరాజ్యవిజయ బోధకుఁడయి యా
పౌరుషనిధి పెదతిమ్మ
శూరమణిని వేంకటాద్రి జనపతి యలరున్ 54

సీ. వసుమతీభారధూర్వహణనిర్వాహలీల
ఘనకటిప్రభుఁడు వేంకటవిభుండు
నిఖిలదిశాభోగ నిబిడయశస్స్నాన
ఘనసారవిభుఁడు వేంకటవిభుండు

సంతతానూనసభా సత్రతానవైఖరి
గర్గాఖ్యవిభుఁడు వేంకటవిభుండు
దృఢతర బాహుప్రదీప్త్యధరీకృత
గ్రహరాట్ప్రభుండు వేంకటవిభుండు
తే. రాజమాత్రుఁడె తలఁపఁగాఁ బ్రాజ్ఞతిమ్మ
ధరణినాయకు తనయుడు ధాత్రినయుఁడు
ప్రౌఢవిద్వత్కవీశ్వర ప్రకరవినుత
గాఢసత్కృతివిభుఁడు వేంకటవిభుండు. 55

కథాప్రారంభము

వ. ఇట్టి లోకోత్తరగుణోత్తరున కభ్యుదయ పరంపరాభివృద్ధిగా నాయొనర్పం బూనిన రెట్టమతశాస్త్రంబును వేంకటక్ష్మాపాలశిరోమణి నధినాథుం జేసి తద్వంశక్రమం బభివర్ణించి తదనంతరంబు యీ ప్రబంధంబున కనుక్రమణీయం బెట్టి దనిన వర్షాది హేతువులగు బూజాతపుష్పఫల లక్షణంబును గోవ్రజార్చనాశకునంబును ధాత లక్షణంబును బక్షి శకునంబును గర్భధర్తు లక్షణంబులు మేఘలక్షణంబును విద్యుల్లక్షణంబును గర్జితలక్షణంబును నింద్రచాపలక్షణంబును పరివేశలక్షణంబును బ్రతి సూర్యాతపవాయు లక్షణంబును గ్రహయుద్ధ లక్షణంబును బీజావాపంబును నర్ఘలక్షణంబును నాకస్మికలక్షణంబును గ్రహచారాస్తమయోదయ లక్షణంబును గ్రహఫల లక్షణంబును సంవత్సరాది ఫలంబులును వివరించియుండు నిందు.

సీ. వరుస గర్గాచార్య వర్యునిమతమున
మతిశాలి హరిభట్టు మతమునందు
ధరకీర్తిఘనుఁడైన ధన్యునిమతమునఁ
బ్రతిభఁ జొన్నొందు శ్రీపతి మతమున

మేటి వైనవరాహమిహిరార్యు మతమున
సన్మేఘమాలికా శాస్త్రమునను
నుచిత కీర్త్యాఖ్యచే నొనరు నారాయణ
భట్టమతంబునఁ బ్రాజ్ఞులైన

తే. జనులయుక్తిని జ్యోతిష సారమునను
శకునచయమునఁ గలయర్థ చయము దెలిసి
కృతిరయొనర్చిన రెట్టని మతము నేను
వేడ్కఁ దెనిఁగిం చెదను మీకు వేంకటేంద్ర. 57

గీ. ఎంతలోకోపకారక మెంతనిక్క
మెంత ప్రత్యక్షమిది యని యెప్పుడార్యు
లెల్ల శిరసావహింపుదు రీమతంబు
ఘనతరౌదార్యశీల వేంకటనృపాల. 58

వృక్షపుష్పఫలలక్షణము

సీ. పరఁగ నశోకంబు బ్రహ్మమేడియుఁ బూచి
కాచిన సస్యసంఘము ఫలించుఁ
గశ్చురంపుటనఁటులు గాయ నల్లగిసెపై
రాదిగాఁ గృష్ణధాన్యములు ప్రబలు
బాగుమీఱఁగఁ జింత పాలయుఁ గరివేము
గాచిన వ్రీహివర్గంబు మించు
వింతగాఁ దుమికిచె ట్లింతయుఁ గాచిన
యావనాళసమృద్ధి మగుచు మిగుల

గీ. నెలమి ములుమోదుగులు గాయ నలరుకొఱ్ఱ
లెల్ల బూచిన యావాలు మొల్లమగును
రావిగాచిన జనుములు బ్రత్తివాడము
సత్య మింతయు వేంకటక్ష్మాతలేంద్ర. 59

సీ. వావిల జూచిన వర్ధిల్లు ముత్యముల్
తిలకంబు గాచినఁ గలుగు వెండి
బిత్తమారేడును బెరిహాందఁ గాచిన
నందంత బంగార మితిళ యిల్లు
సత్తిగాచినఁ బ్రామ మగ్గువమైయుండు
గోలిమి గాచిన వజ్ర కులము మెఱయు
బంధూకములు బూయఁ బ్రబలును పవడముల్
బచ్చలి గాచిన భయములమరు
గీ. ననఁటి గాచిన గోటియలు హర్షమొందు
ధరణి బలురక్కసులు బూయఁ గరులుఁ జెలఁగుఁ
బాదిరులు బూయ నావులు మోదమందు
ప్రథనతయసాంద్ర వేంకట రాజచంద్ర. 60

గీ. అడవితంగెడు రేలయు ననుము కుసుమ
పూచెనేనియు ముద మగు భూమిప్రజకు
నలిని బూచిన ద్విజుల కు ప్పలినిపూయ
క్షత్రియుల కింద్రుడు జయము వేంకటంద్రేంద్ర. 61

గీ. జమ్మి చింత్రలు గాచినఁ జాలపంట
కలుగు వేములు లెస్సఁ గాచెనేని
రోగములు లేవు ప్రజలకు భోగ మమరు
మిహిరంసకాశ వేంకట మేదినీశ. 62

సీ. కనుగొన మోదుగు కాయలో గింజలు
గట్టిగా మూడు జూ పట్టెనేనిఁ
గ్రహముగా నార్ద్రాది కార్తులు పదునాల్గు
నన్నియు వర్షించు నదియెగాక

మొదటిగింజయ యున్న మొదటికార్తులయందు
నడిమిగింజయయున్న ననువుమీఱు
నడిమికార్తులయందుఁ గడగింజ యుండినఁ
గడకార్తులందును గలుగువాన
తే. లందునేగింజ కడుకొంచె మయ్యెనేని
తఱుగనైయుండెనేని తత్కార్తులందు
నల్పవర్షంబు గురియును సంప్రార్థ్యజనులు
కాంతినిర్జితచంద్ర వేంకటనరేంద్ర. 62

సీ. మఱ్ఱి యొద్దియు నిప్ప మారేడు నేరేడు
మెంతి గోధుమలును మినుము యవలు
కలివియు నడవిలో గలచెట్లు గాచిన
రెట్ట డల్ప మనెను బృథివిఁ బంట
కొండిసె బూచిన రుజ బొడయు భూజనులకు
కడిమి గాచిన వాన కడనుయగును
జీడి గాచిన భీతి సిద్ధించు నాగకే
సరులు గాచిన వాంతి సంభవించు
బిళ్ళు గాచిన నగ్ని భీతి సంధిల్లును
వెలగ గాచిన గాలి గలిగియుండు
బుడమలు గాచిన భూమిపాలకులకు
దళవాయులకును బ్రధానులకును
తే. దళములకుఁ జాల నన్యోన్య కలహ మొదవు
నేచి లొద్దుగ దిరిసెన పూచెనేని
పంట లల్పంబు లనియెడు బ్రాజ్ఞుఁడగుచు
నేర్పుమీఱఁగ రెట్టకం దర్పుఁ డిలను. 64

గోశకునలక్షణము

సీ. భక్తితో నాషాఢ బహుళనవమినాఁడు
మొదలింటిజామున మొదవుగముల
నర్చించి రెండవ యామంబున నరుండు
తనకోర్కె ఫలించు ననఁగ నప్పుడె
పాడియావైనను బయిమూపురము గల్గు
వృషభమైనను మంద వెడలెనేని
వానలు గురియు నవ్వారిగాఁగడులెస్సం
బండు సస్యంబులు బహువిధముల
తే. మేదినీస్థలిసర్వ సమృద్ధిగలుగు
నఖిలజనులకు నారోగ్య మతిశయిల్లు
వాంఛితార్థంబు లీడేరు వరుసమఱియు
నృపుల కాహవమునఁ జాల రెట్టడిలను. 66

ఉ. ఆలగమి న్నరుండు తగ నర్చనఁ జేసినవేళ నెఱ్ఱనై
గాలఁగఁ గుంటి గ్రుడ్డియును జాపిరబొందిన బక్కయాత్మకై
దాలసవృత్తి నెద్దయిననా వయినన్ గమి బాసి వచ్చినన్.
గూలుఁ దెవుళ్ళచేతఁ బ్రజకుంభిని వానలులేవు తన్మహీ
పాలుఁడు హానిఁ జెందు నని బాగుగ రెట్టఁడు మేదినీస్థలిన్ 67

క. వేడ్క నావుల నర్చించువేళ సలువ
నెఱుపుగల గొడ్డుటావుదా నెసగమంద
వెడలె నేనియు కొద్దిగా సృష్టిగురియు
రచితసత్కృత వేంగట రాజచంద్ర. 68

పక్షిశకునలక్షణము

క. విను పైడికంటి శకునము
గనునెడ గంధాక్షతముల ఖగమున్ బ్రేమన్
కను లర్చింపగఁ వలను
వినయోజ్వల తిమ్మరాజు వేంకటనృపతీ, 69

ఉ. పూవులు నక్షత్రంబులును బొందుగ బోయిలఁదాల్చి వానకై
భావములోన మానవుఁడు ప్రశ్న యొనర్పఁగఁ బక్షియయ్యెడన్
వాఁపిరి బేసిగాఁ బలుక వారితవృష్టియు గల్గునంద్రు గో
త్రావలయంబునందుఁ గవి రాజినుతింపగ వేంకటాధిపా. 70

చ. ఇరువుగఁ బైడికంటె వసియించిన పచ్చనిమానిక్రింద శ
ర్కరయును బిట్టమాంసము ప్రకాశముగా నిడినం బ్రసన్నమై
యరుదు ఘటిల్ల నాపతగ మందుల నొక్కటియైన ముట్టనం
గురియును వర్షముల్ మిగుల గొబ్బున వెంకటరాజశేఖరా. 71

చ. ఘనముగ వానకై పసిడికంటెకు నర్చన సేయఁబోవుచో
ననల కృతాంతయక్ష మరుదాశల నా విహగంబు వచ్చి తీ
ర్చివ మఱిచేరినం బరఁగ శీఘ్రమె వర్షము వచ్చు మెచ్చుగాఁ
కనక మహేంద్రధైర్యంబుధ కల్పక తిమ్మయ వేంకటాధిపా. 72

చ. చెలువుగఁ బక్షి కర్చనము సేయఁగఁ దత్కుజశాఖనుండి య
ప్పులుఁ గుకొలంకుచెంత నది పొంత తటాకముదండ బావిక్రే
వల వసియించి యీఁకె లతివై ఖరిమీఱఁగఁ దీర్చి తాజనక
బలిమిగ వానగల్గు గుణ బంధుర వేంకటరాజశేఖరా. 73

సీ. మనుజుండు బక్షి కర్చనజేసి యున్నచో
నొప్పుగా నది పేర్చి ఆొప్పెనేని
కుజశాఖ డిగివచ్చి కూర్చున్న యా మ్రాని
వలపలదిక్కున నిలిచెనేని
మహాత్రంబు విడచిన ముదముతో శాంతపు
దిక్కుననున్న యా దిశను విడిచి
యన్యదిక్కున కేగి యటు లుచ్చియాడిన
క్షితి జనంబునకు, బ్రదక్షిణముగాఁగ

తే. వచ్చునేనియు వర్షంబవశ్యముగను
వచ్చు మఱియును దలఁచిన వాంఛితంబు
లెల్ల, జేకూరు నిది తథ్యమెంచిచూడ
కలితకీర్తిప్రకాశ వేంకటమహీశ. 74

గీ. ప్రశ్న మొనరించు చోటను బైడికంటె
కంటిపై తాతిపై నీరు వెంటనిడిన
వానియండంబు లోఁగిసిన వైనజాల
వాన గలదని రెట్టఁడు పూనిపలికె. 75

చ. పనిపడి వానకై నరుండు ప్రశ్న యొనర్పఁగఁ బక్షియుండునో
చనునోయటంచు నున్నతరుశాఖను నిల్చిన వామభాగమం
దెనయఁగఁ జేష్టజేసిన మహీజముదాపటి కేగినం గనుం
గొన మఱిగుడ్లనైన మఱికుంభిని రెట్టఁడు వాన లేదనెన్. 76

మ. స్థిరసౌభాగ్య నిదానదాన జితరాధేయాంబరస్వర్ధి ఖే
చర గీర్వాణ మణీమృణా ఘనఘన శ్రుత్రక్రియాదక్ష ద
క్షరీపుర్తితకీర్తిహార మహిమా త్రిస్థైకసంపన్న వి
స్ఫురదైర్యాది కళాధురంధర ధరా పుత్రీశ సేవాప్రిమా. 77

మాలిని. మృగపతినిభ శౌర్య మేదినీ చక్రధుర్యా
నగధురనుతిశీలా నందితార్థిసుఖేలా
దిగధిపసదృశాజా ధీరతాహవ్యరాజా
సుగుణగణకలాపా సూర్యవంశప్రదీపా. 78

గద్య. ఇది శ్రీమదొంటిమిట్ట రఘువీర కృపాలబ్ధసార సారస్వత
ధుర్యాయ్యలు రాజవంశసంభ వాయ్యలాఖ్య భాస్కరాఖ్య
కవిద్వయం ప్రణీతం బగు రెట్టమతశాస్త్రంబునందు
ప్రథమాశ్వాసము.

శ్రీ ర స్తు
శ్రీ కృష్ణ పరమాత్మనే నమః

రెట్టమతశాస్త్రము

ద్వితీయాశ్వాసము

శ్రీమదహోబిలనృహరి స్వామిదయాలబ్ధనిత్య సామ్రాజ్యరమా
ధామ నిరంతరజయవి ద్యామలకొండ్రాజవేంక టాద్రినరేంద్రా. 1

క. విరులయిన ఫలములయినను
బరువడి నక్షతలనైనఁ బట్టుక నగుచున్
సరసులు వానకు నడిగిన
విరివిగ వర్షంబు గురియు వేంకట నృపతీ. 2

క. చరణద్వయంబు గరమున
ధరయించుచు నైనజలము దాటుచునైనన్
సరసులు వానకు నడిగిన
విరివిగవర్షంబుగురియు వేంకటనృపతీ. 3

క. ధరగొడుగు పట్టియైనను
సురచిర మగుగొడుగునీడఁ జూచుచు నయినన్
సరసులు వానకునడిగిన
విరివిగ వర్షంబు గురియు వేంకటనృపతీ. 4

గీ. ముసుఁగు నిడుకొని యించుక ముసుఁగుదెఱచి
గడపదాటుచుఁ గంతంబుఁ గడుగువపుడు
వచ్చునేవాన యనినను వసుధవృష్టి
గలుగునని యొక్కమతము వేంకటనరేంద్ర. 5

చ. జనులుముదంబు సంఘటిలశాస్త్ర నిధిజ్ఞు నివాస వచ్చునా
యను సమయంబునన్ ఘటము నందొకఁ డక్కడ నీళ్ళఁజల్లుచు
న్నను దడికొకఁ బిండుతఱి నయ్యెడ వర్షము వచ్చునంద్రు న
ద్వినయకలాప తిమ్మనగ వేంకటభూవ నృపాల శేఖరా. 6

సీ. చక్కఁజ యైనను మక్కువతోడుతఁ
బచ్చనియా కైనఁ బప్పులైన
శ్రీగంధమును సర సీరుహంబైనను
గాయ లైనను మాంస ఖండ మైన
గర మొప్పు ఫలములఁ గరముల ధరియించి
కడువాంఛ వానకు నడిగెనేని
వర్షంబుఁ గురియున వశ్యంబు మఱియును
నలువొంద నీలతుణములతోడ

తే. నూరునకుఁ బోయి యున్నట్టి వారు మగుడి
వత్తురే యని యడిగిన వారు వేగ
వత్తురని పల్కుదురు శాస్త్ర వాదులెల్ల
విమలగుణసాంద్ర కొండ్రాజ వెంకటేంద్ర. 7

చ. అనలసమీర రాత్రిచల యామ్యనిశాస్థలులందు నుండి యా
నన మటుతెల్ల జేసియు మనంబున ఖేదముబుట్టగా బటం
బుమ వెనుజార మైచలన మొందగ వానలువచ్చునే యనం
దనివిగ వర్షముల్గురియు ధారుణి వేంకటరాజ శేఖరా. 8

క. మడువున నీటం జెఱువున
గడువేడుక నిలిచి వాన గలదే యనినన్
జడిబట్టి కురియు వర్షము
విడువక వేంకటనృపాల వితరణశీలా. 9

గీ. కాల్వ దోన బావి గొంచము గా జలంబు
గలుగునెడ నిల్చి వర్షంబు గలదె యనిన
వసుధమీఁదను దగుపాటి వానవచ్చు
విక్రమార్కచంద్ర కొండ్రాజ వేంకటేంద్ర. 10

సీ. వేముచేరుపఁ గొద్ది జలమున్న తావున
బాడిగానీళ్ళున్న యోడికలను
బచ్చునిమ్రాకుల పజ్జ బొల్గలచెట్ల
చెంగట వాగుల చెంతనిలిచి
పెదవుల దడపుచు భీతిమై వడకుచు
దొరకొని వానలు దొడ్డుగాక
గలదో లేదోయని కాంతుతో నడిగినఁ
గురియు వర్షము కడు కొంచమైన

గీ. తప్పదీమాట మేదిని తలమునందు
ననుచు రెట్టడు వివరించె నతులమతిని
సరససల్లాప భానువంశప్రదీప
విబుధజనగణ్య వేంకట విభువరేణ్య 11

మ. అలసైవజ్ఞునిఁ జేరి వాన గలదే యంచున్ జనుల్వారు వే
శననొక్కండును నొక్కచోటఁ గరవాలంబూనిఝుళ్పించుచు
న్నలిచంసాముపచారుజేసినగుచును న్నంబాయసాన్నంబుగుం
డలలోనింపుచునుండినం గలదు వేడ్కన్ వృష్టిపాలకా. 12

చ. తెలివోనగూడవానగల దే యనువేళల గొందరచ్చటన్
సలిలము పుక్కిలించుక తృషన్ జలమానిననీరుఁ ద్రొక్కినం
బొలుపుగఁ బంకమంటిననుమాత్రము సేయుచునున్న వర్షముల్
గలవు సమృద్ధిగా సుకవి కల్పక వేంకటరాజశేఖరా. 13

చ. వలయును నిప్పులు న్నెముక వాడినతీఁగయు శీతలోల్ముకం
బులు మఱి యుప్పుకప్పెరయు బొగ్గులు నాదిగ నెన్నిదింటిలో
పల నొకటైన హస్తమున బట్టుక వానలు వచ్చునే యనం
గలుగదు వృష్టియంచనెను గట్టిగ రెట్టడు దిట్టడై మహిన్. 14

గర్భర్తులక్షణము

సీ. ఎండలు ప్రబలుట యిల ప్రేలుటయు సూర్య
పరివేషమును బండ పాఱినట్లు
గర్జిల్లుటయు మఱి ఘనముగా నుఱుముట
మంచు గాలియు నుమ్మగించుటయును
సన్నపువానయు జలియును నివి పరి
వివరింప వర్ష ధాతువులు మఱియు
నధికాతపము వాయు మహిమాంశుపరిధియు
మేఘనిర్ఘోషంబు మెఱయుటయును
గీ. వనఁగ నివి పంచధాతువు లంద్రు కొండ
ఱట్టిధాతువు లెసగిన నధికముగను
వృష్టిగురియును బహుసస్య వితతులెల్ల
జాల ఫలియించు వేంకట క్ష్మాతలేంద్ర. 15

తా. తీవ్రముగా నెండలు కాయుట, నేల పగులుట, సూర్యుడు చుట్టు గుడికట్టుట. బండినడిచినట్లు గర్జిల్లుట, విస్తారముగ నుఱుముట, మంచుపడుట, గాలివీచుట, ఉక్కపెట్టుట, చిన్న చిన్న చినుకులు రాలుట, చలి యివిపదియు వర్షధాతువులు. చాల వేడిమి చంద్రుఁడు గుడికట్టుట, మేఘములు గర్జిల్లుట, మెఱయుట యివియైదును పంచధాతువులు ఈధాతువులు సరిగనుండిన వాన సకాలమున గురియును సస్యములు ఫలించును.

సీ. దినరాజు మూలవర్షమునకు వచ్చినయాది
గను సప్తమంబైన దినమునందు
నెన్నంగఁదొంబది యేడవదినమున
బరివేష మెసఁగిన బరఁగ బదియు
మూఁడవవాసరంబున నూటముప్పది
యేడవదినమున నింద్రధనువు
దినరిన పదునెన్మిదవఁనాడు నూటెన్మి
దవ దివసంబున దసరుతళ్కు

గీ. గనిన నలువదియేడవ దినము వార
నూటనలువదియేడవ నాట మొగ్గలు
జెలగెనేనియు గర్భంబు నిలుచుటకును
లక్షణంబది వేంకటేశ లాతలేంద్ర. 16

క. తగు మూలతార యాదిగ
మృగశిరయుక్ దనుక గర్భ ఋతువులగుం గా
మృగశీర్షయు మొదలుగ ధర
నొగి వానలువచ్చు వేంకటోర్వీరమణా. 17

సీ. పరికింప బ్రథమగర్భర్తులగ్నంబునఁ
గ్రూరగ్రహంబులు గూడియున్న
మదయించుచుండిన నొనరఁ జూచుచున్న
గుజభాను లిరువురుఁ గూడియున్న
దొలఁగక నవియె చంద్రునిఁ గూడియుండిన
నావేళ నుత్పాత మనఁగ బడును
నాదిగర్భమున రెండవభాగమునఁ దద్గ్ర
హంబు లుండిన గర్భ మలరియుంట

తే. గణతమీఱఁ దృతీయభాగముననున్న
నరయ నీమూడుభాగంబు లందునున్నఁ
బోవుఁ దద్గర్భ మీక్రమం బననె యెల్ల
దారలకుఁ జూచు మన రెట్టి ధన్యుఁ డిలను. 18

క. తరణి ధనుర్మకరంబులఁ
జరియించిన నడఁగి యుండు జలదము మెఱుపుల్
హరిచాప ముఱుము గలిగిన
విరివిగ గర్భర్తువలరు వేంకటనృపతీ! 19

గీ. ఓనర ఘటమీనముల శని యుండునపుడు
ధనదుదిశ మారుతము మేఘ మును మెఱపులు
గలిగెనేనియు గర్భర్తు వలరు నంద్రు
వేంకటనృపాల సంతత వినయశీల. 20

గీ. మేషవృషభంబులను పద్మమిత్రుఁడున్న
మెఱపుఁ బరివేగమును వాన యుఱుము నింద్ర
ధనువు మేఘంబు గలిగినఁ దర ఫలించు
గర్భఋతు వుర్విమీద వేంకటనృపాల. 21

గీ. మిథునకర్కటములను న మ్మిహిరుఁ డున్న
వాన గురిసిన మఱి పున ర్వసువునందు
వర్ష మొసఁగిన బంటలు వరలు మహిని
వేంకటనరేంద్ర సత్కళా విజితచంద్ర. 22

సీ. సింహకన్యల యందు శీతాంశు డున్నను
వానలు గురియును వరలుఁబంట
లల తులావృశ్చిక, ములయందు నినుఁ డున్నఁ
గొలఁదిక వారలు గురియుచుండు

హీనంబు లగుపంట లెండియుండు పొలాలు
తపనుండు వృశ్చిక ధనువులందుఁ
జనరంగ నాదశ ధాతువులుండినఁ
గర్ణాటకమున గ్గలముపంట

గీ. సారిది దశధాతువులు నట్లు చూడ గర్భ
మమరినను మూలతారక మాదిగాఁగ
నెనసి నుతినాటతొంబదెనిమిది దినముల
వృష్టి గురియును గోత్రరాజ వేంకటేంద్ర. 23

గీ. తలఁచిచూడ నట్టి దశధాతువులును గ
లిగినను గ్రహములు లేకయున్న
నాఱునెలలమీద నాఱునాళ్ళకు
గురియు వేంకటాద్రి నరవరేణ్య. 24

క. ధర మార్గశీర్షమున దు
ష్పరవానయుఁ బౌషమునను వాతతపముల్
పొరసిన ముందరివర్షము
గురియుర్ వేంకటనరేంద్ర గురునయసాంద్రా. 25

సీ. అలమార్గశీర్షంబు నం దాదినంబున
నెలవంక రేఖలు నింగియందు
నుండు నాపున్నమ నుఱుమును మేఘంబు
మెఱుపు నుండిననాఁడె మిహిరచంద్రు
లలఘుప్రకాశులై యలరినఁ గలుగును
మీఁదట వాన సంవృద్ధిగాఁగ
నా కృష్ణ పక్షమునందలి పాడ్యమి
వెలిరిక్కగములు దివిని నమరిన

తే. గురియఁ బంచమియాలోన గొప్పవాన
యయ్యమావాస్య స్వాతి శశాంకుడున్న
గలుగు ముందట నాశ్లేష కార్తియందు
వృష్టి కొండ్రాజతిమ్మయ వేంకటేంద్ర. 26

క. భువి పౌష శుద్ధసప్తమి
బవనము మంచులును కావి బట్టిన వర్షం
బవిరళముగఁ గురియు జమీ
వివిధగతిం దిమ్మరాజ వేంకటనృపతీ. 27

గీ. పౌషమున రోహిణినిఁ జాల పరిధిగట్టి
మంచుగలిగి నాషాఢ మాసమునను
వృష్టి గురియును ధాత్రి సంతుష్టగాఁగ
విభవ దేవేంద్ర కొండ్రాజ వేంకటేంద్ర. 28

చ. పోలుపుగఁ బౌషమాసమునఁ బున్నమయాదిగ సప్తవాసరం
బుల నలధాతువుల్ సరిస ముజ్వలలీలఁ దనర్చునేని భూ
వలయములోన మీదట న వశ్యము వానలు గల్గియుండుఁ జై
రులు ఫలియించు మెండగు సమృద్ధియుఁ గల్గును వేంకటాధిపా. 29

గీ. పౌషమాసశుద్ధ పౌర్ణమినాఁడు జే
సంజకడను మంచు సంఘటిలినఁ
బంటగలుగుఁ జాల పరగఁ గర్ణాట భూ
వీర తిమ్మరాజ వేంకటేంద్ర. 30

గీ. పౌషబహుళాష్టమిని స్వాతి బరగువేళ
గర్జితము మించు మంచును గలిగెనేని
తెలఁగు మలనాటఁ బంటలు గలుగుగాన
వినుము కొండ్రాజ తిమ్మయ వేంకటేంద్ర. 31

సీ. అలజ్యేష్ఠ మాసంబు నందాది దివసంబు
మొదలుగాఁ బదిదినములకు వాన
గురిసినఁ గార్తులఁ గురియదువర్షంబు
నొండెండఁ గురియక యుండెనేని
శ్యామవర్ణము నెట్టి చాయము మఱియును
వరుసఁ బాండురగౌర వర్ణములును
గనునట్టి మేఘసంఘంబులు నడచిన
జగతీసుల్ నృపుల్ చారనొచ్చి
తే. శూద్రవృత్తి జరింతురు క్షోణిప్రజలు
సంతసంబున మిగులక్లేశములచేత
జాలపీడింపఁబడుదురు జను లటంచు
ననియె రెట్టఁడు సకల విఖ్యాతముగ 32

మేఘలక్షణము

వ. మరియు మేఘవర్ణంబైన మేఘమండలంబు మధువర్ణంబైనఁగల హంబులచేత నొత్తురది నెతురుమండలంబనం బగునట్టిమధువర్ణ మేఘంబు పంచదశయోజనవిస్తీర్ణంబై యుండు నందు ద్రోణపరిమితవర్షంబు గలుగ కపిలం బగు మేఘవర్షంబు మరున్మండలంలనంబడునదిద్వాదశ యోజనవిశాలంబయి యుండునందునువాయువుప్రధానంబైన వర్షంబు సంభవించుననికొందఱుపల్కుదురు. గర్భర్తుసమయంబున మేఘంబు మధువర్ణంబై యుండెనేని యనగ్రహాక్రత్వంబు గలిగి యుండెనేని ఖండవర్షంబగు గ్రహావక్రతంబు లేనితోడనా మేఘంబు ద్రోణసంఖ్యంబు వర్షించు, ద్రోణ సంఖ్య యెట్టిదనఁబదియారుమూని కెలొబ్బతూమును నాతూములు నాలుగు ద్రోణంబలంబడు గ్రహాబలంబు గలిగెనేని పరంబు గురియు రాజులేని

రాష్ట్రమునుంబోలె గ్రహబలంబు లేకున్నయెడ వర్షంబు గలుగ
నేరదు. మరియు మేఘలక్షణం బెట్టిదనిన. 33

క. జలదము లేనుంగువలె మఱి
నలుదిక్కులయందు మిగుల నల్లగనున్నం
బొలుపుగ వానలు గురియును
వినసత్ప్రతిభాకలాప వేంకటభూపా. 34

క. మదగతి ముగురు మృగమ్ముల
యందంబునం గరులరీతి నలమొయిలుండం
గ్రందుకొని మెలంగువర్షం
బందముగా వచ్చు వేంకటాధివర్యా. 35

క. తళుకు తక్కువ మెఱయంగ
నలగ గనముంగప్పు తెల్ల నగుమేఘ మిలా
స్థలి గలయంగ వర్షించును
హాలబకొండ్రాజు వేంకటాధిపవర్యా. 36

చ. అమరంగ నిట్టనీలవిశదాంబుధరంబులలో మెఱుగు తా
మ్రముపలె దాకసంబు విరి మూడ్కి రహించినయేని రాజమే
ఘము లనుజ్ఞనొంది యవి గంగయు వింధ్యము మేరుభూమి వ
ర్షము గురియుం ధరాస్థలి ని జందిది తిమ్మయ వేంకటాధిపా. 37

గీ. అగ్నికన్నెల మేఘంబు నందుగొప్ప
మెఱుపుమెఱసిన మొగులు సమృద్ధిగాగ
వింధ్యముననుండి గౌతమి వెడలం గలుగు
వృష్టి కొండ్రాజయ తిమ్మయ వేంకటేంద్ర. 38

చ. నలిపమురీతినుండెడు ఘనంబు గణింపక విప్రజాతి యిం
పలరంగ నెఱ్ఱనైన మొగు లారయ క్షత్రియజాతి యంతయు

న్నలుపగునట్టివారిదము లవజాతియటంచ్రు కోవిదుల్
బలరిపుభోగసంతత కృపానిధీ తిమ్మయ వేంకటాధిపా.

గీ. వసుధవరించు బుమ్మలా వ_ర్తకంబు
లలెడు జలదంబు లద్భుతం బావహిల్ల
ఖండవరంబు లితర మేఘములు గురియు
ధీరజనగణ్యా వేంకటాధి పవరేణ్యా. 40

వ. మరియు జామరంబులచందమునఁ గొలంకులయందంబునఁ కెలువులు చెలువంబున మంచంబుల చందంబునకుంభికుంభముల శా గున మొసళ్ళజోకను వెండికొండలరీతి సింహంబులభాతిని గోపుర ముల యేపున చంద్రబింబంబులచొప్పున శృంగారవనంబులకరణి దేవవిమానంబుల సరణి గొడుగులనడువున కత్తులచాడ్పున రాసు సులమాడ్కి నికుంజరంబులపోల్కి నీ వృషభంబుల విధంబున శంఖం బుల సోయగంబున భాసిల్లు మేఘంబులు వరించునదియుంగాక. 41

గీ. కాకి నక్క కోతి కాలినకొండ కుం
దేలు మొట్టుమాను శూల మెలుగు
విడిచిపోయినిండ్ల వడువున మొగులున్న
వృష్టి కొంచెమనియె రెట్టడిలను. 42

గీ. క్రొత్తగోరోజనం బింద్ర గోపపురువు
కటికినెత్తురు యింగిలీకలములవన్నె
నలరు మొగులున్న వానలే దనియెరెట్ట
డఖిలస్త్రార్థవిదులెల్ల నభినుతింప. 43

సీ. అరుణమేఘంబున సల్పమైయున్నట్టి
తుంపరవానయే పెంపులేదు
మెఱుపుగాఁ గన్పింప మేఘము కొండల
మీఁద రేపునుమాపు మేయుచున్న

వర్షము గురియును వరుసతో వాయవ్య
దిశయందు నీశాన్య దిక్కునందు
మేఘంబులుండగ మెఱుపుతో నుండిన
గలుగును వృష్టి య గ్గలముగాఁగ

తే. నెంచి చూడంగ ధాత్రిలోనిది వరాహ
మిహిరమత మంత్రుడు కోవిదుల్ మిహిర తేజ
ధీర కొండల తిమ్మపార్థివకుమార
జన్యజయసాంద్ర వేంకట జ్యోతలేంద్ర. 44

గీ. భానుఁ డుండఁగ దూర్పున బశ్చిమమున
మెఱసినను పైడివన్నెయై మేఘమున్న
వాన గురియును ధరణి నవ్వారిగాఁగ
తిమ్మభూపాల వేంకటాద్రిక్షితీంద్ర. 45

గీ. పెనుమట్టి బ్రమానురీతిని
గనుపట్టిన మొగులుమీఁద కాంచనవర్ణ
బొనరిన మేఘము తోఁచిన
వినువానయు వచ్చు మిగుల వేంకటనృపతీ. 46

వ. పూర్వాషాఢ పదిమూడు ద్రోణంబులు గురిసిన జంటలు గలుగునందు కడమయైన గడమయై యుండు. ఉత్తరాషాఢ పది రెండు ద్రోణంబులు గురిసిన వరిపంటలు గలుగు వెలిపైరు లల్పంబు నగు చోరబాధలుం గలుగు శ్రవణనక్షత్రంబున మొదలనెపదినాల్గు ద్రోణంబులు గురిసిన బ్రాహ్మణహాని యగు రాజన్యుల కక్కడ కక్కడ నన్యోన్య కలహంబులు ఘటిల్లు ధనిష్ఠ పదియాఱుద్రోణం బులు గురిసిన తటాకంబులకు భయము వాటిల్లు శత తార పదినా లుగు ద్రోణంబులు గురిసిన యాలకదుపులు మేలుగా బాలుపిదుకు,

పునర్వసు నిరువది ద్రోణంబులు గురిసిన భూమిని సస్యంబులు జెలంగు రోగంబులు గలహంబులు గలిగియుండు పుష్యమిం బదియేడు ద్రోణంబులు గురిసిన భూనాథులకు వ్యాధులు సంభవించు వసుధావలయంబు దుర్భిక్షరహితంబై మించు. ఆశ్లేష పదమూడు ద్రోణములు గురిసిన వ్యాకులత్వంబు బొందక ప్రజలు సంతసమునం బ్రవర్తిల్లుదురు బాలకులు ప్రమోదంబున వర్ధిల్లుదురు. మఖ నిరువది ద్రోణంబులు గురిసిన ప్రజలు భయరహితులై దేవ పితృపూజాతత్పరులై చెలంగుదురు. పుబ్బ నిరువదిమూడు ద్రోణములు గురిసిన జనులు సద్వినయసంపన్నులై చెలగుదురు. ఉత్తర విరువదేడు ద్రోణములు గురిసిన భూభుజులు ప్రజలును సుఖవసతి జీవింతురు. హస్త బదిమూడు ద్రోణంబులు గురిసిన భూసురులు రాజవరులు ధర్మప్రవర్తులై తేజరిల్లుదురు. చిత్తనధికంబుగా మారుతంబు వీచిన భయంబు లుద్భవిల్లు. స్వాతి బదిద్రోణములు గురిసిన భూప్రజలు సుఖస్థితి నుందురు విశాఖ బది ద్రోణంబులు గురిసిన భూసురులు స్వధర్మ ప్రవర్తకులగుదురు. అనూరాధ బదినాల్గు ద్రోణంబులు గురిసిన రాజులచే రాజ్యంబును పాలింపబడి యొప్పు జ్యేష్ట బదియేడు ద్రోణములు గురిసినఁ చోరభయంబుగలిగి పంట లపరిమితంబై యుండు మరణంబు హెగ్గలంబగు మూల పదినాల్గు ద్రోణంబులు గురిసిన రాజులు దుర్జనులై తిరుగుదురు. ప్రజల కాపదలొదవునని రెట్టఁడు నిశ్చయించె. 47

విద్యుల్లక్షణము

సీ. పంచరత్నంబుల మించుజూపట్టిన
జనసంతతికి సంతసంబుగలుఁగు

సీ. నేను పన్నెలును బ్రత్యేకమై మెఱసిన
వాయువు విసరును వాన లెసఁగ
నెఱ్ఱని మెఱుపయ్యేనేని వర్షమువచ్చు
కలహంబుబుట్టు భూతలమునందు
తెలనెఱ్ఱ మెఱుపులో నపరంజిచాయలు
గనుపింప వానలు గలుగుదలఁప
విరిసెనపూమాడ్కి ములుకపుష్పమురీతి
పున్నమఁబొడము చందురునిలీల

గీ. మెఱసినేనియు వానలు మిగులఁ బ్రబలు
భూజనంబులు పరితుష్టిఁ బొందు సకల
గుణవిచక్షణలొప్పు సద్గుణుల కవని
కవిజనచకోరచంద్ర వేంకటనరేంద్ర. 48

గీ. పొంగుతెఱఁగున భసితంబు పోల్కి మెఱుపు
గానుపించినఁ దడవుకు గలుగువాన
మిన్ను నలమించు నెత్తురు వన్నెయైన
కలహమౌనని రెట్టన కవివరుండు. 49

క. జ్వాలనయను నిరుతి మరుదా
శల మెఱసిన వాన లేదు సరవిని పరది
క్కుల మెఱవ వానగురియును
నిలసితమతి తిమ్మరాజ వేంకటనృపతీ. 50

గీ. కపిలవర్ణంపు మెఱుపున గాలివిసరు
నెక్కుడగు నెఱ్ఱ మెఱుపున నెండగాయు
తెలి మెఱుంగున నొరపౌను గలదువాన
వినుపసపుచాయ మెఱుపున వేంకటేంద్ర. 51

గర్జిత లక్షణము

ఉ. పారెడుబండి మ్రోతగతి పంతులు చెల్వుగ నొప్పురీతి వే
శారక గార్ధభం బఱచుజాడను ఘంటలనాదుకై వడి
న్వారక మ్రోయు మండలరవంబుగతిన్ స్తనితంబుపర్వినం
ధారుణి కానలేదనియె ధన్యుఁడు రెట్టఁడు ప్రాజ్ఞులెన్నఁగన్. 52

ఇంద్రధనుర్లక్షణము

సీ. వానకాలమున భాస్వంతుండు గ్రుంకిన
వెన్న చీకటిపఱ్వ వేళయందు
వాయుదిక్కున నగ్నివర్ణంబుతోనగ
భేదిచాపము గానుపించెనేని ,
యా వర్ణముననె సుధాంశు మండలమున్న
మహిమండలంబున మానవులును
క్షితినాథులును గారుచిచ్చుచేఁగూలుదు
రద్భుతంబడర నా హరిధనుస్సు

తే. బచ్చనై యున్న జనులకు బాధపుట్టు
నెల్లనై యున్న చేడు సర్వదేశములును
పూని యీ రీతినుండక మానవెపుడు
ననియు రెట్టఁడు సకలవిద్యావిదుండు. 53

ఆ. పసపుపచ్చ యాకుపచ్చ కల్పును దెల్పు
యొఱుపువన్నియల మహేంద్రచాప
మొండ మొఱగుచునట్లునున్నఁ బంటలు గల్గు
వినుము తిమ్మరాజు వేంకటేంద్ర.

క. హరిహయచాపము నిశియం
దరుదుగ నేదిక్కుఁదోఁచె నా దిక్కు ప్రజల్
వెరవు చెడిశోదురనియెను
గురుతుగ రెట్టేఁడు సమస్తకోవిదులెన్నన్. 55

క. దొరకని రాతిరివర్షము
గురియఁగఁ బురుహూతధనువు కువలయబంధుం
డరుణమగు మెఱుపుఁదోఁచిన
ధరణీశులు నొత్తురనియె దగరెట్ట డిలన్. 56

క. పగలువర్షింప మెఱపుజూపట్టియింద్ర
ధనువు పశ్చిమమునుండి దక్షిణంబు
దనుక తూర్పుననుండి యుత్తరపుదిశకు
గదిసినను మేలు ప్రజ వేంకటనరేంద్ర. 57

పరివేషలక్షణము

క. వావిరి జ్యేష్ఠాషాఢ
శ్రావణములకొరడు వరుణు చక్కటిఁ బొడమన్
లేవనె వానలు రెట్టం
డీవసుధను తొల్లి యార్యులెల్లను బొగడన్. 58

చ. వెలయుగ సూర్యచంద్రపరివేషము లచ్చపుఁ బైడిచాయల
న్బలుపగు వానకాలమునఁ బర్విన వర్షము వచ్చు నింపు సొం
పరలఁగ నన్యకాలమున నైరను పుట్టును రాచకార్యముల్
కలుషవిదూర తిమ్మమహికాంతుని వేంకటరాజశేఖరా. 59

క. ఇం శని పరి విషంబులు
ఘనరహితములగుచు వాన కాలములందున్

గనుపట్టిన గలలోసను
వినువానలు లేవు నిజము వేంకటనృపతీ. 60

క. ప్రావృట్కాలమునను మే
ఘావళితోఁ గూడ శశికి నహిమాంశునకుం
భావింపఁ బరిధు లుండిన
వేవేగమె వానగురియు వేంకటనృపతీ. 61

గీ. వానతఱిని చంద్ర వనజబాంధవులకు
రెండు మూఁడు పరిధు లుండెనేని
వానగలుగు లెస్స వాన లేకుండిన
నృపులునొత్తురనియె రెట్టఘనుఁడు. 62

ఉ. ఎంతయు వానకాలమున హేళికి జుక్కలవెళ్ళి జేనికి
న్వింతగ రెండుమూఁడుపరివేమము లెద్దెస గానుపించినన్
రంతులుగాంతు రాదిశ ధరావళినాపరిధున్ శితప్రభా
వంతములయ్యెనేని మఱివర్షము లేదనె రెట్టఁడిమ్మహిన్, 63

సీ. వివరింపశని పరివేమంబులో బృహ
స్పతియున్న గోరఁగాను బ్రాహ్మణులకు
ననిమకులశత్రు వాచార్యుఁడుండిన
వర్షంబుగురియును వశ్యముగను
గువల యాప్తుని తనూభవుఁడున్న హానియౌ
నర్భక శ్రేణికి నద్భుతముగ
సంగారకుండున్న నందంద దరుచుగా
ధరణిని విను జగడాలు పుట్టు

తే. చండకిరణుని నందనుం డుండెనేని
పట్టభద్రులు నొత్తురు గట్టిగాను

వసుధలో నిది గాదన వలదటంచు
ననియె రెట్టఁడు సకలవిద్యావిదుండు. 64

క. హరిణాంకుని పరివేషం
బరుణంబై యుండ నందు నర్కకులజులుర్
గురుఁడు వసించినఁ బ్రజలకు
నరుదగు నాపదలు గల్గునని రెట్టఁడిలన్. 65

గీ. చంద్రుఁ డస్తమించు సమయంబునందు న
య్యరుణ పరిధిలోన గురుఁడు కుజుఁడు
శనియు నుండిరేని సార్వభౌములు నొత్తు
రనియె రెట్టకవియె హర్ష మొదవ. 66

క. హిమకరుఁడు గ్రుంక పరివే
షములోఁ గుజుఁ డున్నగాఁడు జగతికి శుక్రుం
డమరఁగ నుండిన బోయలు
సమయుదురనె రెట్టఁ డఖిల శాస్త్రజ్ఞుఁ డిలన్. 67

ప్రతి సూర్య లక్షణము

సీ. ఊహింప సూర్యుండు నుత్తరదిశయందుఁ
బ్రభవించెనేని వర్షంబుగలుగు
నాగి యామ్యదిక్కున నుదయించినను గాలి
ప్రబలంబుగా వీఁచుఁ బశ్చిమమున
బొడమెనేనియు వాన జడిబట్టి కురియంగ
నానందమొందుదు రఖిల జనులు
ప్రాగ్భాగమునను జూపట్టిన బహుసృష్టి
మొసఁగియుండును భీతి హెచ్చుఁ బ్రజకు

తే. పద్మసుభాషితంబునఁ బరగునట్టి
శాస్త్ర మీక్షించి యిటుబల్కె సరసుతెన్నఁ
గవిత వాక్ప్రౌఢి రెట్టన కవివరుఁడు
విపుల కారుణ్య వేంకట నృపవరేణ్య. 68

చ. జ్వలనకృతాంతరాక్షస దిశాస్థిలులం బవనంబు వీవ కే
వలమును రేపు వర్షములు వారుణదిక్కున నల్పవృష్టి యా
నలయితరాశలం గలుగు నత్యధికంబుగ వాన నిశ్చయం
బలఘుజ యార్యతిమ్మ వసుధాధిప వేంకట రాజశేఖరా. 69

తోటకం. చరణాగతశాత్రవ శౌర్యగుణా
భరణా పరిపాలిత బాంధవ భూ
భరణాహివరేణ్య కృపానిధి ధీ
కరుణాజనసత్కవి రాజసుతా. 70

శా. సాంద్రామ్రప్రభువాహదంతి హరి గీర్వాణాద్రు శాఖాసుధా
వార్ధిగ్రాహల భృత్తుషార శిఖర వ్యాజోప కుంతావళి
స్పర్ధాళు ప్రథమాకీర్తి సుషుమా సంబాధితా జాండవే
గీధాత్రీవనితా సమాశ్రితలస ద్దేహస్వభా వార్గళా. 71

గద్యము. ఇది శ్రీమదొంటిమిట్ట రఘువీరకృపాలబ్ధ సారస్వత ధురీణ్యా
య్యలు రాజవంశ సంభవాయ్యలాఖ్య భాస్కరాఖ్య కవిద్వయ
ప్రణీతంబైన రెట్టమతశాస్త్రంబునందు
ద్వితీయాశ్వాసము

శ్రీ ర స్తు

శ్రీ కృష్ణ పరబ్రహ్మణే నమః

రెడ్డిమత శాస్త్రము

తృతీయాశ్వాసము

శ్రీ యువతీవ రహోబల
నాయక పాదాబ్జసేవ నస్థిరకీర్తి
శ్రీయుత సముదంచిత పు
ణ్యాయత కొండ్రాజ వేంకటాద్రి నరేంద్రా. 1

గీ. హస్తమృగశీర్ష మఖిలయం దాధ లిష్ట
రేవతీతార నుత్తరా త్రితయమునను
ధరణివిత్తిన ధాన్యముల్ తగ ఫలించు
నిశ్చయం బిది వేంకట నృపవరేణ్య. 2

గీ. రూఢి పుష్య పునర్వసు రోహిణులను
మహిని విత్తిన వరియుఁ జామయును నెసఁగు
శరయ మూలవర్షమున విత్తినట్టిపైరు
లన్నియు ఫలించు ననె రెట్టిఁ డధికముగను. 3

సీ. అశ్విని పుబ్బ పూర్వాషాఢ నార్ద్రపూ
ర్వాభాద్ర విత్తిన ఫలరుపత్తి
శతతారయందు విశాఖను విత్తినఁ
గందమూలేక్షువుల్ గనుఫలించు
రహిమీర రశ్రవణతారకయందుఁ జల్లినఁ
జున్నంగివరి ఫల సిద్ధిఁ జెందు

తాంబూలవల్లి యుత్తరయందు వైచిన
ప్రబలుచుండు నపారపారముగను

తే. కృత్తికను హస్తతారను విత్తినట్టి
సెనగ విలసిల్లు ధరణిని జనులు తనియ
భరణివిత్తిన గోధుమల్ ఫలితమగును
తిమ్మభూపాల వేంకటాద్రి క్షితీంద్ర. 4

గీ. శనగపుబ్బను విత్తినఁ జమసిపోవు
నార్ద్రవిత్తిన దెవులుచే నణఁగిపోవు
చిత్త విత్తిన వేవేగఁ జెరచు మిడుత
లనియె రెట్టడు సకల విద్యావిదుండు. 5

సీ. జగతిని గోధుమల్ మృగశీర్ష తారను
విత్తిన మృగములు దృప్తిదినును
జ్యేష్టలో విత్తిన సిద్ధించ దాపంట
పండిన చోరుల పాలబడును
ప్రత్తి యాశ్లేషలో విత్తిన నొకపాటి
ఫలమింతెకాని వెగ్గలము గలుగ
దటుగాన నక్షత్రమరయక విత్తిన
పండినట్లనెయుండి బెండువోవు

తే. శతభిషకార్తియందు విశాఖయందు
లగిసె మునుగల విత్తిన నెగడనీక
బుర్వు బట్టును మిగుల నద్భుతముగాఁగ
ననియె రెట్టఁడు సకల విద్యావిదుండు. 6

క. క్రూరగ్రహంబులుండిన
తారల నుపరాగయుక్త తారలయందుఁ

గోరిక విత్తినధాన్యము
లారయ నెవ్వియు ఫలింప వనె రెట్టెఁడిలన్. 7

గీ. అరసి చూడంగఁ బాప గ్రహంబు నున్న
లగ్నమున వారు వీక్షించు లగ్నమునను
విత్తినను లెస్సగా దని వివిధశాస్త్ర
నిపుణుఁ డైనట్టి రెట్టఁడు నిశ్చయముగ. 8

క. లగ్నమున నైన శుక్రుఁడా లగ్నమునకు
నూటిగా సప్తమం బగు చోటనైన
నున్నయెడ విత్తవచ్చును నుర్విలోన
నఖిలధాన్యంబులును వేంకటాద్రివర్య. 9

క. పన్నగ శశి కేంద్రంబున
నున్నను బాపగ్రహంబు లొగి మంచివి గా
కన్నను విత్తిన ధాన్యము
లన్నియుఫలియించు వేంకటాధిపతిలకా. 10

సీ. ద్యుమణిచంద్రులు గూడి యున్న లగ్నంబున
నేమియు విత్తరా దెంచి చూడ
భూమిపుత్రుఁడు గను గొన్నలగ్నంబును
విత్తువైచిన కారు వేగపట్టు
లలిరాహు వీక్షించు లగ్నంబునందున
వేసిన చీడయూ వేగముగన
శైరహితుఁడు లగ్నంబున నుండగ
వేసినయసటులు వేలయుజాల

తే. నేనొనర దాచంద్రలగ్నంబు నుష్టకరుఁడు
చూడ వేసిన ప్రబలమో చుంతువిథుఁడు

లగ్నమున నున్న ధరవిత్తి నవియునెల్ల
ఫలము జెన్నొందు వేంకట ప్రభువతంస. 11

క. దిననాయకుఁ డార్ద్రకు వ
చ్చినదినమును మొదలుగాఁగ క్షితితలమున వి
త్తినవన్నియు ఫలియించును
విను మది తఱియూటఁ జేసి వేంకటనృపతీ. 12

గీ. శ్రవణతారను జల్లిన రాజనంబు
స్వల్పఫల మగు నార్ద్ర పుష్యముల భరణి
యల్పపునర్వసులు రోహిణు లందు మఖను
విత్తినఫలించు నెంతయు వేంకటేంద్ర. 13

గీ. హస్తనక్షణమున పెస లార్ద్ర నువ్వు
లమర నల మూలతారక యందు కంది
యును ననూరాధనూలు విత్తిన ఫలించు
వినుము వేంకటనృపవర్య వినుతశౌర్య. 14

క. అలయశ్వనందు సెనగలు
నలపూర్వాషాఢలోన నలచందలు దా
దల పొనఁగూడఁగ విత్తిన
ఫలియించును వేంకటాద్రి పార్థివతిలకా. 15

క. కోరినయుత్తరయందు న
నూరాధను మూలరోహిణుల రేవతిలో
పైరులు బెట్టు యుత్తమ
మారసి చూడంగ వేంకటాద్రినృపాలా. 16

క. మఱియుత్తరయును రోహిణి
వరుస ననూరాధనంత్యవర ఋక్షమునన్

ధర జొన్న పైరు బెట్టుట
కరము త్తమ మనెను రెట్టకవివరుఁడధిపా 17

గీ. అశ్విని ధనిష్ట శతతార యా శ్రవణము
మఱిపునర్వసు లెంచంగ మధ్యమయును
బృధ్వి లోపలఁ బైరులు పెట్టనగును
నిజము కొండ్రాజవేంకట నృపవరేణ్య. 18

గీ. జ్యేష్టయు విశాఖ కృత్తిక చిత్తయార్ద్రి
భరణిపూర్వత్రయంబు బైరులిడుట
నరసి చూడంగ నిష్ఫలంబనఁగఁ బరఁగు
వితతనయసాంద్ర కొండ్రాజ వేంకటేంద్ర. 19

గీ. మకరి సింహ వృషభ మత్స్యకర్కటకరాసు
లుత్తమంబు జొన్న కొగిన భౌముఁ
డున్న సౌమ్యశుక్రు లున్నను మంచిది
విత్తనమున కుర్వి వేంకటేంద్ర 20

వ. అదియునుంగాక ఛాయాపుత్రుం డగు శని మేషంబున వర్తింప వృషభంబున గురుం డున్న యవసరంబున ధనుర్మాసంబు మొదలు మాఘమాసపర్యంతంబు స్వాతిమూలానురాధలను మకరి మత్స్యకర్కటరాశిని విత్తిన జొన్నరసారంబుగా ఫలించునని రెట్టండు నుడివెనని చెప్పి. 21

గీ. అరయ తక్కినసక్షత్ర మట్టిరాసు
లెందులను జొన్న విత్తిన నెసఁగమూఁడు
భాగములు నెఱనై చెడు పరఁగనొక్క
భాగము ఫలించు నని చెప్పె భోగివరుఁడు 22

సీ. తొలుత గంధాక్షత ధూపోపహారముల్
గొబ్బుజడ్డిగమున కొసఁగవలయు

హర్షంబుతో జొన్న లాదిగాధాన్యముల్
విత్తినఫలియించు వెలితిలేక
విత్తుచుండెడివేళ వేగపగ్గంబైన
మోకు లైనను వెస మూరిసెనేని
యెద్దులు రొప్పగ నెద్దులు పడెనేని
యలపంట దాచ కార్యములచేత

తే. చెడును మును యెద్దుపడిన దోషంబుచేత
చోరులకునైన యనువున జేరుగాని
తగులు నాకావు తమ్ముస దళముమీద
గల్గుగా హాని యనె రెట్ట ఘనుడు మహిని. 23

సీ. విత్తుచుండెడివేళ వినువైడికంబె దా
పలరొప్పి నిలిచిన వలపటికిని
గాడిద ముంగిస కాకంబు వోయిన
శునకంబు వామది కుక్కనకుం జనినం
జెలగి పుణ్యాంగనల్ సేసలు చల్లిన
ముదమున వేదముల్ చదువుచున్న
విత్తెడునప్పుడు వృషనుంబు లెడముగా
జాలువాటిన మటి చాలు దిరికి

తే. వచ్చునో నెద్దులు వలవలదిరిగియు
వచ్చిగీములు జేర వచ్చు తతిని
ధాన్యంతుంబు రొప్పున వ్యారిగాం బైరవ
శ్యంబును పలియించు చక్కగాను 24

తే. రెట్టకవివర్యుండీరీతిమట్టు దెలిసి
గట్టిగాం బల్కనిలలోన దిట్టండగుచు

సరసు లెల్లను విని చాల సంతసింప
నర్థికల్పకవర వేంకటాద్రివర్య. 24

గీ. కవియు సౌమ్యుండు నున్నల గ్నమునరవియు
వార లున్నట్టి గొంనవాం కములనైన
నివ్వసుంధర గలధాన్యమెద్ధియైన
విత్తిన ఫలించు కొండ్రాజ వేంక టేంద్ర. 25

చ. అమరగురుండు లగ్నమున యందు వసింపఁగ విత్తుటన్ చతు
ర్థమున మొలంగుపైరుతతి దప్పక యుండుట సప్తమంబునం
దమరఁగ వేగ నాపయిగః లాయత పెట్టుట మంచి దంతమున్
విమలగుణాఢ్య తిమ్మ వృధి వీపతి వేంకటరాజశేఖరా. 26

సీ. కోరిపండినపంటఁ గోయఁబోయెడు వేళ
వలవటఁ గాకంబు వచ్చి మఱియు
బ్రబువ్రబునయమ భాగంబునందునఁ
జేష్టలుగావింపఁ జేని కట్లు
మేటియేనుంగులు మించుటద్దంబులు
ననఁటికంబంబులు నట్లుపూర్ణ
కలశంబులును వన్న గట్టినకోకలు
వీక్షింప ధాన్యసు వృద్ధిమఱియు

తే. నట్టిధాన్యంబు లలరుట లంత లేక
యిల్లు చేరును గాఁపుల కింపుమీఱ
రసికమందార, పెదతిమ్మ రాకుమార
వేంకటస్వామి సర్వాది గ్వినుతభూప. 27

గీ. పైరుఁ గోయఁబోవ బాటింప విధవ కుం
దేలు నగ్ని కసవు తెలికజాతి

వారిఁ జూచి రేని వాటికి నాపంట
దక్కదనియె రెడ్డిఁ దక్కుమీఱ. 28

అర్ఘలక్షణము

సీ. భావించి చూడ న మావాస్యయం దింద్ర
ధనువు వానయు గర్జితంబు మెఱుపు
గాలియు మొదలుగాఁ గలదిశ ధాతువుల్
మఱియును బరివేష మండలమున
నల్లని రేఖలు నలువొంద నుండిన
నగ్గువయగున ధాన్యంబు మిగుల
వరస నీజెప్పిన గురుతు లాదినమున
గాక తక్కిననాఁడు గలిగియున్న

తే. విస్మయం బావహిల్లు ను ర్వీతలమున
డామరము సంభవించు దృష్టంబుగాను
ననియె రెడ్డిఁడు సకల విద్యావిదుండు
వినుముకొండ్రాజతిమ్మయ వేంకటేంద్రఁ 29

సీ. క్రమముతో జైత్రమాసమున నమావాస్య
బద్మమిత్రుఁడు వృషభప్రవేశ
ముల నుండ నాగురుతులు నుండెనా వెస
పరువడి లెస్సగా ఫలముజెందు
క్షంద మూలాదులు గలుగు నావెలలోన
ధారుణీదరుగదు ధరయు మఱియు
వైశాఖమున నమా వాస్యను రవి మిథు
నముఁ జేరనట్టి చిహ్నములుగల్గ

తే. కొలుచు లవణాదిరసవర్గ ములునుదరిగి
యుమ్మ్రషాణ్యాసపర్యంత మద్భుతముగ
నుర్విలోపల రత్నాకరుని మతంబు
వినుము కొండ్రాజ తిమ్మయ వేంకటేంద్ర. 30

గీ. వరుసజ్యేష్టంబునం దమావాస్య నట్టి
చిహ్నములు గల్గియున్న నీక్షితిని ధాన్య
చయము కడునగ్గునై యుండు జనులు చెలఁగ
వినుము కొండ్రాజ తిమ్మయ వేంకటేంద్ర. 31

సీ. ఆషాఢమాసంబు నందమావాస్యను
దెలియ నాగురుతులే కలిగియున్న
ఘృతము తేనియ నూనె శ్రీగంధమును మొద
లైన వస్తువులు నా దినమునందు
కొని దాచ నఱువది దినములనాటికి
నినుమడిలాభమా నెన్నిచూడ
శ్రావణమాసంబు చంద్రభానులు గూడఁ
బూర్వోక్తచిహ్నముల్ పొసఁగియున్న

తే. నాదినములందు నశ్వము లమర గజము
బైఁడి వెండియు మరకత ప్రభృతిమణులు
గొనగ మఱియైదు నెలలకు నినుమడిగను
లాభ మెసఁగును వేంకట రాజచంద్ర. 32

సీ. భాద్రపదంబునఁ బరఁగునమావాస్య
నాచిహ్నములు గల నాటిదినము
జొన్నలు లోహముల్ జోకతోఁగొని దాచ
మాసత్రయంబున మడుగురెట్టి

యాశ్వీజమాసంబు నందమావాస్యను
మునుపటి గురుతులు మొనసియున్న
మాలును మాణిక్య ములుమ కంబళ్ళు కుం
కుమ కుసుమంబుపువ్వు గొనిన నెలకు

తే. లాము మినుమటి యునై యశో లాభనిరతుఁ
డగుచు శ్రీసూర్యనారాయణాంఘ్రిపద్మ
వందనాసక్తుఁ డగు రెట్టఁ డందముగను
వినుము కొండ్రరాజ తిమ్మయ వేంకటేంద్ర. 33

సీ. అరయ కార్తీకమం దమవస వృశ్చిక
రాశి మచ్చికగ్రహ రాజువచ్చి
యుండఁగ దొలిగురుత్తు లొగిఁ గల్గియుండిన
గందమూలాదిక బృందములును
గురియైన రత్నముల్ గొనిన మాసత్రయం
బున కవి ఫలియించు నినుమడించి
గహిమించు మార్గశీర్షమున నమావాస్య
కునుఁడుఁ ధనూరాశి కేగుదేర

తే. నట్టిగురుతులు కనుపింప నట్టియపుడు
సంకు పవడంబు ముత్తెముల్ కుంకుమయును
గొనిన షాణ్మాసమున కందు నినుమడిగను
గలదు లాభంబు వినుము వేంకటనృపాల. 34

సీ. పౌషమాసంబునఁ బరఁగు నమావాస్య
మకరంబు నైనగుంభమున నైన
దినరాజు చేరంగ మునుపటి గురుతులు
గనిపింప ధాన్యలో హానికరంబు

గాని రెండునెలల కమ్మినను నిన్నడిలాభ
మానెంచి చూడంగ మాఘమాస
మున సమానను మీనమును జెందగ నిదుంచు
తొల్లిటి చిహ్నముల్ దోఁచెనేని

తే. కందమూలంబులును మానిసకములు వినుము
సనుములును రసవస్తుంబులు నప్పుడు కొనిన
యారునెలలకు నమ్మిన యందువలన
వినుము ముమ్మడిధన మగు వేంకటేంద్ర. 35

సీ. పొలుపొందు ఫాల్గునంబున నమావాస్య నాఁ
డలతొంటిగురుతులే యలరె నేని
దవనంబు గాని మఱి తగనాల్గు నెలలున్న
మీఁద నమ్మిన లాభ మినుమడియగు
నయ్యమావాస్యయు నందు పాపగ్రహ
ములు వచ్చినను ధారణలు కొదువగు
నందు శుభగ్రహం బలరంగనున్నను
నెరికొల్చు సస్యనెం నిక్కముగను
నయ్యమావాస్య ముప్పది దినంబులైన
మంచిది ముప్పది యహములకును.

తే. దక్కనైయున్నగా దది ధారుణికిని
మించియుండిన శుభమగు మేటిప్రజకు
ననియె రెట్టడు సకలవిద్యావిదుండు
వినుము కొండ్రాజ తిమ్మయ వేంకటేంద్ర. 36

సీ. పున్నమరాతిరి సన్నపుటుబ్బము
తుంపరవానయు ధూమ్రవర్ణ

మగువి శేషంబు నంధకారము గప్పి
పొగబోలినట్లున్న మొగులులోన
నాడాడ రెండును నొండుచుక్కలునున్న
బగ భేదిచాపంబు నలుగడలను
మెఱుపులు గలిగిన మేదిని ధారణల్
జాలంద గల్గున చైత్రశుద్ధ
పున్నమరాత్రి నా చిన్నెలు గల్గిన
ధ్యానంబుఁ బ్రత్తియు దాచవలయు

తే. నెసఁగ నాల్గవనెల కమ్మ నినుమడించు
ననియె రెట్టడుదిట్టడై నాడెముగను
సరసు లగువారి లటుసేయ జాలశుభము
వేంకటక్ష్మాతలేంద్రా భూ వినుతకీర్తి. 37

సీ. పొందుగవైశాఖ పున్నమరాతి రీ
గుర్తు లుండినఁ బ్రత్తి కుసుమ పెసలు
పరిమళద్రవ్యముల్ బహుళంబుగా గొనిఁ
యెనిమిదినెలల క మ్మిన ఫలంబు
లష్టగుణం బగు నటజ్యేష్టమాసపుఁ
బూర్ణిమనాఁడు నా పోల్కి యుండఁ
గొలికొల్చు నాల్గుగాఁ దనరునెలల కమ్మ
లాభ మిన్నడి యగు లాచకార్య

తే. ములును గలుగును నాషాఢ పూర్ణమాస్య
గురుతులుండిన రాగులు గోధుములును
యవలు గొనియున్న త్రిగుణమా భువిని ఫలము
నాల్గునెలలకు వేంకట నరవరేణ్యా. 38

సీ. శ్రావణపూర్ణిమ రాత్రినా గురుతులు
కలిగిన దైవంబుఁ గందమూల
ఫలములు గొనియున్న నెలనాటి కిలనొక
వాటిఫలము గల్గు బాద్రపదము
నందు బున్నమ జేయు నాగురుతులే గల్గఁ
గైదువుల్ సీసంబు గంధకంబు
ముత్తియంబులు బాణములు తుపాకులు పెటు
లుప్పు ధాన్యముగొని యుండ బిదప

తే. మెఱసి యెనిమిది నెలల కమ్మినను నష్ట
గుణములు లాభంబు గల్గు నిక్కువము జూడ
భానువంశప్రదీప శుంభత్ప్రతాప
వినుము కొండ్రాజ తిమ్మయ వేంకటేంద్ర. 36

సీ. ఆశ్వీజమాసంబు నందు బున్నమ జేయు
నాగురుతులు గల్గు నాఁడు దేనె
గోధుమల్ వరిగెలు కొఱ్ఱలు నేయియు
గొలి నాల్గు నెలల కమ్మినను దానఁ
బరఁగఁగ నైదుపాళ్ళరయ లాభము గల్గు
రెట్టమతం బిది గట్టిగాను
కార్తీక పున్నమఁ గడువేడ్కగాజన
మునుపటిగురుతులు గనుట వేగ

తే. విల్లునంబులు కంబళ్ళు నల్లవరుల
కొలుచు బగడంబు సౌవర్ణములును గొనిన
నాఱునెలలకు నమ్మిన నైదుపాళ్ళు
లాభ మొనఁగూడ తిమ్మభూ రాట్కుమార. 40

సీ. తెలుపుమీఁగ మార్గశీర్ష పౌర్ణిమియందుఁ
దొలుతటిగురుతులు గలిగియున్న
చక్కట తేనె యాజ్యము శొంఠిగొని నాళ్లు
నెలల కమ్మినఁ జాల ఫలముగల్గు
పౌషపౌర్ణమి మును పటిగుర్తు లున్నను
గ్రముకంబు లభిని కుంకుమయు దగర
మరుదైవవన్నెలు పరిమళద్రవ్యముల్
గొనిన మాసత్రయం బునకు నైదు

తే. పాళ్ళు లాభంబు జేకూరు పరగమాఘ
పౌర్ణమావాస్య నాచిహ్న ములునుగల్గ
కొలుచు రసవర్గములు గొన్న నెలలు మూట
నధికఫల మగు శ్రీవేంక టాద్రిభూప. 41

చ. పనివడి తొంటిచిహ్నములు ఫాల్గునపున్నమయందు రాత్రిం
గనబడి యున్న గంధకము కంచుఫలంబులుఁ గందమూలము
గొని యటసప్తమానమునకుం గ్రయమిచ్చినలాభ మొప్పగా
నినుమడి యౌను తిమ్మధర ణీశ్వర వేంకటరాజశేఖరా. 42

సీ. రాజిల్లు నలమీన రాశిఁ బున్నమనాఁడు
నేడుగ్రహంబులు గూడెనేని
ప్రజలకు హానియౌ ద్విజరాజు నాశుభ
గ్రహములఁజూచిన గలుగు శుభము
కారణమొచ్చును గ్రూరగ్రహంబులు
గనుగొన్న ధర యధికంబు దరుగు
భువి నొక్కమత మిది పున్నమ ముప్పది
దివసంబు లైనను దృఢముగాఁగ

తే. సమము ధారణ నొక్క ఘసంబుకొలఁత
యైన ధారణ మఱితక్కు వగును నొక్క
టిన యధిక మైనధారణ ఘనముగాఁగ
నగ్గు నొవనె రెట్టన యార్యసుతుడు 43

గ్రహ ల క్ష ణ ము

సీ. ఉత్తరాషాఢయు నుత్తరభాద్రయు
హస్త పునర్వసు నశ్వినియును
చిత్తను త్తరయును జేలఁగు నీయేడుతా
రల వాయుదిశనుండి గ్రహణమైన
నతులకుఁ పిన్నవాం డ్రకు వ్యాధిగల్గును
ధ్యానంబు దఱుగు యుద్ధంబులగును
కోశంబు బహుళంబు కొంచవహా వానయుఁ
దర్కించి చూడంగ ధరణియందు

తే. నరవి నీశస్వినట్టి దోషములలోన
నొక్కటైనను గల్గిన నుర్వియందు
నత్యుదగ్రత బత్సత్ర యంబులోన
ననియె రెట్టఁడు సకల విద్యావిదుండు 44

సీ. జ్యేష్ట పూర్వాభాద్ర కృత్తిక భరణి పు
ష్యమియును మఖయు విశాఖయనెడు
నలసప్తతారల నాగ్నేయమందున
గ్రహణ మైనను శిశు ప్రకరమునకు
వ్యాధులు వాడము ధాన్యంబులు దరుగును
కాలవానయు నెంచ రాజబాధ

ఘనమగు వర్షంబు గలుగు కేవలయును
గురియకుండును వృష్టి కువలయమున

తే. సరవి నీచెప్పినట్టి దోషములలోన
నొక్కటైనను దాకను నిక్కవముగ
నత్యుదగ్రత బత్స్రత యంబులోన
ననియె శెట్టఁడు వేంకటావనిసరేంద్ర. 45

సీ. స్వాతి పూర్వాషాఢ శతతార యాశ్లేష
యార్ద్ర రేవతి పుబ్బలనెడుసప్త
నక్షత్రములయందు నైఋతిదిశనుండి
గ్రహణమైనను శిశుఁ ప్రకరములకు
హానియాగోపంబు నలరు నీర్వయి రెండి
పోవు ననూరాధ శ్రవణములను
నభిజిద్ధనిష్టయు నలమృగశీర్షయు
మూల రోహిణు లన భువిని వెలయు

తే. నేడునక్షత్రములయందు నెంచిచూడ
గడగిఁ యాశాన్యదిశనుండి గ్రహణమైన
క్షోణిప్రజలకు నెంతయు శుభము దనరు
ననియె శెట్టఁడు సకల విద్యావిదుండు. 46

గీ. చైత్ర జ్యేష్ఠఫాల్గుణములంశ్రవణమునను
నర్కసోమోపరాగంబు లైన రుజులు
భూభ్రమణ మద్భుతంబులు పుట్టిధరణి
నాయకులు నొత్తు రనె శెట్టన ప్రభుండు. 47

క. ఒకమాసంబున సోమది నరకగ్రహణంబులై నను గుజగడంబుల్
సకలనృపునొత్తురుపా యకశోణితనదులువారున నె శెట్టశిలః. 48

ఆ క స్మి క ల క్ష ణ ము

సీ. శిశువులు ముదముగాఁ జెఱువులుగట్టిన
నట్టిగుంటను దేమ బుట్టెనేని
గుడకుంభమును నుప్పు కండ ద్రవించిన
శిఖి యాడుచును గూఁతఁ జేసెనేని
చీమలగమి గుడ్లు తోమిట్ట నెక్కినఁ
గకుబంతముల మంచు గప్పెనేని
మేఘంబు జలముతో మీఁదకుండలదొంతు
లొండొండ బెట్టిన ట్లుండెనేని

తే. కూడియందందఁ బూనియ లాడెనేని
యంబుఘుట మూర్వియిడ ఝుమ్మురనియెనేని
గలుగు బహువృష్టి యాకస్మికంబుగాఁగఁ
దిమ్మభూపాల వేంకటాద్రి క్షితీంద్ర. 49

వ. మఱియు నెప్పుడుఁదప్పక పట్టెడుపట్టెసంబు రేపకడఁ బట్టి చూచినఁ దుప్పుపట్టియుండినను, శునకంబులు గృహంబులు మీఁదను నదీతటాకంబుల మధ్యయందుఁ గూఁతలుపెట్టినను; వనదంశములు పశువులఁదఱిమితఱిమి కఱచినను వోగిరంబు వేగిరంబు బాగుదప్పినను పిచ్చుకలు మొదలగు పులుఁగుల బలగంబులు పచ్చికల విచ్చలవిడి మేయుచున్నను పోడిమట్టిలో జంటగూడి పొరలినను, శుకనికరంబులు సుఖకరంబులగు తమతమగూళ్ళువిడిచి యాకసంబున కెగసినను కాకు లాకసంబున కెగసినను, మిన్ను జూచిననుఁ దిక్కులార్చినను, పిలుల్లుల్లంబున మల్లడిగొని మొల్లంబుగ నేలమూల్కొనుచు బుస్సు బుస్సురనినను, నల్లనియీఁగలు ద్రోఁతతో ద్రోఁపుత గట్టిననీటిపై మూఁగినను, పుతమివడుసు బుతబుడపొంగినను, భుజగ ప్రభంబులు

కుంజపుంజముల నెక్కినను, గొరియకదుపులు సమస్థలంబున నుండి మిట్ల నెక్కినను, జలంబులనుండి మత్స్యంబులు బైటపడినను, పడిన జలచరంబులు చని చెడినను, మృగప్రకరములు తలలువంచి కూత లిడినను, శరీరంబులు గదలించుచుండినను, ఆవులు దిమమృగంబు లాకలునుదినుచుం దమతమ నెలవుల నిలిచినను, పక్షులు జలసమీప మునమన్న గుడ్లు మిట్టలబెట్టినను, వర్షంబు గలదని రెట్టండు నిశ్చ యించి చెప్పె. 50

చ. జనతతి వానకై కడువిచారము నొందంగ నీటికోళ్ళు గొ
బ్బున దివినుండి యచ్చటికి భూమికి వ్రాలిన మారుతంబు క్ర
న్నన ధర మ్రోవగాం విసరినం గురియుణ్ బహువృష్టి తుష్టిగా
వనధిగభీర తిమ్మనృప వర్యుని వేంకట రాజశేఖరా. 51

క. ధరణీచక్రం బదరంగ, నురుముచుమీచినను ప్రబలకొదపునుతోగో
త్కరములుమర్భిణీదులు, కరమరుదుగననియె రెట్టకందప్పుడిలణ్

సీ. పరంగ గా త్రైలయందుం బగలు వర్షింపగ
రాత్రుల నధిక వర్షంబు గలిగి
వివరింపంగా గా త్రై వెడలిపోయెడుతొల్లి
నాటిదినంబున నరులు జూడ
నక్కమండల మెట్టి నయి పరివేషంబు
గట్టినట్లుండినం గమలహితుని
కరము లప్పుడు గాన కాళ్ళ చందంబున
గానుపించినను నిక్కంబుగాను

తే. ధారుణీనాయకులకు తథ్యంబుగాగ
నఖిలదిక్కులయందును నా త్రితొడవు
పంటవలతికి ప్రేగగు పంట లెసంగు
గాఢకీ ర్తిప్రతాప వేంకటమహీప. 53

గీ. గొప్పవడగండ్లు పడగ నెక్కుడుగ నపుడె
గాలివిసరంగ బిడుగులు నేలవ్రాల
ఘోరమగు రక్తవర్షంబు గురిసెనేని
పుట్టు దుర్భిక్షదశయనె రెట్టడిలను. 54

క. అరుణోదయమునఁ వర్షము
గురియగ గడునెఱ్ఱనైన గ్రొమ్మొగి గదరం
బోరిపోరి బిడుగులు రాలినఁ
ధరణీశులు నొత్తురనియె దా రుట్టడిలన్. 55

మ. అహితారణ్యచయాగ్ని కీలసయరే ఖాచార్యసంకాశ స
త్యహరిశ్చంద్ర కటాక్షసంగతదయా త్రాశర్థిజాలాదిశా
సహరిదంతరకీర్తిచందననరేశ శ్రేష్ఠ యత్యంతధ
న్య హరిధ్యానగరిష్ఠహృన్నళిన దానక్షాత్ర తేజోనిధీ. 56

పంచచామరము

క్షమాధృతక్ష మహోఘ జపరాక్రమక్రియా
కుమారకల్పదానకల్ప కుంభినీవ సాపసం
గమానధూమణీకుమార కాంతి పంకజాహితా
సమాన కౌరవాధినాధ సప్తసంతతీశ్వరా. 57

గద్య. ఇతి శ్రీ మందోటిమిట్ట రఘువీరకృపాలబ్ధసార సారస్వత
ధుర్యాయ్యల రాజవంశ సంభవాయ్యలాఖ్య భాస్కరాఖ్య
కవిద్వయ ప్రణీతంబగు రెట్టమత కావ్యంబునందుఁ

తృతీయాశ్వాసము

శ్రీ ర స్తు

శ్రీ కృష్ణ పరమాత్మనే నమః

రెడ్డిమతశాస్త్రము

చతుర్థాశ్వాసము

గ్రహచారలక్షణము

శ్రీవిమలతారహారోబల దేవకథావర్ణ నైకదిగరిమధనదీ
పావనగుణభూషణభ ద్రావహకొండ్రాజ వేంకటాద్రినరేంద్రా. 1

సీ. ఒకరాశి నెలయుండు నొప్పుగా సూర్యుడు
బుధభార్గవుల్ మఱి భూమిజుండు
నెలమీఁద నరయుండు నిర్జరాచార్యుడు
పదిరెండు నెలలుండు భానుజుండు
ముప్పది నెలలుండు మొగిరాహు కేతువు
నిరువది నెలలుండు హిమకరుండు హిమకరుండు
తర్కింప నటద్వయమున బదియేను
గడియలు జగతి ప్రఖ్యాతముగను

తే. క్రమముతోడుత గ్రహముల గతులు తెలిసి
తెలుపవలయును శుభములు ధీరవరులు
జన్యనిశ్శంక జగదధి శాసనాంక
ప్రాభవోపేంద్ర కొండ్రాజ పార్థివేంద్ర. 2

క. హిమభూధరంబు మొదలుగ
విమలస్థితిమించు జాహ్నవీనది దనుకన్

అమృతాంశు తనయక్షేత్రము
విమలాభేద్యప్రతాప వేంకటభూపా. 3

క. అలవింధ్యశిఖరి యాదిగ
కలుగ ప్రజరహితమైన గౌతమి దనుకన్
దలపగ శుక్రక్షేత్రం
బలఘు బలాటోప వేంకటాద్రిమహీపా. 4

క. గురుతుగ దురితోత్కరసం
హారమగునా పరమగంగ యాదిగ లంకా
పురిదనుక కుక్షేత్రము
హరిభక్తివిశాల వేంకటాద్రి నృపాలా. 5

క. ఒకరాశిని శని యంగా
రకులుండిన గరవుదోచు రాజులకు దగం
బ్రకటంబగు బహుకలహా
లకలంకగుణాఢ్య వేంకటాద్రి మహీపా. 6

ఆ. కడగియొక్కరాశి గ్రహములు మూడున్న
రాజులకును నాల్గు గ్రహములున్న
భూసురులకు గీడు పుట్టును నిశ్చయ
మనియెం రెట్టెఁడార్యు లభినుతింప. 7

క. ధ్రువముగ నొకరాశిని రా
హువుతో నైదుగ్రహములుండిన వానన్
భువిలేక చెడును ప్రబయనెఁ
గవిజనసుతుఁడైన రుట్ట కందర్పుఁ డిలన్. 8

క. గురుఁడు బుధుఁ డొక్కరాశిని
తిరముగనుండినను వసుమతీస్థలి వానల్

పరిపూర్ణంబుగఁ గురియును
హరిసేవాధుర్య వేంగటాధిపవర్యా. 9

సీ. ఇనుడు మున్నుగ బుధుండును వెన్క నడుమను
కనియున్న మహిఁవాన గలుగదండ్రు
హరిదశ్వముందట నంగారకుండైన
శశియైన నడచిన క్షామమండ్రు
ఉర్వీజ శశిగురు లొక రాశి నుండిన
దవసంబు మూడేండ్లు దరుగునండ్రు
కుజ కావ్య శనిబుధ గురులొకచో నున్న
రోహిణియందు నా లోహితాంగు

తే. డరయ వక్రించియుండిన నగును వరపు
మఱియు భౌముండు దేవతామాత్యుఁడొక్క
రాశినుండినఁ గురువునా రణము గలుగు
దప్ప దిదియనె రెట్టకందర్పుఁ డిలను. 10

క. గురుభౌములనడుమ శనై
శ్చరుఁ డుండిన హాని మఱి ప్రజాళికి కుజుఁడా
గురుభృగులనడుమనుండిన
నరఁదగు క్షామంబు వచ్చునని రెట్టఁ డిలన్. 11

క. దినకరభౌముల నడుమను
శని యుండిన నరులు వేగ సమయుదురు ధరా
జను లెల్లఁ నిక్కవం బిది
యవిరళన్ రెట్టనకవీంద్రుఁ డార్యులు వొగడన్. 12

గీ. భరణి నస్తమింప భౌము డుండగ దావు
నతని గూడె శని యధికముగను

క్షామబాధవచ్చు భూమిపై ననియెను
పట్టభద్రు లెన్న రెట్టఘనుఁడు. 13

క. గురుశని లొకచో నుండిన
నరుదుగ సంవత్సరత్రయము దనుకఁ గఱుం
దెరువులు చెడు పశు లణఁగును
ధరణీస్థలి ననిరి రెట్ట ధన్యుఁడు వేడ్కన్. 14

గీ. మున్ను చంద్రుఁ డతన యెన్నిన గురుభార్గ
వులును వెనుక రసియు బొలువు మిగుల
నుండి రేని భూమి మెండుగా వానలు
గురియు ననిరి రెట్ట కోవిదుండు.

గీ. శుక్రఁడీశున కెదురైన చోటుగాక
నర్కజునిగూడి యెచ్చటనైన నున్నఁ
జాల గురియును వర్షంబు మేలు భువిని
వినుము కొండ్రాజ తిమ్మయ వేంకటేంద్ర. 16

క. ధాత్రిం జరగురు చంద్రులు
మిత్రక్షేత్రములనున్న మిగుల శుభంబౌ
ధాత్రీజనులకు వైభవ
వృత్రాహిత తిమ్మరాజ వేంకటనృపతీ. 17

గీ. గురుభృగుశశాంకు లొక్కట గూడియున్న
ధరణిసుత దైత్యగురులు ముండటను దేవ
మంత్రి నడచినయపుడు సమగ్రవృష్టి
విమలగుణసాంద్ర తిమ్మయ్య వేంకటేంద్ర. 18

సీ. శనిమున్నుగా సురాచార్యుండు నడిచినఁ
బ్రజలకు నా యేడు భయముగలుగు

సు. గురుశనికుజుల్ జూచిన నొండొరు
జగములోపలఁ గడుసారమైన
హిమగిరి సేతుమధ్యంబునఁ ధల్గిన
నృపులు యోధులు నొత్తు రపరిమితము
గురు శని శుక్రులు గూడియుండిన మఱి
గంగతోనుండి మంచు గట్టుదనుక

తే. స్ఫోటకంబులు మొదలగు భూరిరోగఁ
పుంజములచేత భూమినిబుట్టి జనులు
సమయుదు రటంచుఁ జెప్పె నిశ్చయముగాఁగ
తజ్జ్ఞుడైనట్టి రెట్టకందర్పుఁ డుర్వి. 19

క. దైతేయగురుఁడు బుధుఁడును
స్వాతిస్థితులైనయపుడు వానలు గురియున్
శీతాంశుఁడు తోఁజను ను
ర్వీతలమున వానగురియు వేంకటనృపతీ. 20

గీ. హేవిళంబివత్సరమున నినునిసుతుఁడు
కుంభముననుండఁగా సుర గురుడు సింహ
రాశినుండిన నొకపాలు ప్రజలునిలిచి
గిట్టుదురు మూడుపాళ్ళనె రెట్టఘనుఁడు. 21

చ. క్షితిఁ బరిధావివర్షమున సింహమునన్ శనియుండఁగా బృహ
స్పతి యల్పవృశ్చికంబునను బాగుగనుండినఁ గృష్ణవేణిని
ర్గతజలయూరుజార్తిని ధరాప్రజనొచ్చుసు ఘోరబాధయున్
సతతముఁ గల్గియుండును నిజంబనె రెట్టఁడు విస్మయంబుగన్. 22

చ. నలువుగఁ గ్రోధివర్షమున నాశని మీనమున న్వసింపఁగా
వలమరి కన్యతో గురుఁడు వచ్చినఁదన్కర రోగబాధలన్

గలుగుదు రుర్విలో జనులు నర్మదను దా సురాద్రిదాక వె
గ్గలమగుఁజూమ మానవియొ గట్టిగఁ జెట్టుముఁ ధారుణీస్థలిన్. 23

చ. అనిమిష రాజమంత్రి ప్రభ వాబ్ధముసందుల కన్యనుండగా
వినజుఁడు గూడెనేని గణియుంచఁగ నర్మదవద్దనుండి శీ
తనగముదాక వాన మొకతావున లేక ధరాంతలం బురల్
గొను గడువింతగాననియె లోకులు మెచ్చఁగ జెట్టఁడిమ్మహిన్ 24

గీ. అరయ నక్షత్రరాసులయందు నొకట
నమరగురునకు శని సప్తమమునైన
నెనిమిదింటనునైన నుండినను వృష్టి
గలుగు ననియెను జెట్టఁడు ఘనయశుండు. 25

క. శనిరాహు సూర్య భూమిజు
లొనరఁగ నొకరాశినున్న నుర్వీవలయం
బునఁ గలహంబులు పుట్టును
విను తిప్పదు తిమ్మరాజు వేంకటనృపతీ. 26

క. రవిశీతకిరణ గీష్పతి
కవిబుధు లొకరితావు కదుగుచు నున్నన్
భువి లేదా భయము జనులకు
బ్రవిమలయశ వేంకటాద్రిపార్థివచంద్రా. 27

గీ. చిత్తతారను స్వాతినాశ్లేషలోన
నాన కడపట గురుఁడస్తమందెనేని
నుదితుఁడగునేనిఁ గడున్యాయ ముడుగు నుర్వి
నడరు నన్యాయ మన జెట్టఁ డఖిలవిదుఁడు 28

గీ. శని స్వభావగతిని జన్మింప గురుఁడు వ
క్రించెనేనుర్వి బంటలు మించఁబోవు

జగతిమునను జెప్పిస్సనను బుధ్యు లుర్విలో
ననియె రెట్టసుకవి యార్యు లెన్న. 29

కం. అలమోదుగ పూచాయము
వలనుగఁ బుట్టు మిడిసిన పసిఁడిపన్నియరీతిన్
వెలసి కుజుం డుదయించిన
విలసిల్లును వానజగతి వెంకటనృపతీ. 30

ఉ. అనువుగ శీతభానుసుతుఁ డాశ్వీజమాసమునందు కార్తికం
బున నుదయించినన్ రుజులుఁబోరును క్షామమువచ్చు మారక
బును హృదయవ్యథల్ గలుగుభూప్రజనొచ్చును గార్గ్యమౌని చె
ప్పినయది యీ మతంబనియె పెద్దలుమెచ్చఁగ రెట్టడిమ్మహిన్ 31

గీ. శ్రావణాషాఢములయందు సౌరి యుదయ
మిందినను క్షామ మడరుమ వ్యాధులొదవు
నావులకుఁ గీడుదోచు రత్నాకరోక్త
ఘనమతంబనె రెట్టడు కవివరుండు. 32

గీ. శ్రావణపాఢ వైశాఖసమయములను
శీతకిరణునిపుత్రుడు సిరివహింప
నుదయమొందిన శుభములు బొదలునంద్రు
గానవాహిత్యలోల వేంకటనృపాల. 33

గీ. సౌమ్యు డుదయించుతఱి పైడిచాయ కెంపు
చాయ యుమ్మెత్తపూచాయ చెలఁగెనటుల
నున్న మంచిది తెలుచాయయున్న సుఖము
గాదు ప్రజలకు వినుము వేంకటనృపాల. 34

కం. శతముఖ దేశికుఁ డుదయిం
చుతఱిని పటికంపురీతి సురుచిరధవళ

ద్యుతి నుండు ననియె గార్గ్యుడు
ప్రతిభోజ్వల వేంకటాద్రిపార్థివతిలకా. 35

సీ. తగునట్టిజ్యేష్ఠము న్నగ నాఱు తారల
యందును స్వాతిత్ర యంబునందు
శుక్రోదయంబైన శుభ మగు మఱిశుక్రు
డుదయించి యుండంగఁ ద్రిదశమంత్రి
సప్తమంబైనను సరవితో వెలిపంట
పశ్చిమభూమి డెబ్బదియెన్నిది
యోజనంబులమేర రాజిలు పంటలు
సరవితోఁ గృష్ణపక్షంబునందు

తే. మించి పంచమి యలయష్ట మీచతుర్ద
శులను శుక్రోదయం బైన నిలను చెలు
చాల ఫలియించు ఘనులును సరవితోడ
వెలయుదురు వైభవంబుల వేంకటేంద్ర. 36

సీ. సనువొప్ప శుక్రుండు నల్లనైన
హెచ్చుఁ బోరులు కడు నెఱ్ఱనైన
వస్త్రబాధలు గల్గు నాకసం బావన్నెఁ
దనరినరోగముల్ దనరుమిగుల
నతడె హరితవర్ణమైన దిస్కరబాధ
పసుపువర్ణము గల్గ భయముగల్గు
భసితవర్ణంబైన వెసదేహబాధలు
పాటిలు భువిలోన ప్రజలకెల్ల

తే. సరవి నీవర్ణంబులు లేక సహజమైన
ధవళవర్ణంబునను సుధాధాము మించి

యుండెనేని సుభిక్షమై యుండు నెపుడు
బలిజితమృగేంద్ర వేంకట పార్థివేంద్ర. 37

సీ. శని యుదయించుచోఁ జారువై పూర్వకా
    శలితోడ నగిసెపూ చాయతోడ
నలరి యున్న సుభిక్షమగు నెఱ్ఱనై యున్న
    బహువిధప్రహరణ భయము గలుగు
భసితవర్ణంబున బరగు డామరవేళ
    ధారుణిప్రజ మహోదారమగుచు
నల్లనై యుండిన నలకువ పాటిల్లు
    బహువన్నియును కను పట్టియున్న
తే. ఘనత కాసము శ్వాసరోగములు గలుగు
ధరణిలో స్ఫోటకం బాది దశలచేత
సత్తుగా భూమిజనములు నొత్తురనియె
నఖిలవిదుఁడైన యారెట్టఁ డార్యులెన్న. 38

సీ. సూర్యునిముందట శుక్రుండు నడచిన
    నెసఁగు వానలు భాను భృగులకడను
శనియున్న నట్లు వర్షము రాదు ముందట
    వరుస నేగ్రమున్న వాన లేదు
మహిసుతుముందట గ్రహరాజు నడచిన
    వెలిమొగులే బర్వి వృష్టిగురియు
బృందారకాచార్యు ముందట సౌమ్యుండు
    సౌమ్యునిముందట జలహితుఁడు
తే. జలహితుముందటను దైత్యకురుగురుండు
నడచినను వాన గురియు నెక్కుడుగ ధరణి

సాహసాటోప చోళవంశప్రదీప
తిమ్మభూపా లవేంకటాధిపనృపాల. 39

క. ఇనుముందట భౌముఁడు భౌ
మునిముందట భృగుసులోత్తముఁడు సడవగ దె
ల్లని మొగులు గప్పి యంతట
ననువుగ వర్షంబు గురియు నభినుతచరితా. 40

గీ. తిమ్మనెచ్చెలివానిముం దటను బుధుఁడు
బుధునిముందట దేవతాపూజ్యుఁ డరయ
మైత్రితో నున్న మేదినీ మండలమున
గలుగు తుంపరవాన వేంకటనృపాల. 41

గీ. ధరణిపుత్రునిముందట తరణిసుతుఁడు
తరణిసుతుముందటను పూర్వసురగురుండు
నడచినను వాన గల్గు ఘనంబు గాఁగ
నుతహరిశ్చంద్ర వేంకట క్షితితలేంద్ర. 42

చ. కని కుజుతోడ గూడినను సౌరికిచంద్రుఁడు దోడురా మహీ
తనయుఁడు వక్రుఁడైన మఱి దానవదేశికుముందట జరిం
చిన భువి వాన లేదనియె సిద్ధముగా నలగార్గ్యమౌని భూ
వినుతగుణాఢ్య తిమ్మపృథివీపతివేంకటరాజశేఖరా. 43

క. గ్రహమాలికలోపల నల
గ్రహపతి లేకుండెనేని కలుగదు ఫలమా
మిహిరుం డుండిన ఫలము ఫలమగు
నహితద్విపసింహ వేంకటాధిపసింహా. 44

క. గ్రహమాలికలో మున్నుగ
మహిజామరుఁడు నడచినం బ్రమాదంబు శుభ

గ్రహములు ముందర నడచిన
బహుశుభ మగు వేంకటాద్రి పార్థివతిలకా. 45

సీ. అసురదేశికుఁ డుత్తరాషాఢ నేనియు
మఘతారనక్రత మలసియున్న
సముదితుండైన నస్తమితుఁడై యుండిన
ధారణల్ దరుగు యుద్ధములు గలుగు
వర్షములు లేవు భూవరులును భయమంద
నంగారకుండు సింహంబునందు
నైన వృషకుంభ రాసులనైనను
వక్రించి యుండిన వసుధప్రజలు

తే. భాగ మొక్కటిదక్క త్రిభాగమెల్ల
నణఁగిపోదురు మఱి స్వాతియందు నతఁడు
వక్రగతి నొందెనేనియు వానగురియు
ననియె రెట్టఁడు సకల విద్యావిదుండు 46

క. దనుజాచార్యునిముందట
శని నడచిన వాన గురియు సంపూర్ణముగా
విను చెఱువులు వ్రక్కలుగా
వినమిత శాత్రవసమాజ వేంకటరాజా. 47

చ. పరువడి సింహమీనవృషభంబుల వృశ్చికచాపరాసులన్
సరసిజమిత్రజుండు మహిజాతుఁడు వక్రతనున్న డామరం
బురువడివచ్చు వారొక నొక్కరిజూచుచు నుండినన్ వసుం
ధర కరు వుద్భవిల్లు నెలనాళ్ళక నెం గవి రెట్టఁడి కపుగన్. 48

ఆ. ఒకరగ గుజుఁడు శనియు నొతరాశి నుండి వ
క్రించిరేని నృపులు కినుక లొదవి

మహాహవమునన న్నొత్తు రావులు లేఁగలు
చేబునొందు ననియె క్షితిపచంద్ర. 94

గీ. ధరణిసుతుడు పునర్వసు తారయందు
నుదయమందిన వక్రించియున్నఁ బంట
లెసగుఁ బ్రజకెల్ల శుభ మావహించియుండు
రిపుతమోహంస వేంకట నృపవతంస. 50

సీ. శని యొకరాశిని దిననాథుతోఁ గూడి
యుండి యచ్చోటనె యుదితుఁడైన
ఛాయాతనూజుండు చంద్రుని గెల్చిన
నాశౌరి ముంట భూసుతుండు
వక్రించినడచిన వరబుధాంగార కా
స్తమయవేళను వరషము గురిసిన
మీఁద వానయు లేదు మిత్రతనూజుండు
దానవాచార్యు నుద్ధతి గెలిచిన
తే. ప్రాజ్యమగు మధురాపుర ప్రాంతరాజ్య
మునకు వాయువుడంబర మొనయుఁగాని
వాన లేదని వివరించె వరుసగాఁగ
ప్రణతరఘురామ వేంకటప్రభులలామ. 51

సీ. చంద్రమండలము నిర్జరరాజు మంత్రి భే
దించిన నలసింధు దేశమెల్ల
నొగులును మిక్కిలి భృగుఁడు భేదించిన
గురుతరవ్యధలును గొలుచుఁ గలుగు
పటువృష్టి లేమిని గుటిలసంపత్తిచే
క్షితిని చోళప్రజాశ్రేణి నొచ్చు

తరుగును ధాన్యంబు ధరలోన మఱియును
గ్రహములన్నియు ప్రచ్చ గలుగదండ్రు

తే. వానసైరులు పండవు వరుసరణము
వనరి రాజులకును మహోద్దామలీల
నగును శోణితనదులెచ్చు నఖిలనృపులు
పడుదుర నెరెట్టుఁ డార్యులు ప్రస్తుతింప. 52

క. కృత్తికపూర్వాభాద్రమ
ఖోత్తరలను స్వాతి పుబ్బ నొగిపుష్యములన్
చిత్తవిశాఖను శుక్రుఁడు
హత్తుక మెలఁగినను శుభములనె రెట్టఁడిలన్. 53

గీ. హస్తమూల పునర్వసులందు మఱియు
జ్యేష్టనోరాధ రోహిణి చిత్తలందు
భృగుఁడు నడచిన వర్షముల్ మిగులఁ గురియు
నిఖిలబుధగణ్యా వేంకటనృపవరేణ్యా. 54

గీ. శుక్రుఁ డుదయంబు నొందెడిచోటు కెనిమి
దింట నేడింట మఱి నాలుగింట శౌరి
యుండినను వాన గురియును దండిగాఁగ
కీర్తిజితచంద్ర వేంకట క్షితితలేంద్ర. 55

క. శనిదైత్య గురులనడుమన్
వనజాప్తుఁడు లేక యున్న వర్షంబులును లే
దనియె సలరెట్ట ధన్యుం
డనఘా కొండ్రాజ వేంకటాద్రి నృపాలా. 56

సీ. చంద్రనందనుఁడు వైశాఖమాసమువందు
నుదయించినను వ్యాధులొదవు ప్రజకు

చర్చింపఁ బౌషమాసంబున నుదయింప
డామరం బధికమౌ భూమిలోన
నాషాఢమాసంబునందు శ్రావణమున
నుదయించినను హోమమున్ఁబుట్టు
నన్యమాసంబుల యందు దుదయించిన
వానలు గురియు నవ్వారిగాఁగ

తే. పంటకలుగును మోదంబు ప్రజలకెల్ల
బుధుఁడు భార్గవు లొక్కట పోరులేక
యుండినను వచ్చు మఱి మహాద్భుతముగాఁగ
వృష్టికొండ్రాజ తిమ్మయ వేంకటేంద్ర. 57

క. సోమజ శుక్రుల నడుమను
భౌముఁడు రవితనయుఁడున్న బహువర్షంబుల్
భూమండలి లేవనియును
ధీమంతుఁడు రెట్టఁడనియె ధీరులు మెచ్చన్ 58

గీ. ధరణినార్ద్ర నుత్తరాత్రయములోనఁ
దనరు మఱిరోహిణీ ముఖ తారలందు
తరణితనయుఁడు వసియింప తగినపాటి
వృష్టి గలుగును కొండ్రాజ వేంకటేంద్ర. 59

క. గ్రహపతి ముందటను శుభ
గ్రహములు నడచినను వాన గలుగును పంటల్
రహిమించు వచ్చు ధాన్యము
గ్రహములకును వేంకటాద్రి నృపకులవర్యా. 60

క. సురదైత్యవరులు దేశిక
లిరుగడలను రోహితాంగుఁ డుండఁగ నిలభూ

సరులకు జగడము తానది
పరమార్థము వేంకటాద్రి పార్థివతిలకా. 61

క. గురుఁడు మిథునమున నుండఁగ
సుర రిపుదేశికుఁడు నక్రై చూపట్టిన భూ
నరు వాజి నొత్తురనె నిల
కరువగు భయమనియె రెట్టఁ డందఱు పొగడన్. 62

క. రవి బుధులమించి ముందట
కవి నడచిన ధరణిలోన గలుగును వానల్
కవిజన కల్పమహీరుహ
ప్రవిమలయశ వేంకటాద్రి పార్థివతిలకా. 63

సీ. శుక్రుఁడు సురగురుం డొక్క-రాశినియుండ
శశికుమారుండును లేకయున్న
చో గురుశుక్రు లన్యోన్యము నేడింట
నుండి చూచుచునున్న నుగ్రగణము
లగును మేఘముపుట్ట లణుమాత్రములు మఱి
హరిణాంకజుం డార్ద్రియాదిగాఁగ
నైదుతారలయందు నస్తమించిన నుద
యించిన నగ్గునె మించుకొలుచు
తే. గాని యధికంబుకా వీఁచుఁ గలుగు రుజలు
జనులు సంతోషమును లేక చాలనొగిలి
విడుతు రాత్మీయకర్మముల్ పుడమిలోన
ననియె రెట్టఁడు సకలవిద్యావిదుండు. 64

సీ. సౌమ్యుఁడు మృగశిర శ్రవణ ధనిష్ఠల
జరియించుచుండ నస్తమితుఁడైన

నుద యించిన వ్యాధులొదవు వానలు లేవు
వివిధపీడలు బొంద్రు వీరభటులు
కైదువులన్నియు క్రయమిచ్చికొని కూలి
పనులకుఁ దిరుగుచు రనుదినంబు
నా చంద్రసుతుఁడె హస్తాదిననక్షత్రంబు
లారింట నుదయము నందెనేని
తే. న స్తగతుఁడైన నీళ్ళు లేవనియె నుర్వి
ప్రజలు నొగులుదు రెనుముల పాడిలేదు
గొఱ్ఱె మేకలు పిదుకను కఱవు నెలకు
జూపునని రెట్టఘనుఁడు ప్రస్ఫుటముగాఁగ. 65

చ. నలుగున నుత్తరాత్రయమునన్ భరణిన్ ధరణీజ సోమసూ
నులు ధరియించినన్ భువిజనుల్ ముదమందును రెల్లవేళ వా
నలు గురియున్ సుధేనువు ఘనందుగఁ బాలునుబిండు మెండుగా
గలుగదు విడ్వరంబు ధరఁగల్గు ప్రజాళికి పార్థివో త్తమా. 66

గీ. బుధుఁడు పూర్వాత్రయంబున బొడిచియున్న
స ప్తమితుఁడైన నడచిన నగ్గువగును
ధాన్యమునుగల్గు వానలు ధరణిజనులు
వేడ్క నుందురు గొంట్రాజ వేంకటేంద్ర. 67

గీ. అశ్వనీ రేవతులను మూలాఖ్యతార
బుధుడు బొడమిన పాండ్య భూవిభులు నశ్వ
పతులు నొత్తురుగల్గు సపారవృష్టి
ఖండితారాతిజాల వేంకటనృపాల. 63

వ. మఱియు మూలాది చతుర్నక్షత్రములయందును ధనిష్ఠాది
షట్తారలయందును భరణ్యాద్యష్ట నక్షత్రంబులును మఖాది పంచ

నక్షత్రంబులను స్వాత్యాది చతుర్నక్షత్రంబులయందును శుక్రుం
డుదయించుటకు ఫలంబు వివరించెద మరియును. 69

సీ. భృగుజుఁడు భరణియాదిగ నాల్గుతారల
బొడమిన గ్రుంకిన నడచుచున్న
పనులకు గొఱగాదు పంటలు ప్రబలును
గలుగును వర్షమగ్గలముగాఁగ
నలయార్ద్రయాదిగాఁగల నాలుగుడులందు
క్రుంకిన నడచిన నుదయమైన
గోధుమల్ మఱి జొన్నకొఱ్ఱలు ఫలియించు
నగులు పాఱును ద్విజుల్ ముదముగాంతు
తే. రిల ముఖాదితారలై దింటగ్రుంక
ననుదితుండైన మేదిని నడచుచున్న
జనుల కావులకును నలసట నృపులకు
దిట్టమగు వృష్టిగలదనె రెట్టఁడిలను. 70

గీ. స్వాతి మొదలగు నాల్గునక్షత్రములను
దనుజగురు డస్తమించిన దనరనుదితు
డగుచు నడచిన మేదినీ నాయకులకు
కలవు జగడంబులనె రెట్ట డలఘుమతిని. 71

సీ. మూలాదినక్షత్రములు నాలుగింటను
నుశను డస్తమునొంద నుదితుఁడైన
నడచుచున్నను లేవు నర్ఘముల్ ధనములు
తఱుగునుగాని యుద్ధములుగలవు
స్వాతియాదిగను నక్షత్ర చతుష్కంబు
లస్తమించినను మూలాదితార

లందు నాల్గింట నుదయంబు నందమంచి
సరణి ముఖాది పంచకములందు

తే. నాదితారత్రయంబున నస్తమించి
చెలగి మూలాదినక్షత్రములను నాలు
గింట నుదయించినను జాల గీడు దొలగు
ననియె రెట్టుడు సకల విద్యావిదుండు. 72

క. దనుజాచార్యుడు క్రుంకిన
దినములు నాదిగొని సప్త దివసంబులలో
నను వాన గురిసెనేనియు
విను కురియదు మీదదృష్టి వేంకటనృపతీ. 73

గీ. ఎన్న శుక్రుండు బొడమిన యేడునాళ్ళ
లోన వర్షంబు గురిసిన నుర్విమీద
వానగురియు సతతమ వశ్యముగను
విపులకారుణ్య వేంకట నృపవరేణ్య. 74

చ. అమవసనాడు శుక్రుడుదయం బయినన్ ఫలియించునుర్విజొ
న్న మొదలుగాగ ధాన్యముల నారత మర్ఘ్యముగల్గియుండుమో
దము శుభముల్ ఘటిల్లు బ్రజధర్మగతిం జెలగున్ మరాటదే
శమును సుఖంబునన్ మను నిజంబిది వేంకటరాజశేఖరా. 75

గీ. మఱియు శ్రావణకార్తిక మార్గశీర్ష
మాసములలోన శుక్రుడు మఖపుదిశను
వృషభలగ్నంబునందుద యించెనేని
గట్టిగను వాన లేదనె రెట్టఘనుడు. 76

చ. రవియును శుక్రుడున్ వృషభ రాశి జరించిన దక్షిణోర్విలో
ధ్రువముగదాన లేదుమఱి క్రుంగును ధారణ యుత్తరాశయం

దవిరళవృష్టి సంఘటిలు నగ్గునయా కడుధాన్యసంగముల్
బ్రవిమలకీర్తిహారకుల పావన ధీమణి వేంకటాధిపా. 77

క. దినమణికిని గడిదిక్కున
దనుక గురుండు స్తమించి తద్వామదిశం
దనరగ బొడమిన మంచిది
వినయనిధీ తిమ్మరాజు వేంకటనృపతీ. 78

గీ. అశ్వినీ ముఖతారల నలకుజుండు
దక్షిణస్థలి నడచిన ధరలుతగ్గు
నుత్తరాశ జనించిన నొప్పుమిగులు
వినుము కొండ్రాజుతిమ్మయ వేంకటేంద్ర. 79

క. హిమకరునందను ముందట
నమరాహితుమంత్రి యుదయమందిన సంపూ
ర్ణముగా వర్షము గురియును
విమల ప్రతిభాకలాప వేంకటభూపా. 80

సీ. తలప భరణ్యాదితారలు తొమ్మిది
యుత్తరవీధిని నుర్వీబరగు
పూర్వాదినక్షత్రములు తొమ్మిదియును మ
ద్యమవీధి జనగ బ్రఖ్యాతి నెసగు
దక్షిణవీధి రాదనరు పూర్వాషాఢ
యాదిగా నవసంఖ్య నలరుతార
లూహించి శుక్రుడు నుత్తరవీథిలో
జెలగిన నుత్తను ఫలమొసంగు

తే. నలరి మధ్యమవీధిలో నడిపెనేని
మధ్యఫలంబు కడునధమంబు ఫలము

మించి దక్షిణవీధిఁ జరించెనేని
యనియె రెట్టఁడు నిటువలె జనులువాఁగడ. 81

గీ. చిత్తానురాధపౌషమాశ్లేషలందు
నమరగురుఁడుండఁ దగశుక్రుఁ డంద యుదితుఁ
డై రుజకులగు జనులకు వాహనముల
నృపు మడియుదు రనియెను రెట్టఁ డిలను. 82

గీ. దక్షిణోత్తరవీధుల ధలళకరుని
సుతుఁడు నడచిన నరులకు సొంపుమిగుల
వాన గురియును మిగుల నవ్వారిగాఁగ
ప్రకటవిభవేంద్ర వేంకట రాజచంద్ర. 83

గీ. రణపరాజితమైయున్న గ్రహము గడు వి
వర్ణమై దక్షిణాశకు వచ్చు గెల్చి
నట్టిగ్రహ ముత్తరస్థలియందె నడను
కాంతి యెంతయుగల్గి వేంకటనృపాల. 84

సీ. తరణిసూనుఁడు లోహితాంగువి గెల్చిన
ధారుణి మిక్కిలి దనరుపంట
యుద్ధముల్ గల్గు నక్కజుఁడును కైరవా
ప్తుని గెల్చి నిల్చిన గాలి దనరు
శుక్రుఁడు శనిభౌమ చంద్రతనూజుల
గెల్చినఁ బ్రజలకు క్షేమ మొదవు
గురుఁడు శనైశ్చర్య క్షోణిజబుధుల గె
ల్చిన శుభంబై యుండు ననుదినంబు
తే. జలజవైరి యీ మువ్వుల గెలిచెనేని
క్షోంచెముగ పంట వాటిల్లుఁ గువలయమును

నరసిచూడంగ నీనిర్ణయంబు మిగుల
ధనియె రెట్టఁడు సకలవిద్యావిదుండు. 85

క. దనుజగురుఁ డిందు గెలచినఁ
జను వానలు గల్గు రుజులు చాల ధరిత్రీ
జనులెల్ల మిగుల నలుగుదు
రనియో రెట్టనకవీంద్రుఁ డద్భుత మొదవన్. 86

క. శితకరుడు కుజుని గెల్చిన
నతిశయముగ వాన పంట లమరు ధరిత్రీ
పతులగుమైత్రి ఘటిల్లును
వితరణవిద్యావిలాస వేంకటభూపా. 87

గీ. మహితనూజుండు దక్షిణ మార్గమునను
నడచినను వర్షములు లేవు నరులు బెదర
రాజవిద్వర మొదవు ధ రాతలమున
ననియె రెట్టఁడు సకల విద్యావిదుండు. 88

గీ. దివిజరిపు దేశికుండు స్వా తీత్రయమున
నుండఁగా నంటె గురుని మార్తాండసుతుడు
గెలిచినను వాన గురియు పం టలును గలుగు
విమలగుణసాంద్ర తిమ్మయ వేంకటేంద్ర. 89

సీ. అంగారకుడు బృహ స్పతి భృగు గెల్చిన
శౌరి గెల్చిన వాన చాలఁ గలుగు
పరగ యుద్ధమున భూ ప్రజలును ధనధాన్య
ములు గల్గి వ్యాధుల నలయుచుంద్రు
చంద్రుఁడు దేవతా చార్యు గెల్చిన మేఘ
వితతి యుండుటె గాని వృష్టి లేదు

గీష్పతి యమృతాంశు గెల్చినవానలు
పంటలు నెసఁగును భార్గవుండు

తే. జిష్ణుమంత్రిని గెల్చిన క్షితితనూజుఁ
డలశనైశ్చరు గెల్చిన నఖిలనృపులు
శత్రుసంహార మొనరించి జయముగల్గి
వెలయుదురు సంతసంబున వేంకటేంద్ర. 90

క. ఛాయాపుత్రుఁడు తారా
నాయకునిన్ గెల్చెనేని నలుదిక్కుల వా
లాయము క్షామం బగు ననె
ధీయుక్తుండైన రెట్ట ధీరుఁడు వేడ్కన్. 91

గీ. కావ్యుఁ డుదయంబు నొందియే గ్రహమునైన
గెలిచెనేనియు శుభములు గలుగుఁజాల
నోడెనేనియు గురియు నీ యుర్వివాన
కపటవైరివిపాల వేం కపటనృపాల. 92

గీ. ద్యుమణికి ద్వితీయ మగుచోట నున్న కావ్య
రవికి నెడ మగుచో నున్న దివిజగురుని
సౌరి గెల్చిన ప్రజలకు జనపతులకు
హానియౌ ననె రెట్టఁడ హీనమతిని. 92

గీ. అరయ పుబ్బను స్వాతిత్రి యముననైన
నినజుఁ డుండంగ నతిని కా రింట సూర్యుఁ
డున్న క్షామంబు వచ్చు న త్యుగ్రముగను
ననియె రెట్టఁడు గణిత విద్యావిదుండు. 94

క. ఆరాక్షసకులగురుఁ డం
గారకు గెల్చినను వాన గల్గుశుభంబుల్

చేరును ధాత్రీప్రజలకు
పౌరుషనిధి వేంకటాద్రి పార్థివతిలకా. 95

క. శని యశ్వనియం దుండిన
దనరుమ వర్షంబు సన్నధాన్యము లలరున్
వెనుపొందు కాశిరాజ్యము
వినమిత పురాజవితతి వేంకటనృపతి. 96

చ. శని భరణిన్ జరించినను చంద్రభానుమహీసుతాగులున్
ఘనలరతత్తధౌసముల గ్రామభయంబున దక్షిణోర్వియుం
దనరు సమృద్ధిచే మిగుల దక్కినచోటను గొంచెమౌఫలం
బును బలమల్పవృష్టియును బుట్టైననెన్మఱి రెట్టడిమ్మహిన్. 97

ఉ. ఇనజుఁడు కృత్తికన్ మెలఁగ హెచ్చును వ్యాధులు పంటలేనియ
ట్లనె కనుపించి పైరుల ఫలంబుల నిచ్చును గల్గు వర్షముల్
దనివిగ జైత్రమాసమున ధారతయంతయుగల్గు మీఁద మొ
క్క నెలకు నగ్గునౌ ననెను గట్టిగ రెట్టఁడు ప్రాజ్ఞులోననెన్. 98

చ. రవితనయుఁడు రోహిణీకరంబుగనుండిన చైత్రకంబునన్
దవసము హెచ్చు మృత్యులకుఁ తద్దయ నుబ్బెసఁగుం దెవుళ్ళసం
భవిలును గౌతమీనదిని పంటలు రాజిలు నన్యభూములన్
ధ్రువముగ వాన లేదనియె బ్రోడతనంబున రెట్టఁడిమ్మహిన్. 99

క. మృగశిరయందున శనియు
డఁగఁ కార్తికచైత్రములను దవసము హెచ్చున్
జగడములగు నరపతులకు
విగతాహిప తిమ్మరాజ వేంకటనృపతీ. 100

క. అర్ద్రయందు శనైశ్చరుం డలరెనేని
ఇనసుతా నర్మదాతట నృపులునొత్తు

రెక్కుడకు పంట లుత్తర దిక్కునందు
హెచ్చుధారణయనె రెట్టఁజేప్పుమీఱ 101

క. తరజుఁడు పునర్వసునం
జనియింపగ సర్వసస్య చయమమును పి
కరముగ నొగులును బ్రజ యు
త్తరకోసలముల నటంచు దా రెట్టఁడనెన్. 102

గీ. సౌరి పుష్యమి జయింప స్వల్పవృష్టి
యగు ఫలించును సన్నధాన్యములు ప్రజలు
తగ సుఖింతురు సతతంబు దాతలగుచు
గార్గ్యమత మిది వినుము వేంకటనృపాల. 103

గీ. అసితుఁ డాశ్లేష నుండగఁ నలరు పంట
నరుల సుఖమున నుంద్రు ధాన్యములు దరుగు
నలగియుందురు మాళవ నాయకులను
గార్గ్యమత మిది యనె రెట్టకవివరుండు. 104

మ. జలజాప్తాత్మజు డామఖన్ మెలగినన్ సౌరాష్ట్రభూపాలకుల్
నలతం బొందురు వృష్టి చాలజెడు గా నల్గుం బ్రజాశ్రేణి వ్యా
ధులచే వేవిధబాధలం దరుగు నెందున్ ధాన్యముల్ ధాత్రిపం
టలుస్వల్పంబులు వాన లేదనియె రెట్టం డార్యనారాయణన్.

మ. రవిసూనుం డలపుబ్బనుండినను వర్షం బల్పమౌ ఘూమ కే
తువు దోచుం దగుపాడిపంట లెసగున్ దుర్భిక్షమౌ మేలునా
ట విభుల్ నొత్తురు గౌతమీతటిని బాటిల్లును రుజల్ సస్యముల్
భువిలో నబ్బము వాన లేదనియె నేర్పుల్ మీఱ రుట్టండిలన్

ఉ. భానుజు డుత్తరన్ మెలఁగ బంటలు చాలగ సంఘటిల్లు గం
గానదిప్రాంత మేలుమహీ కాంతు డడంగును తగ్గుధారణిల్

మాసలక మున్న ధాన్యము సమగ్రముగా గొనిదాచగావలెన్
వానలు గల్గియున్న వలె వన్నెగ రెట్టడు ధారుణీస్థలిన్. 107

క. మిహిరజుడు హస్తతారసు
రహిం మెలగఁగ వాన గల్గు ప్రజలకు శుభమా
మహిం గోలు చస్గవ యగున్నృపు
లహితులచే హాని గాంతురనె రెట్టఁడొగిన్. 108

గీ. వనసుతుడు చిత్తమెలగిన నెసగు వాన
ప్రబలు వెనుకటిపంటలు ప్రజకు లెస్స
యగ్గువైయుండి మిగుల ధాన్యములు కొన్ని
దేశములయందు వేంకటాద్రిక్షితీంద్ర. 109

గీ. వనజహితుపట్టి స్వాతికి వచ్చి యున్న
పాలియు గంగానదీప్రాంత భూవిభుండు
గురియు దగుపాటివానయ గునగు కొల్చు
జనులు సుఖులౌదురనె రెట్టఘనుఁడు వేడ్క. 110

చ. సరసిజమిత్రపుత్రుఁడు విశాఖ జరింపగ సంత్యకార్తులన్
గురియును వాన ధారణలు గ్రుంకను దక్షిణభూమి దోచు భీ
కరముగ ధూమకేతువులు కన్నమసీమ ఫలించు గొంతయ
చ్చరువుగ మాళవేంద్రుడు గ్రసించునెన్ మరి రెట్టడిమ్మహిన్. 111

సీ. రవిదనూభవుడనో రాధ నుండిన చైత్ర
మున ధాన్యమగ్గువౌ జనులు చెలగ
నామీద దక్కునో నటమీద నెక్కునో
నామీద దరుగును సంత్యము ను
ధూమకేతువు దోచు దుస్తరంబుగ మహా
డామడామరములు సంభవించు

వేంకటభూభర్త పోంకంబు జెడిపోవు
తగుపాటివాన సస్యముఫలంబు

తే. గలుగు దక్షిణమెక్కిన గలుగుచుండు
సమధిక వ్యాధిసంఘంబు సంభవించు
దప్ప దనియెను సకలవిద్యాప్రవీణ
తాధురీణుండు రెట్టకందర్పుఁడిలను. 112

ఉ. వారక జ్యేష్ఠయందు శని వర్తిల్లు చుండగ బంటలుండగన్
ధారుణి తగ్గు వ్యాధులగు తల్పగ నర్మదసస్యముల్ జనా
ధారముదా ఫలించు మఱి దక్కినభూములు నేటికాల్వలన్
బైరులు లెస్సయౌనని యె ప్రాజ్ఞుడు రెట్టగువిశ్మయంబుగన్. 113

మ. శని మూలవర్షమునం జరించినను సస్యంబుల్ ఫలించున్ జని
చును గోదావరిదక్షిణోర్వీని రుజా స్తోమంబు తద్దేశరా
జనిలో శత్రులచేత నొచ్చుధనధాన్యస్ఫూర్తిమించుంగదున్
వెనుకం బెట్టిన బైరుపండదనియెన్ రెట్టండుప్రాగల్భ్యతన్. 114

మ. దలతారన్ రవిసూనుడుండినను వర్షంబుల్ విజృంభించు రా
జిలు సస్యంబులు ధాన్య మగ్గువ యగున్, శ్రీశైలపర్యంతసీ
మలసన్ వ్యాధులు మిక్కిలౌ పనులసన్ మత్స్యాధిపశ్రేణికిం
గలుగుంబో నదిగార్గ్యసూక్తమనెలో కజ్జుండు రెట్టండిలన్. 115

చ. ఇనజుడు వైశ్యతార జని యుంచిన ధాన్యములెల్ల తగ్గిపో
వును వెలిపైరులుం జెడును యుద్ధము గల్గును చెర్వులెల్ల నిం
డును వరిపంట గల్గును గదున్ వెలనాటివిభుండు నొచ్చు నం
తన మహిబోయ లేలుదురు తెప్ప దనెం గిరిరెట్ట డెందయున్. 116

చ. నలినహితాత్మజుండు శ్రవణంబున నుండిన మార్పునాటిలో
కొలదిగ గల్గువృష్టి మఱి కొంచెము పంటలు బోయలావడిన్

దలకుచు నుండ దద్ధరణి లెక్కఁగ భూములయందువాన వె
గ్గల మగు పైరులెల్ల నధికంబుగ మించును వేంకటాధిపా. 117

చ. ఒనరగ ధనిష్టతార శని యుండిన వానలు గల్గు గౌతమీ
దినకరకన్యకాతటప్రదేశము పైరు ఫలించు నగు వై
తనరును ధాన్యమంతె బెడిదంబుగ బుట్టెను ధూమకేతు
వెందును దవసంబు తగునెను గ్రోవలనెంగవి రెట్టఁడింపునన్. 118

సీ. శతతారకను శనైశ్చరుఁడు చరించిన
గార్తిక మాదిగం గల్గువాన
పాంచాలదేశాధిపతులు వధూటులు
వహ్నిలోబడుదుర వారితముగ
నాదేశమునుండి యటుగాంచిపర్యంత
మును మారిచేనొచ్చు జనభయంబు
గౌతమి కర్మత గంగయు నాదిగ
దక్షిణదేశంబు దనుక పంట

తే. గలుగుదక్కిణసీమల గల్గువాన
కొంచముగ బంట వాటిల్లు గుంజరములు
ఘోటకమ్ములు మఱియును గువలయమును
ననియె రెట్టఁడు సకల విధ్యాపిదుండు. 119

సీ. రవితనూజుండు పూర్వాభాద్ర నుండిన
వనగౌతములందు వానకురియు
మొదవులు లెస్సఁగా బిదుకును నోప్రొద్దు
ఘనముగ బంటలు గల్గియుండు
గంగమహానిమ్న గాతటంబుననుండి
దక్షిణదేశంబు దనుక పైరు

లధిక ఫలంబుచే నలరారుచును సమస్త
పృథ్వీతలంబు సుభిక్ష మగును

తే. మగధపాంచాల దేశభూ మండలేంద్ర
సూనువితతికి నెంతయు హానిపుట్టు
నరసి చూడంగ నది నిర్ణయంబు మిగుల
ననియె రెట్టఁడు సకల విద్యావిదుండు. 120

గీ. అర్కసుతుఁ డుత్తరాభాద్ర యందు మెలఁగ
గలుగు వానలు పంటలు గలుగుచుండు
దక్షిణస్థలి మధుర రాజ్యాం బడంగు
ననియె రెట్టడు సకల విద్యావిదుండు 121

క. జలజాప్తసుతుఁడు రేవతి
నలరిన నంటలు స్వల్ప మాశ్వీజమునం
గలుగును మఱిగాశీక్షితి
తలనాయకు డనియె రెట్టధన్యుఁడు వేడన్ 122

చ. తలపగ జక్రకోటివసు ధాతలమెల్ల సుభిక్ష మాశుభం
బలరును దేవగేహములు పూజలు బొల్చును మేలుజెందు న
క్కలికలుషంబు వాయునధికం బగు నుత్తర దేశస్యముల్
ఫలమున మించు వేషమున భానుజుఁ డుండిన వేంకటాధిపా. 123

గీ. సౌరి వృషభస్థితుండైన ఘోరబాధ
చిచ్చులును గల్గి వెలనాటి సీమ జెడును
తరుగు బొన్నలు వ్యథ గల్గు ధరణిప్రజకు
ననియె రెట్టఁడు సకర విద్యావిదుండు. 124

క. ఇనజుడు మిథునమునకు వ
చ్చిన గంగా ప్రాంతధరణి శ్రీగిరి కడకా

సని జెపు సగ్గజపతి సీ
మను బోయలు జిత్తురనియె మన రెట్టఁడిలన్. 125

సీ. కర్కటకరాశి శని యున్న గాంచి గాత
సుగా తెగ [illegible] సెబు[illegible] మునల జేమను
నేలన కోపసుంధరా విభుడు నొచ్చు
[illegible] గా ధాన్యమున రెట్ట కెలఘుమతిని. 126

క. తరిరిజ[illegible] సింహ మందిన
[illegible] హయసరిపరులతో దిగంతప్రాంతా
బరయ నలపాండ్య దేశం
బరుదుగ జెడు ననియె రెట్ట ఘటితులప్రౌఢిన్. 127

గీ. సవిత్రుతనయుడు కన్యను సమతనుండ
పరుఃశిధ్యానంబు సల్పమా ననుధయాదు
సశ్వగోదోషచయములు గణగిపోవు
సకలదేశంబులందును సమరమగును. 128

క. తులయందు సౌరి యుండిన
నిలపై వర్షించు ఘనము వెలయుదురు జనుల్
వలువలు నగ్గన యగురా
జులగున్ సంగరము లగును ఖలులు కెలంగన్. 129

క. ఘన మైనరాజు చచ్చును
వనుసమవర్షములు గురియు నఖలధరిత్రిన్
ఇనువగుడామర మొనగును
ననితనయుడు వృశ్చికమున కేటిగినాటన్. 130

క. ధనురాశిని శని యుండిన
ఘనయము తామంబు డామరంబును జగతిన్
పెనువగు యుద్ధంబులు ధర
ననవరతము పై పెరుగు నలపనులు చెడున్. 131

గీ. మకరమున శనియుండగ మహాని తూర్పు
నాటిలో రాజు జచ్చును నాశుభోయు
లేలుదురు నేల పెక్కండ్రు పలు సమృద్ధి
యగును పరిపైరు లన రెట్టం డవనినాథ. 132

గీ. కుంభమున శనియుండగ కుంభినికిని
వానఘనమగు పంటలు నలయునట్లు
మించు బెడదంబుగా ధూను మొసగు కేతు
వనియె రెట్టండు భూజను లభినుతింప. 133

క. మీనంబున శనియుండిన
వానలు పైరులును జెడును వసుమతిమీదన్
నానాదేశములందును
భూనాథులు సంగరమున బొలియుదు రెపుడున్. 134

భుజంగప్రయాతము

మారాటాంగవంగాంధ్ర మత్స్యత్రిగర్తా
ధిరాష్ట్రేశసంస్తుత్య తేజోయశస్సు
స్థిరైశ్వర్య కొండ్రాజ తిమ్మక్షమాభృ
ద్వరేణ్యా స్ఫురద్గర్భ వారాశిచంద్రా. 135

మాలిని. శ్రీమదహోబలనాథపదాంబుజ సేవనతత్పర భవ్యమతీ
రామదిలీపయయాతిభగీరథ దంతిముఖాధిపనిత్యధృతీ
హేమమధీనసుధాధిపతాడిసు హృష్టమహీవిబుధప్రతతీ
ధీనుధురోక్తి విశేషవిశారద ధీరకవిప్రభులబ్ధకృతీ.

గద్య. ఇది శ్రీ మందోటిమిట్ట రఘువీరకృపాలబ్ధసార సారస్వత
ధుర్యాయ్యల రాజవంశ సంభవాయ్యలాఖ్య భాస్కరాఖ్య
కవిద్వయ ప్రణీతంబగు రెట్టమత కావ్యంబునందు
చతుర్థాశ్వాసము

శ్రీ ర స్తు

శ్రీ కృష్ణ పరబ్రహ్మణే నమః

రెట్టమత శాస్త్రము

పంచమాశ్వాసము

క. శ్రీసత్యాహాంబిలసగ. రీసరి కేసరిపదాబ్జభృంగసవినయా
సూనమహీఘనయవి, ద్యానిధి కొండ్రాజ వేంకటాద్రినరేంద్రా.

గురుచారఫలం

ఉత్సాహ. గురుడు మేషరాశి నున్న గురియు వాన పంటలుం
బరగు కొలుదు ధనముమించు భాసురముగ భువిని భూ
సురులు క్రతువిధానపరత సొంపుమీరి యుండు భా
స్కరప్రతాప తిమ్మశౌరిసరసవేంకటాధిపా. 2

గీ. వృషభరాశిని గురుడున్న వృజినమొదవు
శిశువులకు నావులకు బైరు చేటుగలుగు
పరగు రుజ ధర ప్రజలకు పంటలేదు
వ్యర్థమానని రెట్టన కవివరుండు. 3

క. సురగురుండు మిథునరాశిం
జరియించిన ధరణిపతులు శత్రులచేతం
దురమున గూలుదు రనియెను
సరసులు మెచ్చంగ రెట్ట సత్కవి వేడ్కన్. 4

గీ. గురుడు కటకము జేరిన కొద్దివాన
చెఱుకు మఱియును ఫలియించు సిద్ధముగను
గోవు లెల్లను బిడుకును రుజల నొత్తు
రనియె రెట్టడు సకల విద్యావిదుండు. 5

క. శతభిష సచివుఁడు సింహము
గతుఁడైనం గలహమౌ జగతినాథులకున్
క్షితిస్వల్పవృష్టియగు జన
తతి కడునొచ్చునని రెట్ట ధన్యుఁడు వేడ్కన్. 6

గీ. కన్యరాశిని గురుఁడున్న సన్నిధాన్య
ములును విత్తిన ఫలియించు మొదవు బెతుకు
ప్రజలు సిద్ధర్మములచేత ప్రమద మొసగ
విడువకుందురు కొండ్రాజ వేంకటేంద్ర. 7

క. తుల గురుఁ డున్నను గలుగును
తొలి వానలు పండ గొలుచు తుది పాతరలన్
సలిలము గలుగును ప్రజలు స
కలముదమున వేడ్కనుంద్రు కవిజనవంద్యా. 8

సీ. గురుఁడు వృశ్చికరాశి జరియింపఁ బంటలు
గొంచెమౌ కడువాన గురియు మరియు
ధనువుననుండిన దరుగును నువ్వులు
ప్రత్తియు పెసరయుఁ బ్రబలు మిగుల
వృష్టియుఁ గురియును వెలిపైరు లెస్సగ
ఫలియించు భువియందు మకరరాశి
నున్న వానలుగల్గు నుజ్వాలంబుగ నన్ని
పైరులు లెస్సలౌ ధారణలును

గీ. గురుఁడు కుంభముఁ జేరినఁ గురియు వాన
నిండు ఛేఋవులు వెలయును దండిపంట
మీనముననున్న వెలిపైరు మెఱయు నల్ప
వృష్టి యానని రెట్టఁడు విమలయశుఁడు. 9

సీ. కలసి స్వాతి కృత్తికను రోహిణుల నుద
యమునొందు నది కార్తికాబ్దమునఁగ
బరగుతత్ఫల మస్త్రభయ ప్రమాద బాధలు
నరులకౌ హాని భూనాథులకును
రుజలుగల్గును మఖేరూఢిగా సౌహార్ద్ర
లందుదయించిన నదియె మార్గ
శీర్షాబ్దమనఁదగు క్షితితలంబున వాన
లును లేవు మృగకులు మిక్కుత తెలుక

గీ. పక్షి గుమిగూడి చెఱుచును పైరులెల్ల
పూసిభూపాలకుల కాప్తులైన జనులు
శత్రుభావంబుచే చాల సంచరింతు
రనియె రెట్టఁడు సకలవిద్యానిధుండు. 10

సీ. నరుసతోడుత పునర్వసు పుష్య మాశ్లేష
యందుల గురుఁ డుదయంబునొంద
పౌషాబ్దమంద్రు తత్ఫలము ప్రజల్దయ
గలిగియుందురు మార్గంబునడచు
నొగి సుఖ పుబ్బల నుదయింప మాఘాబ్ద
మున మించుతత్ఫలం బఖిలజనులు
సురపితృభక్తి తత్పరులౌదు రుత్తర
హస్తలయం దుదయంబునొంద

గీ. ఫాల్గునాఖ్యాబ్దమగును తత్ఫలము రాజ
బాధలు ఘటిల్లు ధారుణి భాగమునందు
పారనిధిశౌర్యభానుజ వంశతిలక.
వినుముకొండ్రాజతిమ్మయ వేంకటేంద్ర 11

సీ. వనరచిత్త స్వాతులను గురు డుదయంబు
నందిన నదియె చైత్రాబ్దమునఁగ

వెలయు తత్ఫలము వానలు మధ్యమంబును
పంట ధారణలు నల్పంబు దరఁప
విప్రులాతిగ వర్ణవృత్తిమానసును శిలా
వృత్తులు మాఱి విశాఖానురాధ
లందుదయించిన నదియె వైశాఖాబ్ద
మన ధరలోనఁ బ్రఖ్యాతమయ్యె

గీ. తత్ఫల మశేషభూసురోత్తములు రాజ
వరుల నత్యంతప్రముదిత స్వాంతులగుదు
రధికముగ సస్యతిఫల బగును సంద్రు
వినుము కొండ్రాజతిమ్మయ వేంకటేంద్ర. 12

సీ. తలప మూల జ్యేష్ట తారల గురుఁ డుద
యంబు నొందినను జ్యేష్టాబ్ద మనఁగ
వెలయుఁ దత్ఫలముఁ బైరులకు నొప్పదు పాడి
గను వ్యర్థముగఁ బొల్లుగలుగుఁజాల
నలువొంద మఱియుఁ బూర్వాషాఢ నలయుత్త
రాషాఢయం దుదయంబువొంద
నదియె యాషాఢాబ్ద మన బ్రసిద్ధివహించు
ధరలోనఁ బ్రజపీడ తత్ఫలంబు

గీ. లేవు వానలు పైరు ఫలింపదుకుం
గ్రామములకు సమస్తభూతములకును
భయముపాటిల్లు మనమున బ్రతిదినంబు
ననియె రెట్టడు సకలవిద్యానిధుండు. 13

గీ. సరవి శ్రవణ ధనిష్టల శతభిషమున
దేవగురుఁ డుదయించిన దేశమునకు

శ్రావణాబ్దమున నగసస్యము ఫలించు,
కలవు బహుబాధలని రెట్టకవివరుండు. 14

సీ. వసరఁ బూర్వాభాద్ర నుత్తరాభాద్రను
రేవతియందును దేవమంత్రి
దుదయంబునొందిన నదియె భాద్రపదాబ్ద
మననొప్పుఁ దత్ఫలం బత్ఫలం బఖిలసస్య
ఫలసమృద్ధి ఘటిల్లు బలిచక్రవర్తి యో
లెడువాఁటివలెఁ బ్రజ లెస్సయగును
మరునశ్వభరణులం దుదయంబు నొందిన
నాశ్వజాబ్దమునను నలరు జగతి

గీ. తత్ఫలము వానపంటలుఁ దనరు మిగులఁ
బ్రజలకును రాజకోటికి భయము గలుగు
క్షోణిచలము సుభిక్షమె సొంపుగాంచు
వినుము కొండ్రాజ తిమ్మయ వేంకటేంద్ర. 15

సీ. ఒక్కయేట రెండు తారకలను గురుఁ డున్నఁ
గడు నుత్తమము తారకంబు నొకట
నరయంగ మధ్యమం బట తారకత్రయం
బున నున్న యధమమ్ము భూతలమున
గురుఁ డొకయేఁటిలోఁ బరువడి రోహిణి
ప్రభృతిగా తారకత్రయము నడువ
నాషాఢమాసంబునందు శ్రావణములఁ
బ్రజలకు వాటిల్లు భయముచాల

గీ. మఱియు నొకయేట నాశ్లేష మఖ గురుడు
సంచరించిన నందందు జనులకెల్ల

గలుగు నానెల మొగలుగా ఘనశుభములు
వినుము కొండ్రాజతిమ్మయ వేంకటేంద్ర. 16

సీ, వలనొంద నక్షత్రక్రమము జరియించు
చునునుండె దేవగురుండు ప్రీతి
నాదినక్షత్రమునందు బాపగ్రహ
సహితుడై యుండిన జ్వాలనభయము
కలుగు ద్వితీయనక్షత్రంబునందు పా
పగ్రహసహితుడౌ పవనభయము
గలుగు దృతీయనక్షత్రంబునందు బా
పగ్రహయుతుడైన ప్రకటభయము

గీ. గలుగు క్షుద్భయ మిట్లు నక్షత్రములను
మూల బాపగ్రహంబులు మొనసియున్న
నఖిలఫలమును జేరు రత్నాకరోక్తి
యీ మతంబున రెట్టడీ భూమియందు. 17

సీ. పదినెల లోకరాశి త్రిదశగురుండున్న
వత్సరమున్న విశ్వాత్సరమన
భాసిల్లునందుకు ఫలములు వానలు
పంటలు తటిపాటి పదియొకండు
నెల లొకరాశిని నెలకొన్న నది గురు
వత్సరంబన నిడా వత్సరమున
దగునందుకు ఫలంబు మిగుల ప్రమోదంబు
ప్రజల కెల్లను గల్గు బదియురెండు

గీ. నెలలు మఱియొకరాశిని మెలగ లగ్న
వత్సరంబునుబైన సంవత్సరముకు

ఖ్యాతి నలరారెనిది యిందు కరయఫలము
మధ్యమంబైన రెడ్లకు మహితమతిని. 18

సీ. పదమూడు నెలల నీవృత్తి నొకరాశిని
వర్తిల్ల నది దైవ వత్సరమన
పరివత్సరంబన భాసిలునందుకు
ఫలము సమ్మద మొర్వి గల్గియుండు
పొలుపొంద పదినాల్గునెల లొకరాశిలో
వర్తింప నదియు సంవత్సరమన
మఱియు బ్రజావత్సరంబన మించును
సకలదేశముల నందుకు ఫలంబు

గీ. వైభవంబులు సంతత శోభనములు
గలిగి జనులెల్ల సంతసం బలరనుండ్రు
లలితచారిత్ర కొండ్రాజు కులపవిత్ర
ఘనకృపాసాంద్ర వేంకటక్షోణితేంద్ర. 19

కాలమానస్థితి

ఆ. పరగ చైత్రశుద్ధ పాడ్యమి యుగయూన
స్వరమునందు పృథివి జనసమీర
తత్వములను గన్న ధరణిలో నాయుబ్ధ
మనగ కాలమనియె ఫణిశుతేంద్ర. 20

క. గగనంబు పావకములై
తగియున్నను తాపమనుచు దలతురు భువిలో
నగణిత దుష్కాలంబన
దగును సుషుమ్నమునగన్న తఱుగవర్యా. 21

క. క్షితి రవి మేషస్థితుడై
కతడు ధనంజయసమీరగగనము లై నగ శ్రీ
నది మహ్యాళము జగుచును
నాశికం బోషింపబడెను సుహాసినియుడురా. 22

సీ. తెలకపూ న్నా రేగ్పు బలువుగా గాయంగ
వెండి బంగారంబు పండి నెగడు
పాలలు చింతలు చాలగా కరివేము
గాయ పైరులుమించు ఘనముగాను
కపురంపుటనటులు కాపు గాన్పించిన
కలుపుధాన్యము మించి నగు ధరిత్రి
ములు మోదుగలుగాయ బలసి కొఱ్ఱ ఫలించు
రావిగాయ జనుము ప్రత్తి ప్రబలు

ఆ. దలప కుసుమ యవడవి తంగేడు రేలయు
ననుము బూరుగోని మానుజాలు గాను
క్షేమకరమంటచు జెప్పెను గసుప్రేసు
నన్ను గరుణ నేలు నాగరాజ. 23

క. పమ్ములు చంద్రాడు గాంచిన
సమ్మహా పైరులు ఫలించు నేమైనను నా
గ్గమ్ములు లేక పమ్ములు
సమ్మదమందుదు రటంచు జెలు నహీంద్రా. 24

ఆ. మత్తిరొద్ది యిప్ప మారేడు నేరేడు
మొంతి గోధుమయును వినుము మొదలు
నడివిచెట్టు దాయ నల్పపంటను జెప్పె
జాడుమయ్య కరుణ సుబ్బరాయ. 25

ఆ. జీడి క్షీమిచెట్లు జెలగుచు గాయుఁగ
గడ్డ్ సంబు వాన కడవయగుచు
బిళ్ళుగాయ నగ్నిభీతి సిద్ధంబని
పలుకరించెనయ్య పన్న గేంద్ర. 26

క. వెలగలు గాయగ గాలియు
నిల బుడమలుగాయ బ్రజలు కలహంబులు బ
చ్చలగాయ మినుల భయములు
గలిగుండునటంచు బలికెఁ గద్రువపుత్రా. 27

క. మోదుగ శాయను గింజలు
పాదుక మూడున్న వర్ష ఫలకాలమునన్
ప్రోదిగవర్షించునసే
వాదము యంగవచ్చు లోకశరణ్యా. 28

గీ. మెదట గింజయున్న మొదలనార్ద్రాది
కార్తెలయందందు గలదువృష్టి
మధ్యగింజయున్న మధ్యకార్తులలోన
వర్షమున్నది యనవచ్చు నధిప. 29

క. కడను గింజయున్న వడిస్వాతి మొదలైదు
కార్తెంందు వృష్టిగలదు తబక
మైన కొద్దివర్షమైన గల్గునటంచు
జెప్పె శ్రీగురుండు సర్వరాజు.

అర్ఘ విషయము

సీ. అర్ఘనదానంబు నార్యాభవులు మెచ్చ
దెలియజేయుదునిందు దేటఁపడఁగ
మెఱుము గాలియు వాన యుఱు మింద్రధనువాది
ధాతువుల్ బరివేష భూతలమున

నలుపు రేఖలు చాల బలుపుగా నమవాస్య
నను గానుపింప నందునను చైత్ర
మాసంబులోఁ గాంచ మహిలోన పంటలు
చాలగా పండు వైశాఖమైన

ఆ. లవణమ్మాదిరసము లరయంగఁ గొలఁచెడి
వస్తుధలలు హెచ్చి వసుధ నాఱు
నెలలవఱకు నమ్మ నలమీఁద ననిజెప్పి
నిండుసుఖ మొసంగు కుండలేంద్ర. 31

క. దనరగ జ్యేష్ఠంబుగఁ గన
ధనధాన్యసమృద్ధి గల్గు ధర నాషాఢం
బుల తేనె నూనె కరమున
వినియెద రని బల్కెనయ్య విషధరచంద్రా. 32

ఆ. శ్రావణమున గాంచ జనులు లోహంబుల
గూర్చు నైదు నెలలకును నినుమడి
లాభ మనుచుఁ జెప్ప లాక్షణికులు మెచ్చ
వ్యాళరాజచంద్ర పరమకరుణ. 33

క. జొన్నలు మఱి లోహములన్
గొన్న ధర ల్మూఁడు నెలలకును నిబ్బడియా
నెన్నఁగ భాద్రపదంబున
కన్నను విను ధరణిలోన పన్నగముఖ్యా. 34

సీ. ఆశ్వీజమాసమం దైన నూలు ప్రియంబు
నొక నెల గడువఁగా బ్రకటపడును
కార్తీకమునఁ గాంచ కందమూలాదులు
మూఁడు నెలల కమ్మ ముబ్బడిగాను

మార్గశీర్షంబున మంచిముత్యప్రవాళ
మంబరగలు గాలు నెలలనియె
ధాన్యలోహాకరంబు దగులు రెన్నెలల
పౌష్యంబునను గన్న పట్టమనియె
ఆ-వె. మాఘమునను గన్న మహీరస సముదాయ
మమ్మ నాలు నెలల కిమ్మడిగను
ఇట్టుల నర్తమరయ నీలోన వేలని
దెలిపె గురువరుండు చిలువలదొాత. 35

ఆ. తనర ఫాల్గుణమున ధాన్యవిశేషంబు
నయము లేక నమ్మ నాల్గునెలలు
కావ లనుచుఁ బలికె భూవలయంబున
పరమ స్వప్రకాశ పన్నగేంద్ర. 36

క. అయ్యమపస శుభమిచ్చెడి
యయ్యాలు గూడినను మేలు సందును జగమం
దయ్యెడ వాపుల నుండిన
నియ్యవి వ్యత్యస్తమనె ఫణీశ్వర ఘనతన్. 37

క. రవిరాసులఁ జేరెడుతఱి
భువిలో పై జెప్ప చిహ్నములు గనబడినన్
దవులు ఫలంబులు నిటులే
కవి విఫలం బౌను జూడ కరుణాభరణా 38

మే ఘ వి ష య ము

క. తరులవలె మేఘ మున్నను
విరివిగ తళుకెచ్చి తెల్ల విధముగఁ నున్నన్
ధర వర్ష ప్రద మగు నని
గురుతరముగఁ బల్కెనయ్య క్రూరవిదారా. 39

సీ. మఱియు మేఘముజూడ మంచంబు వలె నొప్పు
కుంభంబు రీతి సింగంబు కరణి
సామరంబులతీరు చంద్రబింబము సొంపు
గోపురంబులు వెండి కొండలగతి
కొలనులు చెఱువులు గొడుగులు మకరముల్
దేవవిమానముల్ దీటుగాను
శృంగార వనములు చెలువమౌ కత్తుల
విధము శంఖచయంబు వృషభములుగ

గీ. గడిమి రాక్షసాళి గతిఁ గానుపించిన
వర్షమునకు హేతు వగుచునుండు
గానఁ దెలియు మిటుల కడుప్రేమ ననిపల్కె
సుఖ మొసంగుమయ్య సుబ్బరాయ. 40

సీ. అరుణమేఘంబునం దల్పమౌ వానయు
మేఘంబు గిరులందు మేయుచున్న
మెఱుపు గాన్పించిన ధరను వాయవ్యమం
దీశాన్యమందున దిటవు గల్గు
మెఱుపుతోఁ గూడియు మఱి భానుఁ డుండఁగ
పూర్వపశ్చిమదిశల్ పూర్తిమీఱ
మెఱుపు గలిగిన హోమ మేఘంబుగానున్నఁ
దటతరుగతి మబ్బు పరగ దానిఁ

ఆ-వె. గాంచ దానిపైనఁ గాంచనవర్ణమై
మేఘమున్న వర్ష శ్లాఘనీయ
మైన హేతు వనుచు దైవంబుగాఁ బల్కె
సుఖ మొసంగుమయ్య సుబ్బరాయ. 41

ఉఱుము విషయము

ఆ. బండిబారువిధము దండిబందులురొప్పు
కరణి ఘుంటరథము ఖలములధ్వని
గాను నుఱిమెనేని గాన శూన్యంబని
పలికె గురువరుండు పవనభక్షు. 42

మెఱుము విషయము

సీ. వహ్ని ప్రత్యేకమై వడిమీఱి మెఱసిన
వాయువు ప్రబలును సాన యెసఁగ
ఎఱుపుగా మెఱువంక వర్షంబు దనరారు
కలహాము లొకగూడఁ గలవుమిగుల
విరువున నాత్మ్రద వరుపుగాఁ దోఁచిన
వర్షంబు మించు నీ వసుధలోన
దిరిసెన ములకపూ తెఱుఁగున రాకేంద్రు
విధము మెర్వఁగ వాన విస్తరించు
ఆ. బొంగుతప్పుడు భసిత పోలిక మెఱసిన
వెనుకజిక్కు వర్ష మనువుపడును
ఇట్లు దెలియుఁ డనుచు నిలలోన వినఁజెప్పెఁ
జూడమయ్య కరుణ సుబ్బరాయ. 43

ఆ. నైరృత్యయమసమీర దహనదిశల్ మించు
మించ వాన లేద టంచుమిగుల
దిక్కులైన, గురియు నుక్కళంబుగ నని
పలుకఁబడియెనయ్య పన్నగేంద్ర. 44

క. ఇల కపిలవర్షమున చం
చలదగపవనంబు మించు సంతతంబు సమ

త్త్యాల కొప్పు తెల్పువర్ణము
గలుగఁగ ననె సుబ్బరాయు కారుణ్యనిధీ. 45

క. మిక్కిలి యెఱుపగు మెఱుపున
కక్కసమగు నెండ గాయు కనకపువర్ణం
బెక్కుగ వృష్టిప్రదమగు
గ్రక్కున నాపట్టుననియె కరుణాభరణా. 46

ఇంద్రధనుర్విషయము

సీ. వానకాలమున సమానంతనే
తిమిరంబు బర్వెడి సమయమందు
చక్రచాపము వచ్చి ఛాయతో వాయువు
దిశఁ గానుపింపఁ హా దశనుశీత
భానుమండలమునఁ బ్రభ గానుపించిన
మనుజుల కతిహాని మహినిగల్గు
పసపుగానున్నను బాధ సంప్రాప్తించు
తిక్కకలఁగు భూమి తెలుపుమించ

గీ. పసపురంగు, యాకు పచ్చవై ఖరి తెల్పు
నెఱుపువన్నె లమరి యింద్రధనువు
గాంచ మైలునటులఁ గాన్పింప మేలని
తెలుపఁ దొడఁగె నయ్య దివ్యచరిత. 47

క. నిశియందున హరిచాపము
రసికతతో నెట్టిదిశకు రాజిల్లునో యా
దిశఁ గల దేశజగంబుల
కశుభ మ్మని తెల్పె భువిని కద్రువపుత్రా. 48

ఆ. పగలు వాన గురియ బరమించు గాన్పింప
మధువువిల్లు పశ్చిమమునుండి
దక్షిణమునఁ బ్రాల ధరను సుభిక్షంబు
గలుగఁ జేయు ననియె కలుకభంగ. 49

పరివేషవిషయము

సీ. సూర్యచంద్రుల బరివేషమును జెప్పఁ
దలఁతు శంకరుకృప గలుగఁగాను
పసిఁడిపన్నెయుమూఁడు బలుపుసర్వకాల
మును నొప్పు వృష్టి యింపుగను గురియు
వృష్టి వర్షాకాల మాపరివేషము
లేకయున్నను వాన లేదు నిజము
తొలిజాము శశాంక జలజాప్తులకు పరి
వేషముల్ గల్గ నా వేళలందు

ఆ. మేఘగణము గ్రమ్మ మెండువానలు గల్గు
మఱియు రెండుమూఁడు పరిధు లెలమి
వర్షగతిని గలుగ వానకు బలమని
ముచ్చటించెనయ్య భుజగవర్య. 50

సీ. వాన లేకున్నను వసువాధిపుల్నొత్తు
రరయ నా చుక్కల రాజునకును
పరిధు లంటెడువేళ సురగురుఁ డందున్న
ద్విజులకుఁ గాదు దైతేయగురుఁడు
వసియింప వర్షించు వసుమతి తనయుండు
దనరార జగడముల్ ధరణిగల్గు

బుధుడున్న నర్భక పుంజహానియు భూమి
పతులు నొత్తురు సూర్య సుతుఁడు నున్న

ఆ. పరగ చంద్రునకును పరివేష మరణమై
యుండ నందు గురుఁడు నుర్విసుతుఁడు
శౌరియున్నఁ బ్రజకు సంకటం బొనగూడు
ననుచుఁ దెల్పఁబడియె నాదిశేష. 51

ఆ. చంద్రుఁ డస్తమించు సమయమున దిక్కులున్న
నృపులు నొత్తురనుచు సెప్పిరాజ
దెలిసి చెప్పవలయు ధీమంతులనిపల్కె
సుఖ మొసంగుమయ్య బుబ్బరాయ. 52

నిత్య నక్షత్రమును చూచుట

క. చను నెలను ద్విగుణించుచు
వెనుకటిదినములను గల్పి వేగిరమున య
శ్వినినుంచి యెంచ తారను
గననగునని బలుకఁబడియె కల్మషహరణా. 53

సుదర్భిక్షవిషయములు–సంవత్సర ఫలములు

ప్రభవ, విభవ, శుక్ల సంవత్సరముల ఫలము

సీ. ప్రభవాబ్దమున భువి పంటలు తగుపాటి
ప్రజలు వైభవములఁ బ్రబలియుంద్రు
కొఱ్ఱి రాగియు మినుకొదువలేక ఫలించు
వర్షంబు మధ్యంబు వసుధయందు
విభవాబ్దమున మఱి వృష్టియు కొలఁదిగా
వెలిపైరు ఫలియించుఁ బితుకు పనులు

నింటింట శుభములు వెలఁగు నిశ్చయమిది
వినుము లెస్సగు కడు లేదా లెసఁగు?

గీ. శుక్లవత్సరముల భూమి శుభము ముదము
గలిగి సుఖలీల వర్థిల్లు ఘనతరముగ
వాన గురియును బ్రజల కవ్వారిగాఁగఁ
గలుగు శుభములు సన రెట్ట కపినరుండు. 54

ప్రమోదూత సంవత్సర ఫలము

క. వరి చెఱకు కందమూలము
లరుదుగ ఫలియించుఁ బ్రజకు హర్షం బొదవుఁ
దొరలకు బ్రమోద సంవ
త్సరముగ వేంకటనృపాల ధర్మవిశాలా. 55

ప్రజోత్పత్తి సంవత్సర ఫలము

గీ. వసుధ వినుము ప్రజోత్పత్తి వత్సరమున
పదునుమాత్రము వానలు ప్రజలు ముదము
సన్నధాన్యము ఫలియించు జనన మొందు
పశుమృగాదులు వేంకట పార్థివేంద్ర. 56

అంగీరస, శ్రీముఖ, భావ, యువ సంవత్సరముల ఫలము

సీ. అంగిరసాబ్దమునందు ధాన్యము లెల్ల
ఫలియించు శ్రీముఖాబ్దంబునందు
పైరువానయు తగు పాటిధాన్యము గొని
దాచగావలె బ్రీతి దఱుచు బ్రజకు
భావాబ్దమున ధరాధవు డుదయించిన
ధూమకేతువు బుట్టు దొలగువాన
భయము పడుచుండ్రు భూప్రజలెల్ల మఱియును
యువ వర్షమున రాజ నివహముసకు

గీ. వచ్చు నుబ్బవు దెవుళ్ళు వసుధలోన
కుతియుఁ గొంచెమువాన భీకరములైన
నగ్ని బాధలు వాటిల్లు నద్భుతముగ
ననియె రెట్టఁడు సకలవిద్యానిధానుఁడు 57

ధాతుసంపత్సర ఫలము

క. అలధాతువత్సరంబున
గలుగు మనోభయము ప్రజలకు ఘనవర్షంబుల్
గురియును పంటలు నధికము
వెలయును ధాన్యంబు మిగుల వేంకటనృపతీ. 58

ఈశ్వర, బహుధాన్య, ప్రమాదిసంవత్సరముల ఫలము

సీ. వసుధలో నీశ్వర వత్సరంబున ప్రజల్
ధనికు లౌదురు సస్య తతి ఫలించు
ధాన్యంబు లోకయింత తరుగును బహుధాన్య
వత్సరంబున పంట స్వల్ప మరయు
కొంచమౌ వర్షంబు కొలుచు దాచఁగ వలె
ప్రజనొచ్చు రాచకార్యములచేత
నరుస ప్రమాది సంవత్సరంబున సన్న
ధాన్యముల్ ముదమునఁ సన్నవరియు

గీ. నుర్వి ఫలియించు నొక్కొక్క చోట జొన్న
పంటలచేఁ జాల శోభిలు పత్తియుప్పుఁ
గొనిన మీఁదట లాభంబు గలుగు నిజము
వినుము కొండ్రాజతిమ్మయ వేంకటేంద్ర. 59

విక్రమ సంవత్సర ఫలము

క. ఇలలో లెస్సగ పైరులు
ఫలియించినట్లె నుండు పంటలు స్వల్పం

బులు విక్రమాబ్దమునఁ గొన
వలె ధాన్యము వేంకటేంద్ర వైభవసాంద్రా. 60

విషు సంవత్సర ఫలము

గీ. కలహములు చోరబాధలు గల్గు భువిని
యందు నెరయఁగ భాగత్రయంబు పంట
లేక నొకపాలు ఫలియించు నిజముగాను
విషు వనెడు వత్సరమునందు వేంకటేంద్ర. 61

చిత్రభాను సంవత్సర ఫలము

క. ధర చిత్రభాను సంవ
త్సరమున పైరులు ఫలించు దవస మధికమా
సిరు లొదవును గర్నాటక
నరవరులకు వేంకటేంద్ర నయగుణసాంద్రా. 62

స్వభాను, తారణ, పార్థివ, వ్యయసంవత్సరముల ఫలము

సీ. జగతి స్వభానువర్షమున పైరు ఫలించు
ప్రాణులకెల్ల శుభంబు లొదవు
నగ్నిభీతి ఘటిల్లు నట తారణాబ్దంబు లొదవు
నందు పంటలు గల్గు నగ్గువౌను
కొలుచు నొత్తురు వతు ల్లోగణంబులు బిందు
పార్థివాబ్దంబున ప్రబలు వాన
పంట లగ్నిభయంబు ప్రభువుల కాపదల్
గలవు ప్రజలు ధర్మముల మనుదురు
గీ. పరఁగ వ్యయవత్సరంబునఁ బంటపండి
కొల్లబోవును క్షామంబు గుడులుజ్వరము
నేల తిరిగినయట్లుండు నెగడు భయము
నని యె రెట్టఁడు సకల విద్యావిదుండు. 63

సర్వజిత్తు, సర్వధారి, విరోధి వికృతి, ఖర వత్సరముల ఫలము

సీ. క్షితితలంబున సర్వజిద్వత్సరంబున
సకల ధాన్యములు లెస్సగ ఫలించు
ఘనరోగములచేత గ్రామవాసుల్ పొడగు
దగు సర్వధారి వత్సరమునందు
కలవు వానలు పంట లిల దొరల్ నొత్తురు
వరుస విరోధి వత్సరమునందు
వెలిపైరు చెడును సొంపలరు సజ్జనులకు
దుర్జనులకు హాని గూడెను వికృతి

గీ. వత్సరంబున పంటయు వృష్టికొద్ది
హర్షమందు జనంబు ఖరాబ్దమునను
పంటయును వాన తగుపాటి ప్రభలు క్షితి
విమలమతు లాదురనె రెట్ట సుకవి వరుఁడు. 64

నందన సంవత్సర ఫలము

క. నందన సంవత్సరమున
పొందుగ వర్షములు గురియు పొసఁగుచు పంటల్
డెందమున పసులు సంతతి
మందున నేప్రొద్దు వేంకటాధిప తిలకా. 65

విజయ సంవత్సర ఫలము

క. మినుములు గోధుమ జొన్నలు
నినుములు మఱి సన్నధాన్యమలరుఁ వానల్
పెనుపొందు ప్రజకు ముదముగు
విను విజయును వత్సరమున వేంకటనృపతీ. 68

జయ సంవత్సర ఫలము

గీ. జయము స్త్రీలును ఋషులును సతతసౌఖ్య
ప్రదమ మెసగగ నుందురు పంట గలదు
నృపులు కడుప్రసన్న హృదయులై చరియిత్రు
వెలయు ధారణయు నుతియింప వేంకటేంద్ర. 67

మన్మథ సంవత్సర ఫలము

క. అలమన్మథవత్సరమున
నెలకొను ప్రజలకును ముదము సిరారంభం
బులును వెల్పైరు లెస్సగ
ఫలియించును వేంకటాద్రి పార్థివతిలకా. 68

దుర్ముఖ సంవత్సర ఫలము

గీ. అగును దుర్ముఖవర్షంబు నందు వాజు
కలుగు వెల్పైరు లోకపాటి గా ఫలించు
నర్మదాతటినుండు మానవులు భంగ
మందుదురు చాల ననె రెట్ట డందముగను. 69

హేవిళంబి విళంబి వికారిసంవత్సరముల ఫలము

సీ. ధర హేవిళంబివత్సరమున సర్వవి
హీను లౌదురు జను ల్వేడ్క దొలగి
వేధగల్గును సస్య వితతి కెంతయు జాల
పశువులు మృగములు ప్రజలునొచ్చు
వరుస విళంబిసంవత్సరమున రాజ
బాధలు దగుపాటి వానగురియు
నవనీశ్వరులు మలి నాకృతుల్ దాల్తురు
పరదేశముల కేగు ప్రజలు మఱియు

గీ. తథ్యముగను వికారి వత్సరమునందు
పంట వానలుచెడి చాలప్రజలు నొచ్చు
చాలధాన్యము దాచగా వలెనరిష్ట
మనియె రెట్టడు సకలవిద్యాప్రదుండు. 70

శార్వరి సంవత్సర ఫలము

గీ. వరుస నెన్నంగ శార్వరి వత్సరమున
గ్రహణములు రెండువచ్చునా గ్రహము లరయ
నధికపువాన జలము సస్యంబు చెడును
జనులు చెడిపోదురసె రెట్టఘనుడు జగతి. 71

ప్లవ, శుభకృతు, శోభకృత్క్రోధి, విశ్వావసు, పరాభవ

సంవత్సరముల ఫలము

సీ. ప్లవవత్సరంబును పరిపాటివానయు
వెలిపైరు కొంచెము నృపతులెల్ల
గుపితులు నగుదురు గొనికొని చోరభ
యంబు భూజనులకు సొంపుగలదు
చన శుభకృతునామ సంవత్సరంబునం
దతులిత వర్షమవ్వాగిగురియు
సకలసస్యంబులు జాలక ఫలియించు
ప్రజలకు భయమగు బ్రాహ్మణులును
సజ్జనకర్మల జాలవర్తింతురు
వలనొప్పు శోభకృద్వత్సరమున

గీ. వసుధ క్రోధి విశ్వావసు వత్సరముల
నలపరాభవయబ్దంబు నందు సస్య
ధాన్యధనవృష్టి నిజజాతి ధర్మకుశల
విభవములు గల్గు ప్రజలకు వేంకటేంద్ర. 72

ప్లవంగ సంవత్సర ఫలము

చ. వసుధ ప్లవంగవత్సరము వానలు పంటలు లేవు మొండును
బ్బసపు దెవుళ్ళుహృద్వ్యధలు ప్రత్యహమున్ జగడంబునిందలుక్
మసలక తామదుర్ధనలు మానుగఁగల్గు ననెన్ నిజముగా
రసికుఁడు రెట్టధన్యుఁడు తిరంబుగ మేలని యార్యులెన్నగన్ 74

కీలకసంవత్సర ఫలము

గీ. కీలకాబ్దంబులో మిట్ట నేలలందు
నిడినపైరులు ఫలించు హెచ్చువాన
బడినిఁ జెడిపోవు నితరసస్యములు కఱవు
బుట్టు నిశ్చయముగ ననె రెట్టఘనుండు. 75

సౌమ్య సంవత్సర ఫలము

క. మానుగ సౌమ్యాబ్దంబున
వానలు పంటయును ధరయు వరుసగ మధ్యం
బౌ నరపతులకు ముదమగు
హాని కలుగ్ ప్రజకు పతికి ననె రెట్టఁడిలన్. 76

సాధారణ సంవత్సర ఫలము

గీ. అరయ సాధారణాబ్దంబు నందువాని
ననుము జొన్నలు మఱి కంది మినుము పెసలు
ఫలితమగు బాధ వాటిల్లు ప్రజయు నొచ్చు
నిలుచు నొకపాలనియె రెట్టఁ డలఘుమతిని. 77

విరోధికృత్తు సంవత్సర ఫలము

క. అరయగ విరోధికృద్వ
త్సరముగ జగడములు గలవు జనులకుఁ దమలో
దొరలు కలహింతు రెండును
కురియును వృష్టియనె రెట్ట కోవిదుఁడు మహిన్ 78

పరీధావి సంవత్సర ఫలము

ఆ. ప్రత్తియు నువ్వు నుప్పు ఫలియించు దక్కిన
పైర్లు చెడును కుజన బాధచేత
నలుగు మధ్యదేశములు పరీధావి వ
ర్షముననవియె రెట్టఁ డలఘుమతిని. 79

ప్రమాదీచ, ఆనంద, రాక్షస సంవత్సర ఫలము

సీ. చాలప్రమాదీచ సంవత్సరమున నీ
రారంభమగు పైరు లెసగు ఫలము
చెడును ధాన్యంబు చెలువంద నానంద
సంవత్సరంబున సకలధాన్య
తతులును ఫలియించు ధారణ లగునని
ప్రజలు సంతసమునఁ ధాన్యముల్
రాక్షససంవత్సరంబునఁ బ్రబలియుండ్రు
తరుగును రోగబాధిలునుగలిగి

గీ. నొగిలియుండుదు రందంద మిగులఁ జెలఁగి
ధేనువులు బిండు మఱి కడ వానగురియు
పంట లోకపాటిగలవు భాగమునను
వినుము కొండ్రాజబిమ్మయ వేంకటేంద్ర. 80

నల సంవత్సర ఫలము

క. నలవర్షంబున నృపబా
ధలచేతను కాఁపులకును వెతగల్గెపుడుఁ
కలవారియిండ్ల ధాన్యం
బుల చోరకు లపహరింతురనె రెట్టఁడిలన్, 81

పింగళ సంవత్సర ఫలము

క. వరుసం బింగళసంవ
త్సరమున వర్షములుగలవు జనులు ముదముగా
బరగుదురు సస్యవితతులు
విరివిగ ఫలియించునంద్రు వేంకటనృపతీ, 81

కాళయుక్తి సంవత్సర ఫలము

గీ. కాళయుక్తి వత్సరమునఁ గలుగు నరయ
మునుపువానలు కొంచెంబు వెనుకవృష్టి
పైరులకు నీతిబాధాక సాటివెలయు
వినుము కొండ్రాజతిమ్మయ్య వేంకటేంద్ర. 82

సిద్ధార్థి సంవత్సర ఫలము

గీ. రాజులకు పోరులోదవు వర్షంబుఁ గురియు
క్రూరజనులచే పంటలు కొల్లపోవు
వచ్చు క్షామంబు సిద్ధార్థి వత్సరమున
ననియె రెట్టఁడు సకలవిద్యావిదుండు. 83

రౌద్రసంవత్సర ఫలము

గీ. రౌద్రసంవత్సరమున వర్షంబు వచ్చు
నట్లయుండియు నెంతయు రాదువాన
సస్యతతియు ఫలించిన యిట్లన చెడు
ననియె రెట్టఁడు సకలవిద్యావిదుండు. 84

దుర్మతి సంవత్సర ఫలము

చ. కురియును వర్షముల్ మిగుల గొఱ్ఱియు రాగియు సజ్జలాదిగా
బరగినసన్ని ధాన్యముల పారముగాఁ దగు కందు లన్ములుల్
ధర నెరయన్ ఫలించు మఱి దక్కినసస్యఫలంబు లల్పమౌ
స్థిరయశ వేంకటేంద్ర యిది తెల్లము దుర్మతివత్సరంబునన్. 85

దుందుభి సంవత్సర ఫలము

క. ఇలదుందుభివర్షమున్
పలియించును వైరు ధరలు బహుళమగు ప్రజా
వళి ఖగమృగతతులును మఱి
విరసిల్లును సంతసంబు వేంకటనృపతీ. 86

రుధిరోద్గారి సంవత్సర ఫలము

గీ. వరుసతో రుధిరోద్గారి వత్సరమున
దొరలు నొత్తురు ప్రజలకు దొడర మిగుల
భయము దుఃఖంబు మెరయును ప్రద్రవంబు
లనియె రెట్టేఁడు సకలవి ద్యావిదుండు. 87

రక్తాక్షి సంవత్సర ఫలము

మ. అమితక్షామమునన్ ధరాప్రజల కాశ్చర్యంబు నాత్మీయదే
శముల న్బాయదు రెండుయుద్ధములచే జాలంగ రక్తప్రవా
హములన్ బాఱు ముదంబు భూతముల క త్యంతంబురక్తాక్షి వ
ర్షమునన్ నిక్కముగాననెన్ బధులుమెచ్చెన్ రెట్టేఁడుధ్యన్మతిన్

క్రోధన సంవత్సర ఫలము

క. తిరముగక్రోధనవర్షము,దనరగవర్షంబుపంటధారణగలుగున్
ధరణీసురులిలనిష్టా, పతులగుదురు వేంకటాద్రి పార్థివతిలకా. 89

అక్షయ సంవత్సర ఫలము

క. క్షయ వర్షంబున నీభూ
చయములకున్ పశువులకున్ జనులకు నొదవున్
భయయుద్ధమున ధాన్యముని
శ్చయముగఁ నరుగునని రెట్ట సత్కవిధాత్రిన్. 90

సంవత్సరాది ఫలము

క. చైత్రకంబును శుక్లపక్షంబు మొదల
నారమెయ్యది వచ్చున వ్వారమునకు
నధిపుఁ డైనట్టి గ్రహమె యబ్దాధినాథుఁ
డగును నిశ్చయ మిది వేంక టార్యవినుత. 91

చ. అరుణగభస్తి వర్షపతి యైనను నొత్తుకు ధారుణీపతుల్
గురియును వానకొంచెముగఁ గొందరు కంటక వృత్తిమాదుల౯
బొరలుచునుండ కాఁపుప్రజ బోవును నిల్వక త్రోవలెల్లను
స్తరములగు౯ విపద్దశలు దప్పదనె౯ కవిరెట్టఁ డిమ్మహి౯. 92

చ. అమృతగభస్తి యబ్దపతి యైనను గోద్విజ రాజికి౯ ప్రమో
దమునను వేడ్క హెచ్చునతి ధార్మికువాదురు రాజు లెల్లవ
ర్షము గురియం జెడు న్మనుజసంఘము జొన్నలురాజసంబు గో
ధుమ చెటకుస్ఫలించుభువి ద్రోహముబుట్టును వేంకటాధిపా. 93

మ. అలరన్నాకుజుఁ డబ్దనాథుఁ డగుట౯ హర్షంబునంబొందునా
వులు వర్షంబులు లేవు ధారణలు బోవు న్వేగ బల్వాధులా
ఘులు గల్గు౯ పెనుగాలి వీఁచుననేనా ధుల్మెచ్చుతాౘ్రమాక్షస
త్కులపాదోధివిధుండు రెట్టఁడుసమర్థుండై విజృంభించుచు౯. 94

మ. బుధుడబ్దాధిపుడై వానగురియు౯ భూమండలింబ్రత్తిధా
న్యధరల్ శ్రీఘటిల్లు రాజులు ప్రజల్ మన్నింతు రెందున్నమ
స్తధరామర్త్యులకు౯ శుభంబొదవుకాంతాశ్రేణిపైఁ గూర్మియ
త్యధికంబాయువకోటికి న్విసమధన్యా! వేంకటక్ష్మాధిపా. 95

గీ. గురుఁడు వర్షాధిపతి యైనఁ గురియు వాన
పంటలును శుభంబొదవును బ్రాహ్మణులకు
రాజులకు క్షేమ మెసఁగు దుర్జనుల కొప్ప
దనియె నిశ్చయ మిది వేంకటాద్రిభూప

క. దనుజగురుఁ డబ్జపతి యై
నను మొదవులు బితుకు నృపులు నడతురు భీతిన్
జనులు సుఖస్థితిఁ గాంతురు
విను పంటలు గలవు ధరను వేంకట నృపతీ. 97

మ. శని వర్షాధిపతిత్వ మొందినను రాజశ్రేణికిన్ గల్గుభూ
జనసంతోషముమీఁద గోపము మనస్తాపంబు దోషంబులున్
ఘనరోగంబులు బుట్టు గాలివిసరున్ వర్షంబు లేకుండ చ
య్యనగొల్చున్ ధరతగ్గుచున్నని రెట్టాఖ్యుండు ప్రఖ్యాతిగన్ 98

చ. అనువున నబ్జభర్త మొదలై తగువారు శుభగ్రహంబులై
నను ధరశీతలంబున ననారతము న్దగువృష్టి నస్యముల్
పెనువగు నట్టియబ్దమున పెంపుఘటిల్లు వినోదమందియున్
జనతతికిన్ సుఖస్థితియె శంధిలు వేంకటరాజశేఖరా. 99

క. శ్రీకరము బుధుఁడు రాజగు
ప్రాకటముగ భూమిసుతుడు పరగును మంత్రై
జోకను వర్షాధిపుశ్శశి
వీకను వర్షాధిపుండు వెలయును శశియున్, 100

క. సేనాధిపతియు శశియగు
భూనాధులు కలహములను బొలియరు భువిలో
ధాన్యములకు పతి బుధుఁ డగు
ధీనయ రసాధిపుండు దినకరుఁ డరయన్, 101

క. తసవస్త్యధిపతికిని నీ
తసవస్త్యధిపతి గురుండు నరయగ మఱియున్
వసుధ తమోమేఘంబును
వసుసన్నిభ మూఁడు తూము వానయు లయ్యెన్. 102

సీ. శ్వేతభూములు చాల చెలువంద ఫలియించు
శ్వేతధాన్యంబులు చెలఁగుపంట
పరమహోత్పాతముల్ వరుసతోడుతఁ బుట్టు
కష్టంబు ప్రజలకు కలహములును
వికృతరోగంబులు వింతగాఁ బుట్టును
ప్రాకృతిక్షోనంబు ప్రాభవముగ
పశ్చిమదేశంబు ధర తల్లడిల్లగు
దుర్భిక్ష మొదవును తూర్పునందు

గీ. మరణరోగముల్ బాధలు మఱియుఁగల్గు
మధ్యవర్షంబు గాలియు మఱియు హెచ్చు
పీడచేతను పైరులు జెడును పంట
తప్పదని చెప్పె రెట్టఁడు ధన్యులెన్న. 103

నూతన వస్త్రధారణ నక్షత్రములు

సీ. నరనుత వినవయ్య నక్షత్రములయందు
క్రొత్తవస్త్రము కట్టుకొనిన ఫలము
సెలఁగు నశ్విని పెక్కు చీరలు గట్టుదు
భరణియందున ధనహరణ మొదవు
నరయ కృత్తికఁ గట్ట నగ్నిభయంబగు
నలరోహిణిని గట్ట నర్థసిద్ధి
అలమృగశిరయందు నెలుకపోటునఁ జెడు
నార్ద్రయందును హానియొదవు

గీ. కడుపునర్వసు బుద్ధియు గెలుగుచుండు
పుష్యమందున నర్థము భోగచయము
సర్పభయములు నాశ్లేష సకలులకును
మఖదు ధరియింప పీడలు మాన వెపుడు. 104

సీ. పతుస పుబ్బను రాచబాధలు గావించు
నరభోగసంపద లుత్తరందు
హస్తయందున ధర్మ మతిశయిల్లఁగఁ జేయు
చిత్తయందున ధనసిద్ధి గలుగు
స్వాతిని భోజన సౌఖ్యంబు గావించు
జనకుని విందు విశాఖయందు
జుట్టాలపాలుగా జూచు ననూరాధ
జ్యేష్ఠను నెలలోన చీర చినుఁగు
గీ. మూలతారను గట్టంగ మృత్యువగుచు
సమరఁగల్గు పూర్వాషాఢ నాశకరము
సరవితోడుత నుత్తరాషాఢ జయము
కన్నులకు నొప్పి శ్రవణానఁ గట్టినేని. 105

గీ. తక్కునక్షత్రములు శుభదంబు లెన్న
చీర ధరియించుటకు నని సిద్ధయశుఁడు
రెట్టకవివర్యుఁ డీభువి దిట్టఁడగుచు
జాటిచెప్పెను వేంకట శాస్త్రి తేంద్ర. 106

గ్రంథరచనా సమయము

సీ. కలియుగ ప్రథమపాదము నాల్గువేల యె
న్మనూర్నాట డెబ్బది యరయనొకటి
శాలివాహన శతాబ్దంబును వేయునా
ర్నూట తొంబదిరెండు రూఢిగాగ
ప్రభవాదిగతములు బరగు నిర్వదిమూఁడు
మేండ్లయ్యె నెంతయు నెన్నబుధులు
నట్టికాలంబున నయ్యలభాస్కర
కవివర్యు లలరారు కమలహితుని

గీ. యాజ్ఞపూర్వోక్తి రెట్టమతంబు కావ్య
ముగ నొనర్చి యా చంద్రముగను కీర్తి
వక్త్రశ్రోతలకును గల్గ వసుధమీఁద
నల యహోబల నృహరికి నర్పణముగ. 107

మ. కపటారాతి విభంజనోద్ధతమతీ కర్ణాటసింహాసనా!
ధిపతిప్రాపరమాధురీకరుణవార్ధీ కంతుసౌందర్య కా
శ్యప సద్గోత్ర పవిత్ర! నమ్రసురరావా చాన్నైపుణో నిర్జితా
ధిప కామాంధక కావ్యనాయక! కవీంద్రేష్టార్థసంధాయకా. 108

భుజంగప్రయాతము — తోటకము

భానువంశాగ్రణీ! బంధుచింతామణీ!
దీనరక్షామణీ! దేవభక్తాగ్రణీ!
దానజిద్భాస్కరా! దైవమంత్రాకరా!
సూనృతోక్తప్రియా! శోభనైకాశ్రయా.

గద్య. ఇది శ్రీ మదొంటిమిట్ట రఘువీరకృపాలబ్ధసార సారస్వత
ధుర్యాయ్యల-రాజవంశ సంభవాయ్యలాఖ్య భాస్కరాఖ్య
కవిద్వయ ప్రణీతంబగు రెట్టమత కావ్యంబున
సర్వంబును పంచమాశ్వాసము
సంపూర్ణము

శ్రీ ఎల్. వి. ప్రెస్, మదరాసు-1—1971

శ్రీ మహాభక్త విజయము

(కర్త: కలువట్ల జయరామారావు)

ఈ గ్రంథమున నలుబది భక్తాగ్రేసరుల చరిత్రలు వర్ణింపబడినవి. ఇది కేవలము పారాయణమునకై వ్రాయబడినది. గ్రంథమంతయు సులభశైలిలో వ్రాయబడినందున సామాన్య జ్ఞానము గల స్త్రీపురుషులు చదివి ఆనందింపవచ్చును. [illegible] భక్తుని [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible], భక్తులకు [illegible], స్త్రీలకు [illegible], [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible], [illegible] [illegible] [illegible] శ్రీహరి [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] గ్రంథరాజము. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible], [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] 400 [illegible] [illegible]. [illegible]



మలయాళ మంత్ర రహస్యము 6-00

మంత్రశాస్త్రమునకు సంబంధించిన గ్రంథములు తెలుగుభాషలో చాలతక్కువగ యున్నది. ఇట్టి గ్రంథం ఇదివరలో వెలువడియుండ లేదని చెప్పవలసియున్నది ఇది మాంత్రికుల కేకాక ప్రతివారికిని ముఖ్య అవసరమైన గ్రంథం ఇందు ప్రతిమంత్రమునకును యంత్రమును తయారుచేయు విధానమును. ఆయంత్రమును ఉపయోగించు విధానమును వివరముగ తెలుపబడెను. గణపతిమంత్రం,సుబ్రమణ్య మంత్రం,బగళాలక్ష్మిమంత్రం, బాలత్రిపురసుందరిమంత్రంఆంజనేయ, నారసింహ, యక్షిణీ,కర్ణపిసాచి, దేవదత్తవశీకరణం,ధనవశీకరణం,రాజవశీకరణం,భార్యాభర్తలవశీకరణం, తేలుమంత్రం,విభూతితయారుచేయుయంత్రందృష్టిదోషనివారణ యంత్రం,బాలగ్రహదోషయంత్రం;పిశాచబంధనం,మారణయంత్రంసకలజనవశీకరణమంత్రయంత్రములు మొదలగు పెక్కుమంత్రములును. యంత్రములునుఆచరణావిధానములు ప్రతివారికిసులభముగ బోధపడునట్లువ్రాయబడెను.మరుచుటకువీలు లేనివిశేషమహాత్మ్యముగల ఈమంత్రశాస్త్రమునుతిరిగిఆంధ్రదేశములో విశేషప్రచారమునకు తెచ్చుటయే మాఅభిప్రాయము,సర్వబాధలు, కష్టములు తొలగించుకొనుటకు యీ మంత్రములు మిక్కిలి ఉపయోగకరమైనది.

మిక్కిలి రహస్యములైన మంత్రములు, సాధించుటకు సులభములైనవి.

శరీర మర్మ శాస్త్రము 8-00

ఒక అమూల్యమైనమానవశరీరమర్మగ్రంథరాజముఅనేకచిత్రపటములతో కలవి ...కావలసినదియూ,నీవుచూడవలసినదియుచాలరోజులు వెదకిన శాస్త్రమిదియే

ఆంధ్రదేశమంతటనుసుప్రసిద్ధిచెందినకవీశ్వరులగు బ్రహ్మశ్రీపండితపురాణం సూర్యనారాయణతీర్థులవారిచే పరిశోధింపబడినది. దీనినిచదువజదువసంతోషించుదురు.ఇందుస్త్రీపురుషలక్షణములు, వారిఅవయవములుపొందికయున్ను, వాటిఅమూల్యమైనవుపయోగములున్ను,సాంసారికసుఖము,కుటుంబరహస్యం, సరససల్లాపములు,ఆరోగ్యశాస్త్రముగర్భరక్షణ,శిశురక్షణములు మొదలగునవియు,స్త్రీపురుషసాకశరీరమునకల్గురోగములును, వాటినినిర్మూలించు చికిత్సలున్ను మహామునులుమర్మముగాపూర్వకాలమున వ్రాయించిన గృహస్థాశ్రమసుఖములు'వివాహితులకున్ను,వివాహముముందుగానుండు, బాలబాలికలకు అవశ్యకమైనవి.వీటినివిరివిగాచదివితసివితీర్చుకొగలరుఇట్టిఅమూల్యమైన గ్రంథముప్రతికుటుంబమున తప్పనిసరిగావుండవలసినది.

శ్రీ వి. కృష్ణా బుక్ డిపో తపాలుపెట్టె నం. 1005 మచిలీపట్నం-1

వస్తుగుణపాఠము (గుణపాఠము) 15-00

ఈ గ్రంథము చాల ప్రాచీనమయినది. దీనిని శ్రీరంగపట్నం గుజరాతి జయకృష్ణదాసుగారు రచించిరి ఇది చాలా ప్రచారమును పొందినది. ఈ గ్రంథములో మన దేశములో ప్రతిగృహములోను ప్రతిదినము వాడుకొనుచున్నట్టి వస్తువులను యేయే విధముగ వాడవలెనో అటుల వాడిన దానివలన కలుగుగుణము లేవేవియో చక్కగా విశదము చేయబడినది ఇది యేగాక మూలికలను గూర్చియు మనము ధరించునట్టి ఆభరణములను గూర్చియు ఆయాభరణధారణము వలన కలుగునట్టి గుణములను గూర్చియు ఫలరస, తైలములగూర్చియు చక్కని తెలుగులో విశదము చేయబడినది. నిత్యము భోజనపదార్థముగ వాడునట్టి సమస్త వస్తుగుణములను గూర్చియు పాలు పెరుగు నేయిమున్నగు వాటిని గూర్చియు గుణవిశేషములు తెలుపబడినది. మూలికల గుణములను తెలుపునట్టి సందర్భమున ఆకుల గుణము కాడల గుణము వేరు గుణము సమూలము గుణము యిటుల విభాగించి ప్రతిమూలికకు వివరించియున్నారు అటులే వస్తువుల గుణము యేయే వస్తువులు యేయే వస్తువులతో చేర్చిన నెట్టిగుణము యేర్పడునో ఆ వివరములు కూడా వివరింపబడినవి. దాదాపు వెయ్యి మూలికలు, వేయి వస్తువుల గుణములు ప్రత్యేక ప్రత్యేకముగ వివరింపనేడినవి. ప్రతియింటనుండదగిన గ్రంథము. అందునను వైద్యులకత్యంతోపకారమయినది 608 పేజీలు గలవి.

వసిష్ఠ ప్రోక్తమగు పులిప్పాణి వైద్యము 8-00

ఇది ఒక గొప్ప అనుభవ గ్రంథము చాల ప్రసిద్ధి చెందినది పూర్వకాలమున లోకోపకారార్థమై వసిష్ఠ మహర్షి పులిప్పాణి మహాముని పుంగవునకు ఉపదేశించిన వైద్య రహస్యములన్నియు ఈ గ్రంథములో చక్కగ వ్రాయబడియుండెను. యీ గ్రంథంబును చదివి రోగంబు యొక్క లక్షణంబులను గుర్తించి, తగిన మందులను చేసుకొని ఉపయోగించి ముందు ఆరోగ్యంబును పొందవచ్చును ఇందు సకల జ్వరంబునకు మాత్రలు తయారు చేయు విధంబులు, సమస్త రోగమునకు చూర్ణములు, అనేక లేహ్యంబులు, కషాయములు మైనములు, తైలములు, భస్మములు ద్రావకములు రసాయనములు, గుళికలు సింధూరములు, ఘృతములు, కజ్జలీ ఔషధములు కుష్ఠకట్టు ఔషధములు, చమురులు సుఖవ్యాధులకు మైలాములు, పలాస్త్రులు, షర్బతులు తాళకపు కట్టు, వ్రణవైద్యము మొదలగు అనేక విధంబులగు ఔషధములు, తయారు చేయు విధానములు తెలుపబడెను.

పంచభాషలబోధిని	1-00	దస్తావేజుల మతలబులు	4-00
ఆరోగ్యవిద్య	2-00	సన్యాసమ్మ కథ	4-00
శుకసప్తతి కథలు	6-00	బాలనాగమ్మ కథ	4-00

[illegible]

భట్టి విక్రమాదిత్యుని కథ 15-00

దీనిలో భోజరాజు జననం మొదలుకొని విక్రమాదిత్యుడు ముప్పదిరెండు సింహాసనమెక్కినది, అడవియందారునెలలు, ఇంటియందారునెలలు గడపినదియు, భేతాళుడు చెప్పిన ఇరువదినాలుగుకథలున్ను, ప్రతిమలు చెప్పిన ముప్పదినాల్గు కథలున్ను, చాలాకాలము రాజ్యం చేసినవిధమునుగలవు, ప్రతికథయు బహువిచిత్రముగా జెప్పబడియున్నది ఒక్కొకకథకు తగినట్లుచిత్రమైనపటములతో అచ్చొత్తింపబడియున్నది. ముఖ్యగా ప్రతియింటియందుండుటకుతగిన గొప్పకథలపుస్తకం దీనిని చదివినవారు మరియేకథల పుస్తకంచదువుటకు ఇష్టపడరనుట సత్యము. 530 పేజీలుగలవి.

అభిమన్యుని యుద్ధము వచనము (పద్మవ్యూహం) 6-00

రచయిత:—వడ్డాది వీర్రాజు. సహోదరసహోదరీమణులారా! బాలురును బాలికలును చదువుటకువీలుగానుండునటులు చాలప్రయాసపడివ్రాసియున్నాము దీనిలోఅర్జునుడుసుభద్రకుపద్మవ్యూహంబునుయించునది చెప్పినదియు,గర్భమునసుండుఅభిమన్యుడు వూకొట్టివినునడియు, సుభద్రనిద్రయు, శ్రీకృష్ణుని తంత్రములును,ఘటోత్కచునిమాయచేష్టలును, దుర్యోధనుని మానభంగమును, అభిమన్యుని పద్మవ్యూహయుద్ధంబును కవిగారు చాలవిమర్శగాను వ్రాసియున్నారు. దీనిని తీసిచదివిచూచి మీయొక్క ఆశను తీర్చుకొనుడు.

గారడీ వినోద రహస్యము 5-00

ప్రపంచమునందు అందరునుగోరునదియానందము. పలువురుకూడినచోటఅందరునుఆనందమయులై యుండరు. అట్టిచోఅందరిని ఆనందింపజేయుటకు ఒకరికిసాధ్యముకాదు. ఒకవేళఅందరిని ఆనందింపజేయవలెనన్న ఒకేమార్గముకలదు.అదేమనగామాచేప్రకటింపబడిన గారడివినోద రహస్యముల దెలిసికొని యుండినచో అందరినియానందింపజేసివారిప్రేమకుపాత్రులుకావచ్చును. ఇందుఅనేకఇంద్రమహేంద్రజాలముల జూపబడినవి.మీరీజాలవిద్యను మీమిత్రులయెదుటప్రదర్శించి శబాసబాస!అనిమెచ్చిగౌరవించగలరు.

సచ్చిదానంద బోధామృతము అను 6-00

(రాజహంస పరమహంస సంవాదము)ఇందు సమస్తవేదాంతవిషయములను వేదాంతార్థప్రతిపాదకములగుఅనేకదృష్టాంత శ్లోకములునుదహరించుచు సచ్చిదానందపరబ్రహ్మమిట్టిదనిగురుశిష్యసంవాదరూపముగ వ్రాయబడిన వేదాంతము

కుశలవుల యుద్ధం 4-00 కుశలవ కుచ్చల చరిత్ర 4-00

శుక బ్రహ్మ కైవల్యము అను శ్రీశుకమహాముని చరిత్రము 6-00

శుకులు తనతండ్రివద్ద సమస్తము నెఱింగి జనక చక్రవర్తివలన సందేహనివృత్తి బొందిన అనంతరము, శుకులకును సంవాదరూపముగ అనేక దృష్టాంత శ్లోకములతో వ్రాయబడియున్నది వారు బ్రహ్మమెట్టిదని తెలిసి సంసారం తరింపగలరనుట నిశ్చయము.

కళా భాను విజయము అను చక్కని శృంగార నవల 8-00

ఈ నవలను ప్రతి స్త్రీపురుషులు బాలుగండయును బడివి విషయమును సులభముగా గ్రహించునట్లు తేట తెనుఁగు మాటలతో వ్రాయఁబడినది. ఈ కాలమునందనేక నవలలు వెలువడియున్నవి కదా! వానినన్నింటిని జదువరులు చూచియేయుందురు. ఐనను ఈ నవలతో సమమగు నవల ఇదివఱకెన్నను వెలువడియుండలేదని నొక్కి చెప్పవలయును. ఏలయనఁగా ఈ కథానాయికయగు భువనమోహిని పాతివ్రత్యపరమ కారుణికత్వము నెంతయుఁ గొనియాడఁదగినవి. (కళాభానునకు వసుంధరుఁడను నామాంతరముగలదు) భేండాభైరవుని పూజాధురంధరత్వమును, వాని ప్రతాపమును బొగడదగినవి. భేతాళుని భేండాభైరవుఁడు బంధించుటయు గళాభానుఁడు నరనారాయణానుగ్రహముబొంది భేండాభైరవుఁడు బంధించుటయుఁ గళాభానుఁడు నరనారాయణానుగ్రహముబొంది భేండాభైరవుని వానియనుచరులను సహా సంహరించి యదివఱకు భేండాభైరవుడు చెఱగొనియున్న భువనమోహిని మున్నగు స్త్రీలను బురుషులను జెఱవిడిపించి భేతాళుని బంధవిముక్తిం జేయుటయు మొదలగు ఘట్టములతివర్ణనీయములు ఇందు భేతాళుని మాయోపాయములద్భుతముగనుండును వేయేల! మొత్తముమీద ఈ నవల నవరసాలంకారయుక్తమై చదువరుల మనస్సునకు నానందము గలిగించును.

శతకంఠ రామాయణం వచనకావ్యం 8-00

(అనగా నూఱు శిరములుగల రావణుని చరిత్రము) ఇందు శ్రీరామచంద్రుడు దశకంఠ రావణుని సంహారము చేసిన యనంతరము శ్రీరామచంద్రునియందు జాలకోపము గొన్నవాడై రాముని సంహరింపదలంపుగొనుటయు, బ్రాహ్మణులను సాధువులను గోవులను మహర్షులను బాధింపదొడంగినగాని శ్రీరాముడు యుద్ధమునకు రాడని సహచరులవలన విని అంత వసిష్ఠాది మహర్షులవలన నాశతకంఠుని దుండగములను శ్రీరామచంద్రుండు విని వారికభయప్రదాన మొసంగుట కరుణారస మొలుకుచుండును, రాముడు విభీషణసుగ్రీవాదులవలన సైన్యము నాయత్తపఱచి కొని యుద్ధమునకు వెడలి యాంజనేయుని రాయబారము బంపుటయు, ఆదిపరాశక్తి జానకి శతకంఠ రావణుని సంహార మొనర్చుటయు మున్నగు ఘట్టములు అత్యంత వర్ణనీయములు.

సి. వి. కృష్ణా బుక్ డిపో తపాలుపెట్టె నెం. 1805 మదరాసు-1

మహాయోగి వేమన కవీంద్రుని చరిత్ర 6-00

గ్రంథకర్త:(విజ్ఞానవిపులాంశవిమర్శనము) వేదునూరిగంగాధరంగారిచే ఇప్పటికి "వేమన-వేమన వైత్రీవేమన్న" అనిచరిత్రలువ్రాసినారేగాని; మహాయోగిమహాకవిగాశ్రీవేమనార్యునిచరిత్రలువ్రాయలేదుఎప్పుడుఎక్కడఏవంశమున వేమనజన్మించెనోనిక్కచ్చిగా నేటివరకు తేల్చక వాదోపవాదములతోముగించినారీకవిపుంగవునిజీవితము—యీ యోగిపుంగవునిగురించివిశేషకృషిచేసి వేదునూరి గంగాధరంగారిచేచక్కనిచరిత్రవ్రాయబడినదిమాయీయాఉద్యమమును భాషాభిమానులు తెలిసికొని ఆనందింపగలందులకు అభిలషించుచున్నాము.

వ్యాస ప్రోక్త వైద్య శాస్త్రం 8-00

పూర్వీకులైన జనక మహామునులుకుంభసంభవమీననాధసారంగధన్వంతరి అశ్విని మొదలయినఋష్యాదులునిర్మించిన ఆయుర్వేద వైద్యసూత్రముల కంటె హెచ్చైనది వ్యౌషధములు చేయుటకుసులభమార్గములుఇందు చెప్పంబడియున్నది. ఈగ్రంథముచూచినవారలువైద్యులతోనిమిత్తములేక నేసునాయాసముగా ఔషధములు చేసుకొనినుపయోగపరచుకొనవచ్చును ఈశాస్త్రమహిమ గ్రంథముచూచినంతలోమనస్సునకుఇందువైద్యశాస్త్రాదికోవిదులకు కరతలామలకము.

జ్ఞానసింధువు 15-00

తెలుగువచన వేదాంతగ్రంథం చిదానందావధూతస్వాములవారుఒక శ్వాసమునకుఒకపద్యంవంతున మూడు వేలాఆర్నూరుశ్వాసములకు3600పద్యములుగల గ్రంథమునుఒకదినమందేకన్నడభాషలోరచియించియుండిరిఇట్టిమహత్తరమైన వేదాంతగ్రంథముఆంధ్రులకెల్లరకుపయుక్తమగునటుల సామాన్య భాషాజ్ఞానం గలవారికైనతము "బ్రహ్మజ్ఞానము'ఇట్టిదని తేట తెల్లముగా తెలియులాగునముద్దులొలుకుమాటలతోసులభశైలిని తెలుగువచనకావ్యముగ వ్రాయబడినది.

వేమన జ్ఞానమార్గ 3002 పద్యములు 15-00

ఇందునీతి,ఆచారముధర్మము వేదాంతము మొదలగుపలువిషయముల గురించి వేమనగారిచేరచియింపబడిన ఈగ్రంథము రాజయోగిపమ్మిత్యాగరాయస్వామి వారిగురువులైన ముత్యాలనారసింహ యోగిగారిచేఅకారాదిగాసమకూర్చబడినది. మేలైనగ్లేజుదళసరికాగితములయందుముద్రింపబడినది.ప్రతివేమన పద్యము చదువుటకువిడివిడిగానాలుగుపాదములుగాముద్రించియున్నాము482పేజీలుగలవి

కబీరుదాసుచరిత్ర పెద్దది 8-00 శుద్ధనిర్గుణ తత్వకంఠార్థము 5-00

రక్తశుద్ధి అమృత సంజీవి కల్పం సీసా 1-కి 6-00

(రక్త దోషములకు, ఎముకలకు బలము నిచ్చు అమూల్యమైన సంజీవికల్పం)

మిత్రులారా! ప్రసిద్ధిచెందిన రక్తశుద్ధి అమృతసంజీవి కల్పం శాస్త్రోక్తముగా సేవించినచో బలహీనమగు శరీరమునకు మహౌషధమును పుచ్చుకొనిన బలము కలిగించి దేహదార్ఢ్యంబును కలుగ చేయు బలమంటి గొప్పయౌషధ రాజము. జీర్ణశక్తిలేనివారికీయౌషధమును పుచ్చుకొన్న ఆకలిని కలిగించి త్వరలో జీర్ణముకలిగించి రక్తమును వృద్ధిపరచి నిద్రలేని వారికి నిద్ర కలుగ జేయును. బలము నిచ్చుగొప్పయౌషధ రాజము. రక్తశుద్ధి అమృత సంజీవికల్పం సేవించుటవలన నడుమునొప్పి, కాళ్ళు చేతులు లాగుట. పిత్తము, వాతనీరు, పిత్తనీరు వీటిని ఖండించి దేహారోగ్యము కలుగుజేయును.

అమృత సంజీవి గుళికలు 100 గుళికలు సీసా 1కి-15-00

ఈగుళికలు పలువిధములైన జీవాధారసత్తువకలుగువస్తువులతోను పుష్పములతోను తయారుచేయబడినది. స్త్రీపురుషులుయిరువురును వాడవచ్చును. అప్పుడప్పుడు రాత్రులందు కలుగు స్వప్నస్ఖలితము మరియు బలహీనత రుచి లేకుండుట అజీర్ణము నిద్ర లేకుండుట నాడీనరములు బలహీనమగుట ఆకలి లేకుండుట నడుము నొప్పి ముట్టిముట్టికి పట్టుకొనుచు పోగొట్టి దేహమునకున్న నరములకు యెముకలకు బలమునిచ్చి వీర్యవృద్ధి రక్తమును శుద్ధిపరచి నరములకు ఎముకలకు రక్తం ప్రసరించి బలంనిచ్చును. స్త్రీపురుషు లిరువర్లు సేవించిన పుత్రసంతానము బడయుదురు.

సంగీత స్వర చింతామణి 2-సీసాలు 4-00

ఈమాదుపాదుగట్టిశక్తినిఅధిక పఱచును. కోకిలనువలె స్వరమునిచ్చునట్టిపరమ యౌషధంబుగా పలుప్రణాం, గఱగఱపుదీనినివారించును. సంగీత విద్వాంసులకు ప్రసంగము చేయువారలకు గొప్ప ముఖ్యమైనటువంటిది

పుత్ర సంతాన సంజీవినూనె సీసా 1-కి 4-00 3 కి 10-00

ఈసంజీవినూనెను ఉదయము పదిమిల్లీలు తూనిక చొప్పున 15 రోజులు సేవించినచో వాయువు, పిత్తములనుఖండించిసంతానముకలుగ జేయుగొప్ప ఔషధరాజము పుత్రసంతానము కలుగకుండ యుండుటకు ఆటంకము చేయు దోషములను ఖండించి, ఈ అమూల్యమయిన సంజీవి నూనెనుభుజించిన మరునెలలోనే పుత్రసంతానము కలుగ జేయు గొప్ప ఔషధరాజము. ఈ పుత్రసంతానసంజీవినూనెను కొని ఒక పర్యాయముమీయింటిలో స్త్రీలకు యిచ్చి చూడుడు. పుత్రసంతానమునకు ఇది శ్రేష్ఠమైనది. స్త్రీలపాలిటివరప్రసాది. పుత్రులు లేనివారికి పుత్రసంతానము కలుగ జేసిఆనందింప జేయుమహత్తైననూనెయిదియొకటియే యున దగును. ఇది సేవించువిధముఔషధముతో పత్రిక పంపబడును.

సి. వి. కృష్ణా బుక్ డిపో తపాలుపెట్టె నెం. 1805 మదరాసు-1

శ్రీ పోతులూరి వీరబ్రహ్మంగారి జీవిత చరిత్ర



కలియుగమున ప్రత్యక్షావతార పురుషుడగు వీరబ్రహ్మేంద్ర స్వామివారి సంపూర్ణ చరిత్ర యిందు చక్కగ వివరింపబడినది. ఇప్పటివరకు వెలువడిన గ్రంథములకంటె విపులముగను, సర్వులకు సులభముగ దెలియవలెనని కడు సులభశైలిలో వ్రాయించితిమి. వీరబ్రహ్మావతారములోని రహస్యములన్ని చక్కగ క్రోఢీకరింపబడినవి. ఇది సకల జనానురంజకముగ నుండవలెనను, తలంపుతో ముఖ్యభాగములలో కాలజ్ఞానమును హృద్యములగు పద్యములలో వ్రాయించినాము. వేయేల ఈ గ్రంథమును బాలురను, బాలికలును, స్త్రీ పురుషులలో యువకుల మొదలు శతవృద్ధుల వఱకు జదువవలసిన విషయములు గలవు. అతి సులభ శైలిలో దళసరి కాగితములపై చక్కగ ముద్రించి బైండు చేయించి అట్టపై మూడు రంగులలో ముద్రింపబడిన చిత్రము గల జాకెట్ కవరు వేయించి సామాన్యులకు గూడ అందుబాటులో నుండుటకు తక్కువ వెలనే నిర్ణయించితిమి. వెల 5-00

వేమన నీతిపద్య రత్నావళి

1116 పద్యములు, 18 శీర్షికలు, భావసహితము

గ్రంథ సంధాతలు: శ్రీ నేదునూరి వీర వెంకటాద్రి, వెంకటరామానుజం

ఈ రత్నావళి శ్రీ నేదునూరి వారిచే అనేక నూతన విషయములు యెవరూ కనుగొనలేని అపూర్వమైన సమస్యలుగల పుస్తకము ప్రింటులయి సిద్ధముగా నున్నది.

ఈమధ్యలో వెలువడిన వెర్రివేమన గ్రంథములకు కొంగి గ్రంథములకు చాల సహస్రాంశముల లేదాలో ... నూతన గ్రంథరాజము.

5-00

సి. వి. కృష్ణా బుక్ డిపో, తపాలుపెట్టె నెం. 1...